OSMANIA UNIVERSITY
LIBRARY

Call No. T88 N21A

Name of Book

Name of Author

UNIVERSAL LIBRARY

OU_204243

UNIVERSAL LIBRARY

ANANDA
SIXTH READER

FIFTH READER REVISED

TELUGU

ఆనందవాచకపుస్తకము

ఆఱవతరగతి.

BY

KUCHI NARASIMHAM, B. A.,

AND

PANUGANTY LAKSHMI NARASIMHA ROW.

Approved by the Director of Public Instruction, Madras.

"Fort St. George Gazette" dated 12th June, 1917.

1929

R. VENKATESHWAR & Co.,

LOANE SQUARE, MADRAS.

ఆర్. వేంకటేశ్వర్ అండ్ కో

లోన్ స్క్వేర్, మద్రాస్.

[*All Rights Reserved.*]

Price 6 Annas.] [వెల 6 అణాలు.

బోధనపద్ధతులు.

1. బొమ్మలయినప్పుడొకటిఁ గేవలము బొమ్మలనుండియే పిల్లవాఁడెంత గ్రహింపఁగలఁడో ప్రశ్నలువేసి కనుఁగొనవలెను.
2. ఆపాఠమున కనుకూలించు చిత్రపటము లేవైన లభించిన యెడల, నవి చూపవలెను.
3. పిల్లవాఁడు పాఠము చదువునప్పుడుచ్చారణలోపము లున్నచో, నవి వెంటనే సవరింపవలెను.
4. పూర్వపుమార్గముగాఁ బ్రతిపదార్థములు చెప్పుటమాని, ప్రశ్నలువేసి వాక్యముయొక్క యర్థమును సాధ్యమైనంతవఱకు బాలురచేతనే చెప్పింపఁ బ్రయత్నింపవలయును.
5. కఠినమైనమాటలకుఁ దక్క, సామాన్యముగా వాడుకొనుమాటలకుఁ బర్యాయపదములు చెప్పనక్కఱలేదు. 'అంపము'నకు 'క్రకచ'మని కాని 'కరపత్ర'మని కాని యర్థము చెప్పఁగూడదు. దానిని విరివిగా చిన్నమాటలతో వర్ణించియో, అంపమునుగాని అంపపుబొమ్మను గాని తెచ్చి చూపియో బాలురకుఁ దెలుపవచ్చును. వారి కది యిదివఱకే తెలిసినయెడల నర్థము చెప్పుట యనావశ్యకము. కఠినపదములకు సులభపర్యాయపదములు చెప్పవచ్చును.
6. పాఠములోని విషయము ముఖ్యము గనుక, నది బాలురకు స్పష్టమైనదో లేదో ప్రశ్నలమూలమున జాగ్రత్తతోఁ గనుఁగొనవలెను. పాఠములక్రింది ప్రశ్నలు కొంతవఱకు సహాయకము లగును.
7. అర్థసంబంధమైనవి గాని, భాషాసంబంధమైనవి గాని, చమత్కారములు లేవైన నున్నయెడల వానిని స్పష్టీకరింపవలెను.
8. పాఠము ముగించిన తరువాత దానిని సంక్షేపముగాఁ గ్రిందితరగతులలో బాలురచేత నోటఁ జెప్పింపవలయును. పైతరగతులలో చెప్పించుటయే కాక వ్రాయింపవలెను. ఆ వ్రాఁతలలో భాషాదోషములు వర్ణక్రమదోషములును పిల్లవానికిఁ గనఁబఱచి సవరింపించుట గాని సవరించుట గాని చేయవలెను.
9. సంభాషణరూపములుగా నున్న పాఠము లనుకూలములైన యెడల, బాలురచే నాటకభాగములవలె నప్పుడప్పుడు ఆడింపవచ్చును.
10. జోలపాటలు, వసంతపాటలు మొదలగువానివలె బాలురచే ద్విపదలను మనోహరముగాఁ బాడింపవచ్చును.
11. క్రిందితరగతులలోఁ బ్రతిపాఠములో వచ్చు జంతువులనుగాని, వానియవయవములను గాని, ఇతరవస్తువులను గాని, బాలురసమర్థతలనుబట్టి, వీలైనంతవఱకు, బొమ్మలు గీయింపవలెను. రేగడిమట్టితో వానిని చేయింపవలయును. అట్టలతోను, కాగితములతోను, వానియాకారములను గత్తిరింపఁ జేయవలెను. దారములతోఁ గుట్టింపవలెను, తీఁగలతో నల్లింపవలెను.

Preface to the revised editions.

Messrs. R. Venkateshwar & Co. have written to us say that some of the Sub-Assistant Inspectors of Schools find our readers of the lower classes too difficult for the pupils for whom they are intended and asked us to revise them suitably to their wishes. They have also sent us detailed suggestions of two or three of them.

Some of their suggestions are really valuable and we have adopted them, with many thanks, in these revised editions.

But we regret we cannot see eye to eye with them in regard to most of their suggestions about *visandhi*. Visandhis, it is true, correctly present to the eye the naked original form of the word. But some of them are unnatural and mar all euphony of the language. For instance, ఆవు పాలు ఇచ్చును; కొండె గుఅవి; నాలుగు ఉన్నవి, సూర్యుఁడు ఉన్నదిక్కు; చెప్పిఅన్నను; ఇవిఏనో-అయిదుఆణాలు-గారులు అందురు. and such like splittings are nowhere to be heard, in the actual speech of the child and sound rather outlandish to the ear, besides making the reading lesson most painful to the child pupil.

However, out of deference to the officers who have made the suggestions, we have now introduced almost all such visandhis in our reader quite against our will, taking care to gradually minimise them in the third and the higher readers.

Meter and other considerations have made it impossible for us to employ *visandhis* in our poetry.

Though there is a school of thinkers who are opposed to the *direct* teaching of morals and maxims to children through isolated verses, we have, agreeably to the wishes of our friends, supplemented our poetry in the lower readers with some good moral verses taken from the works of other writers, ancient or modern.

PITHAPURAM, 2-2-1920 } K. NARASIMHAM, P. L. NARASIMHA RAO

పీఠిక.

క్రింది తరగతుల యానందవాచక పుస్తకములు కఠినములుగా నున్నవని కొందఱు విద్యాశాఖాధికారు లభిప్రాయ పడుచున్నారు. కావున నవలయుచోట్ల దిద్ది వానిని సులభముగా వ్రాయుఁడని యానందముద్రాలయమువారు మమ్ముఁ గోరినారు. ఇద్దఱుముగ్గురు సబ్బసిస్టెంటిన్స్పెక్టరుగార్ల యభిప్రాయములు కూడ మా కంపినారు.

వారు గోరిన సవరణలలో మాకు సమ్మతములైనవానిని వందన పూర్వకముగాఁ జేసితిమి. విసంధులఁగూర్చి మేము వారితో నేకీభవింపఁజాలకున్నాము. శబ్దముయొక్క నిజరూపము పిల్లలయెదుటఁ బెట్టవలయునని వారి యభిప్రాయము, అది మంచిదే కాని, నియమరహితముగా విసంధులు చేసినయెడల, బాలుర కస్వాభావికోచ్చారణ మలవడుటయే కాక భాషామాధుర్యమునకు భంగము కలుగును. చదువునప్పుడు పిల్లల గొంతుకలు నొప్పిపెట్టి, పాఠము క్లేశకర మగును.

కనుక మేమిప్పుడు రెండవవాచక పుస్తకములోఁ జేసిన పెక్కువిసంధులు విద్యాశాఖాధికారుల యెడల మా గౌరవమును జూపుటకుఁ జేయఁబడినవి కాని మనఃపూర్వకముగాఁ జేయఁబడినవి కావు. పై తరగతుల పుస్తకములలోఁ గ్రమముగా నట్టి యనిష్ట విసంధులు తగ్గించినాము.

ఛందోభంగాదిభీతిచేఁ బద్యములలో విసంధులు చేయుటకు వలనుపడినదికాదు. ఉపాధ్యాయులకొఱ కుద్దేశింపఁబడిన ప్రశ్నలందును వ్యాకరణ భాగములలోను విసంధులు చేయలేదు.

వెనుకటి పీఠికలోఁ, గ్రింది వాచకపుస్తకములందలి పద్యములన్నియు స్వవిరచితములని వ్రాసితిమి. పై యుద్యోగుల యభిప్రాయము ననుసరించి యిప్పుడితర కవికృతములైన కొన్ని నీతిపద్యములు వానికిఁ జేర్చితిమి.

పిఠాపురము. 2-2-1920.

కూచి నరసింహము,

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

ఉపోద్ఘాతము.

రెండవతరగతి మొదలుకొని యెనిమిదవతరగతి వఱకు, అనఁగా మూఁడవ ఫారము చివరవఱకుఁ జదువుకొను బాలుర కుపయుక్తమగునట్లు వాచకపుస్తకములను వ్రాయ నెంచితిమి. బాలురవయస్సును సమర్థతను మనసునందుంచుకొని, యేవిషయములఁగూర్చి చెప్పినయెడల వారు బాగుగ గ్రహించుకొనఁగలరో యట్టివిషయములఁగూర్చియే వ్రాసెదము. ఆవిషయములైనను బాలురు నేర్చుకొనుట కుత్సాహపడునట్టివియే యేర్చి వ్రాసెదము. విసుగు పుట్టకుండునట్లు వేఱువేఱు విషయముల బోధించెదము.

అదిగాక, బాలుర వయస్సు, బుద్ధి, యెట్లు క్రమక్రమముగ వృద్ధినొందునో పాఠములలోని కష్టము, విషయములలోనికష్టము, నట్లు వృద్ధినొందునట్లు సాధ్యమైనంతవఱకుఁ జూచి వ్రాసెదము. మే ముపయోగించుభాష సులభముగనే యుండును; కాని యదిగూడఁ బైతరగతులకుఁ బోయినకొలఁది బాలుర వయస్సమర్థతల కనుకూలించునట్లు రవంత ప్రౌఢముకాక మానదు. అంతేకాని యతిదీర్ఘములగు సమాసములనుగాని వాడుకలోలేని గ్రాంథికశబ్దములనుగాని యుపయోగించి భాషను దుర్గ్రాహముగఁ జేయము. మఱియు వాడుకలో నున్న పదములు కదా యని యెంచి వ్యాకరణదుష్టరూపములను బ్రయోగింపము.

మొక్కలనుగూర్చికాని జంతువులఁగూర్చికాని వ్రాయునప్పుడైనను, వృక్షజంతుశాస్త్రములలోని దుర్గ్రాహాంశము లందుఁ జేరనీయక, తెలుపఁదగిన ముఖ్యాంశములనువదలక సామాన్యపాఠములవలెనే యవిగూడ సుబోధము లగునట్లు వ్రాసెదము. శాస్త్రవిషయిక పాఠములను జదువుకొనునప్పుడైనను వానిలోని విషయములను గ్రహించుకొను నొత్తుడు బాలురచిత్తములకుఁ దగులకుండునట్లుగాఁ బాఠరచనాపద్ధతి చిత్తరంజకముగా నుండునట్లు చేయఁ బ్రయత్నింతుము.

అడుగు తరగతుల వాచకపుస్తకములలో, విసంధులను గొన్నికొన్నిపట్లఁ బేరుగన్న యాధునికవచనగ్రంథకర్తలు వాడియున్నారు. అట్లొనర్చుట మంచిదనియే మాయభిప్రాయము. అయినను వానిని మే మొక్కనియమము ననుసరించి జాగరూకతతో వాడెదము. శబ్దముల కర్థము స్పష్టము గాదని తోఁచినచోట్లఁగాని, విపరీతార్థము లగునని తోఁచినచోట్లఁగాని, విసంధుల నుపయోగించెదము. శ్రవణకటుత్వము కలుగునని తోఁచిన కొన్నిచోట్లఁ గూడ వాని నుపయోగించెదము.

వాచకపుస్తకముల నడుమఁగాని తుదనుగాని కొన్ని పద్యములఁ జేర్చెదము. అడుగుతరగతుల పుస్తకములలోని పద్యములు స్వకల్పితములు. అవి తఱచు మంజరీ లక్షణ సమన్వితములై యుండును. దసరాపాటలవలె నింపుగ బాలురు పాడు కొనుట కర్హములై యుండును. కావున, మంజరీలక్షణమును బద్యరచనయం దుపయోగపఱచెదము. పైతరగతుల వాచకపుస్తకములలోని పద్యములు కొన్ని స్వకల్పితములు, కొన్ని పూర్వకవిరచితములై యుండును. పూర్వకవి గ్రంథములలో నేయేపద్యములు రసవంతములై నీతిబోధకములై యుండునో యాపద్యముల నేరిచి వాచకపుస్తకములందుఁ గూర్చెదము. వానితోఁ గథా సందర్భములఁ దెల్పు కొన్ని వాక్యములును సంక్షేపముగ వ్రాసెదము.

వ్యాకరణములోని సులభాంశములఁ గొన్నిటిని వాచకపుస్తకముల తుదను జేర్చెదము. వీని నాయాతరగతుల యుపాధ్యాయులు చూచి బాలురకు బోధించుట మంచిదని మాయభిప్రాయము. అడుగు తరగతుల వాచకపుస్తకములలో వ్యాకరణ పరిభాషాపదములకు సాధ్యమైనంతవఱకుఁ జోటీయము; కాని, పై తరగతి పుస్తకములలో మాత్రము వాని ప్రయోగము లావశ్యకము లైనప్పుడవి యుపయోగించెదము. అయినను సులభములగు మాటలతో నాయాపదముల కర్థము లాతావులందే వ్రాసెదము. వ్యాకరణసూత్రములను గేవలసూత్రరూపముగ బోధించుటకంటె నీదిగువను జెప్పినవిధమున బోధించుట యుక్తమని మాయభిప్రాయము. ఏసూత్రము నుపాధ్యాయుఁడు బాలురకు బోధింప నెంచునో యాసూత్రము క్రిందరాఁదగిన యుదాహరణములను సాధ్యమైనంతవఱకు వాచకపుస్తకములలోనివే యేఱి బాలురయెదుటఁ బెట్టవలయును. అన్ని యుదాహరణరూపములందుఁగూడ సమానముగఁ గలిగిన మార్పెదో సమానలక్షణమేదో బాలురు తమంతఁదాము పరిశీలించి గ్రహించుకొనునట్లుపాధ్యాయుఁడు చేయవలయును. ఆసామాన్యపు మార్పెదో యది యెప్పుడుకలుగునో బాలుర నోటనే సాధ్యమైనంతవఱకుఁ జెప్పింపవలయును. అదియే, కాలోచితమగు చిన్న వ్యాకరణసూత్ర మగును. వ్యాకరణాంశముల నీరీతిగ బోధించుట యుత్తమము. బోధననిపుణులగు నుపాధ్యాయుల కట్లు చేయుట కష్టము కాదు.

విశేషానుభవము గల యుపాధ్యాయులుగాని తదితరులుగాని మా వాచకపుస్తకములలో నేవైన లోపములున్న యెడల దయాపూర్వకముగఁ గనఁబఱచినచో, వానిని కృతజ్ఞతాభివందనములతో గ్రహించి తరువాతికూర్పులో సవరించుకొనెదము.

విషయసూచిక.

మొదటి భాగము.

PART I. పుట

1. డాంభికుఁడు—A Braggart 9

2. ఎక్కువవారు, తక్కువవారు—The High and the Low. 11

3. ఉష్ణమానము—The Thermometer 14

4. రాజు, ఫకీరు—The King and the Fakir ... 16

5. డాంభిక విద్యార్థి—A Boastful Scholar ... 18

6. ఏనుఁగు, మొదటిభాగము—The Elephant, Part I .. 21

7. ఏనుఁగు, రెండవభాగము—The Elephant, Part II ... 24

8. శతకములలోని పద్యములు—Verses from *Sathakams* (Poetry) 26

9 రాజు, అతని పుత్త్రులు—A King and his sons ... 28

10. శివాజీ, మొదటిభాగము—Sivajee, Part I ... 32

11. శివాజీ, రెండవభాగము—Sivajee, Part II ... 35

12. పుష్పములు, పుష్పభాగములు—Flowers and their Parts. 41

13. సూర్యాస్తమయము—The Sunset (*Poetry, original*) 43

14. పూఁటకూటియిల్లు—A Hotel 44

15 ముసలిది, వైద్యుఁడు—An Old Woman and her Doctor. 47

16. రాసులు—Signs of the Zodiac 48

17. వేదవ్యాసుని జన్మము—Birth of Vedavyasa ... 52

18. ఉప్పువర్తకుఁడు, గాడిద — The Salt Dealer and his Ass. 55

19. విషూచి — Cholera 56

20. సుందరి — Sundari *(A drama)* 61

21. కోడి-రామమూర్తినాయుఁడు గారు — Professor Kodi Ramamurthi Naidu 68

22. భాగవతము నుండి పద్యములు — Extracts from Bhagavatham (Poetry) 75

23. అకుఁజేలుక — The Butterfly 79

24. హరిశ్చంద్రుని కథ — The Story of Harischandra .. 81

25. ఇద్దఱు పథికులు, గొడ్డలియు — Two Travellers and the Axe 88

26. మేఘోత్పత్తి, వర్షము — Formation of Clouds and Rain 89

27. పొట్టిబాతులు, పెద్దబాతులు, హంసలు — Ducks, Geese and Swans 92

28. లూయీ కార్నరో — Louis Carnaro 97

29. మిణుఁగురుపురుగు — The Firefly (*Poetry, original*). 99

30. భాగవతము నుండి మఱికొన్ని పద్యములు — Some more stanzas from Bhagavatham 101

రెండవ భాగము.

PART II.

31. వ్యాకరణ విషయములు — Points of Grammar .. 111

మూఁడవ భాగము.

PART III.

32. అనుబంధములు — Appendices 116, 117

ఆనందవాచకపుస్తకము.

ఆఱవ తరగతి.

---

1. దాంభికుఁడు.

ఒక దాంభికుఁ డొకరోజున నొక గ్రామములోనికి వచ్చెను. అతఁడు మిగుల ఎత్తయినవాఁడు. యాత్రికులు ధరించు వస్త్రములను ధరించియుండెను. ఆవస్త్రములు దీర్ఘములుగా నుండెను. అతఁడు మక్కానుండి అప్పుడే వచ్చిన యాత్రికసంఘముతోఁ గూడవచ్చెను. అట్టివాఁడా యూరిప్రభువును గాంచి "ప్రభూత్తమా! అలీవంశములోని వాఁడను. మక్కాయాత్రను ముగించుకొని యిప్పుడే వచ్చినాను. ప్రభువువారిపై నేను రచించిన పద్యమాలిక యిదిగో" అని పలుకుచు ఒక కాగితము వారికి సమర్పించెను. రాజసభలో ఒక పండితునికా కాగితమును ప్రభుఁ డిచ్చి చదువు మనియెను. ఆపద్యములను వాని యర్థములను విని ప్రభువు మిగుల ఆనందించెను. వెలగల బట్టలిచ్చి, కొంతధన మిచ్చి ప్రభుఁ డా కవిని మిగుల గౌరవించెను.

ఇంతలో సముద్రయాన మొనర్చి యీగ్రామమునకు వచ్చిన రాజోద్యోగి యొకఁడు "ప్రభూత్తమా! ఈయన మక్కానుండి వచ్చియుండలేదు. ఒక్కడీ పండుగురోజున నీతని నేను బజారులోఁ జూచినాను" అని చెప్పెను. ప్రభుఁ డీమాటలనువిని కొంచెము సందేహించుచుండఁగా మఱియొక యుద్యోగి లేచి 'రాజేంద్రా! నాకిప్పుడుజ్ఞప్తివచ్చినది. ఈతఁడు మాల్టాద్వీపములోని యొక క్రైస్తవమతస్థుని కొడుకు. ఆలీవంశములో

బుట్టిన మహానుభావుఁడ నని యీతఁడు చెప్పుట వింతగా నున్నది" అని పలికెను. ఈమాటలు విని ప్రభుఁడు కనుబొములు చిట్లించి,కన్నులెఱ్ఱచేసి యేదియోపలుకఁబోవుచుండఁగా మఱియొక యుద్యోగి లేచి "మహాప్రభూ! ఈతఁడు రచియించితి నని వచించి తమకు దాఖలుచేసిన పద్యమాల మన 'అన్వర్' కవి రచియించిన గ్రంథములోని" యని చెప్పి యా పుస్తకమును దగ్గఱనున్న బీరువానుండి తీసి చూపెను.

రాజు మహాగ్రహాయుక్తుఁడై యాత్రికుని సభలో నేకొట్టి, తన్ని, యావలకీడ్చివేయవలసిన దని యుత్తరు వొసంగెను.

కొందఱు రాజభటులు చేతికఱ్ఱలు సవరించుచుండిరి. కొందఱు కాలిజోళ్లను సరదుకొనుచుండిరి. మఱికొందఱు చొక్కాచేతులను వెనుకకు మడఁచుచుండిరి. ఇంతలో ఆయాత్రికుఁడు మనసులో జంకు లేక, మొగమున సిగ్గులేక, స్వరమున వడఁకు లేక, పలుకులలో తొట్రుపాటు లేక, చివాలున లేచి "మహాప్రభూ! మఱియొక్కవాక్యమును బలికెదను. దానిలో అసత్యమేదైన నున్నయెడల ప్రభువువారే శిక్ష విధియించినను నాకు సమ్మతమే. వేయేల? యిష్టమైనయెడల శిరసు తీయింపవచ్చును" అని ఝూంకారముతోఁ బలికెను.

ఆమాటలను విని రాజు కొంత నిశ్చేష్టుండై యొక్క కనుతెప్పపాటు కాలము నిదానించి "ఆ మాటయేది"? అని యడిగెను.

అంత యాత్రికుఁ డిట్లు పలికెను. "రాజోత్తమా! గొల్లవాఁ డిచ్చిన పిడుతెఁడు మజ్జిగలో నిజమైన పెరుఁగొక గరిటెఁడు కంటె ఎక్కువయుండునా? దానుఁ డసత్యమాడె నని ప్రభు

వుల కాగ్రహ మేల? యాత్రికుల మాటలలో నున్న బండార మిదియేకదా !

అదరు బెదురు వణఁకు తొనఁకు లేకుండఁ జెప్పిన యీ మాటలను విని రాజు పకాలున నవ్వెను. రాజోద్యోగులంద ఱొక్కపెట్టున నవ్విరి. "యాత్రికుఁడా! నీ విట్టి సత్యమగు మాట యెన్నఁడును ఆడియుండవు. సంతసించితిని. నీకు శిక్ష లేదు. ఇదివఱ కొసఁగిన బహుమతులతో నీవు నెమ్మదిగా సభవిడిచి పోవచ్చు" నని రాజు పలికెను.

---

2. ఎక్కువవాఁడు, తక్కువవాఁడు.

జనులలో ఎక్కువ తక్కువలు బుద్ధి బలమునుబట్టియు విద్యాబలమునుబట్టియు భూధనములఁబట్టియు వృత్తిభేదములఁ బట్టియుఁ గలుగుచున్నవి. వ్యాపారభేదముల ననుసరించి గౌరవ లాఘవము లున్నను, జన్మములలో నరజన్మము త్తమముగనుక, మనుజు లందఱును గౌరవపాత్రు లనుమాట మఱువఁగూడదు.

న్యూనతాధికము లున్నను ఉండుఁగాక. ప్రతిజీవికిని ఆత్మ గౌరవ ముండక తప్పదు. అది లేనివాఁడు మనుష్యశబ్ద వాచ్యుఁడు కాఁజాలఁడు.

మనము, సములయెడల సమగౌరవమును, అధికులయెడల అధికగౌరవమును చూపుచు, మనకంటెతక్కువవారియెడలను ప్రేమరూపమైన గౌరవమును జూపుచుండవలెను. నవుకరు యజమానుని భక్తిశ్రద్ధలతోను గౌరవముతోను గొలువ వలెను. యజమానుఁడుకూడ నవుకరును పుత్త్రభావముతోఁ జూచి యతనిని తన ప్రేమకును దయకును పాత్రునిఁ జేయ

వలెను. ఇట్టి పరస్పరానురాగ, మనోన్యోన్యసుఖదాయకము. సేవకులు విడిచిపోవునప్పుడు, పుత్త్రులను గోల్పోయినతండ్రులవలె, వలవలయేడ్చిన యజమానులు గలరు. స్వామిప్రాణరక్షణార్థమాత్మప్రాణత్యాగము చేసిన సేవకులును గలరు. ఈ క్రింది కథను వినుఁడు.—

1776-వ సంవత్సరపు శీతకాలమున భార్యాసమేతుఁడై 'పోడొట్స్కి' ప్రభువు 'వియన్నా' నుండి 'క్రేకో'కు బండి మీఁదఁబోవుచుండెను. వారు 'అజ్వేక్కు' నకును 'క్రేకో'కుఁ గొన్ని మైళ్ళలోనున్న 'జేటరు' నకును నడుమనుండిరి. 'కార్పెథియను' కొండలలో తోఁడేళ్ళ గుంపులు మెండు. చలికాలములో వాని క్రౌర్యమును తెగువయు మఱింత హెచ్చుగా నుండును. అట్టి వృకనికరములు నాలుకలు ప్రేలాడ్చుచు వారి వెంట తఱుముకొని వచ్చుచుండెను.

వారి యిద్దఱు సేవకులలో నొకనిని అంచెగుఱ్ఱములమాటలాడి సిద్ధముగా నుంచుటకు ముందు పంపిరి. మిక్కిలి విశ్వాసపాత్రుఁడైన రెండవవాఁడొక గుఱ్ఱముమీఁద సవారి చేయుచు కూడవచ్చుచుండె. క్రేళ్ళుఱుకుచు యమదూతలవలె సమీపమునకు వచ్చుచున్న తోఁడేళ్ల నతఁడు చూచి "అయ్యా! నాగుఱ్ఱమును దిగి యిక్కడవిడచెదను. దానిమీఁదఁబడి పీకుకొనితినుచు తోఁడేళ్లు కొంతసేపాలస్యము చేయును. ఇంతలో మనము 'జేటరు' సమీపమునకుఁ బోవచ్చును. అట్లు చేయనిం"డని యజమానుని సెలవడిగెను. ప్రభువు దానికి మంచిదనెను. సేవకుఁడు గుఱ్ఱమును దిగవిడిచి బండి వెనుక నెక్కెను. వృకములు పాప! మాగుఱ్ఱముపైఁబడి దానిని సహస్ర

ఖండములుగాఁ జీల్చివైచెను. చేరువనున్న యూరికి త్వరగాఁ బోవుదమని 'గుఱ్ఱముల గట్టిగాఁ గొట్టిరి. కాని, యవి మిక్కిలి డస్సియుండుటచే, వలసినంత వడిగాఁ బోఁజాలవయ్యెను. రక్తమును చవి చూచిన యామృగస్వరూపములు మిక్కిలి వేగముతోఁ బరుగెత్తుకొని వచ్చుచుండెను. ఎఱ్ఱ నిప్పులవలె నున్న భీకర నేత్రములు కనఁబడుచుండెను. ఆస్యములలోనుండి వచ్చు శ్వాసధ్వనులు ఝుంఝూపినాదములవలె వినఁబడుచుండెను. అవి యిప్పుడే చాల దగ్గఱగా వచ్చెను. ఇట్టి యపాయస్థితిలో వెనుకనున్న నవుకరు డిట్లు బిగ్గఱగా నఱచెను. "స్వామీ! ప్రాణరక్షణమార్గ మొక్కటే కనఁబడుచున్నది. నా భార్యను బిడ్డలను తండ్రివలెఁ జూచి కాపాడెద నని మీరు ప్రమాణము చేయు నెడల నే నిప్పుడే దుమికి తోఁడేళ్ళ కెదురుగా వెళ్లెదను. నేను చావక తప్పదు. కాని, యీలోపల మీరు మీప్రాణములను దక్కించుకొనవచ్చును."

అట్లు చేయ నొప్పుకొనుటకు, మొట్టమొదట పోటొట్స్కీకి ప్రాణ మొప్పలేదు. ఒప్పుకొనని యెడల, నొక్కప్రాణమైన నిలువదని స్పష్టముగాఁ దెలియును. ఇట్టి స్థితిలో చిట్టచివరకు ప్రభువు "నీవు మాకై ప్రాణమర్పించిన యెడల నీకుటుంబమును నేను శాశ్వతముగఁ బోషించెదను. ఇది దైవము సాక్షిగాఁ జెప్పుచున్నాను" అని గ్రుడ్లనీరు గ్రుక్కుకొనుచుఁ జెప్పలేక చెప్పలేక చెప్పెను.

నవుకరు తత్క్షణమే దిగి వెళ్లి తోఁడేళ్ల కెర యయ్యెను. ప్రభువును భార్యయు 'జేటరు' సురక్షితులై చేరిరి. అన్న యక్షరముల ప్రకారము ప్రభువు వాగ్దానమును నెరవేర్చెను.

3. ఉష్ణమానము.

మనశరీర మండలిజ్వరమును జ్వరమానముతో ఎట్లు కొలువఁగలమో నాల్గవపాఠపుస్తకమునందు మీరుచే దివి యున్నారు. ఎల్లప్పుడును ప్రతివస్తువునందును ఎంతో కొంతవేఁడియుండక మానదు. వేఁడి యన్నను ఉష్ణ మన్నను ఒకటేయర్థము. అట్టి యుష్ణమును కొలుచు గాజుగొట్టమునకు ఉష్ణమాన" మని పేరు.



జ్వరమానమువలెనే యుష్ణమానముగూడ రెండు కొనలునుమూసియున్న యొక సన్నని గాజుగొట్టము. దానివలెనే యిదికూడ ఒక కొనను కొంచెము లావుగానుండి, రెండవ కొనవఱకును తలవెండ్రుకవాసియంత రంధ్రము గలిగియుండును. దానిలో కొంతవఱకు పాదరసముండును. ఈగొట్టముమీఁద "0" మొదలు "212" వఱకు సమభాగములను తెలియఁజేయుగీఁతలుండును. వీనికి "డిగ్రీ" లని పేరు, కాని యెట్లీసమభాగములనేర్పఱచుచున్నారో మనము తెలిసికొనవలసి యున్నది.

మొట్టమొదట పై కొనమాత్రము తెఱచియున్న గొట్టముతీసికొని, దానిని కొంతవఱకు పాదరసముతో నింపుదురు. తరువాత దానిని సారాయి దీపముమీఁద కాఁచఁగా పాదరసము విరివిహెచ్చి కొంత వాయుపదార్థముగా మాఱును. అప్పుడు గొట్టమున, ద్రవరూపముననును, వాయురూపముననును ఉన్న పాదరసముతప్ప, గాలికాని, మఱొకటిగాని యుండదు. అట్టిస్థితిలో పైకొన మిక్కిలి వేఁడిగల దీపములోనుంచి మెత్తఁ

బఱచి మూసివైతురు. తరువాత దానిని చల్లారనిచ్చినచో పాదరసము క్రిందికి దిగును. గొట్టములో పాదరసమునకు పైని గాలియుండదు గాన తిరుగవెచ్చఁ జేసినచోఁ బాదరసము పైకి ప్రాకును.

తరువాత కరఁగుచున్న మంచుగడ్డను గుండగాఁ గొట్టి దానియందులో నుంచినఁ బాదరసము గొట్టములో నెచ్చట నుండునో, యచ్చట నొక గీఁతగీయుదురు. దానియొద్ద 32 అంకె వేయుదురు. అనఁగా ఎక్కడనైనను కరఁగుచున్న మంచు యొక్క యుష్ణత 32 డిగ్రీ లన్నమాట.

ఇట్లే మఱుఁగుచున్న నీటిమాఁడియావిరిలో గాజుగొట్టము నుంచి పాదరస మెచ్చటనుండునో యక్కడ గీఁతగీఁచి 212 అంకె వేయుదురు. అనఁగా మఱుఁగు నీటియావిరియొక్క యుష్ణత 212 డిగ్రీ లన్న మాట.

తరువాత ఈ రెండుగీఁతలయొక్క మధ్యభాగమును 180 సమభాగములుగా విభజించి, గుఱుతులు పెట్టుదురు.

దీనితో నీటియొక్క యుష్ణము కొలువవలె ననుకొందుము. అప్పు డుష్ణమాననాళికయొక్క యడుగుభాగము నీటిలో నుండునట్లు పట్టుకొని లోని పాదరస మెంతవఱకు ప్రాకునో యన్ని డిగ్రీల యుష్ణము నీటియందుఁ గలదని చెప్పవలెను.

ఇట్లే వాయువునందలి యుష్ణమునుగూడఁ గొలువఁగలము. అందుకొఱకు ఉష్ణమానమునకు దారమొకటికట్టి, గాలిలోఁ గొంతసేపు వ్రేలాడఁజేయవలెను. పాదరస మప్పుడే యంకె యొద్దనుండునో గాలియుష్ణ మన్ని డిగ్రీ లన్న మాట.

32 డిగ్రీలకంటె ఎక్కువ శైత్యమును, 212 డిగ్రీలకంటె

ఎక్కువ యుష్ణమును, ఒక్కొక్కప్పు డుండవచ్చును గాన, అట్టి యుష్ణతాశైత్యముల నగపఱచుటకు 32 క్రిందను కొన్ని గీతలును 212 పైని కొన్ని గీతలును ఉష్ణమాననాళము మీఁద గీయఁబడియుండును.

ఈయుష్ణమాననాళముమూలముననే వేసంగిలో ఈచోట ఇంత వేఁడియనియు, శీతకాలములో ఇచట ఇంత శైత్యమనియు మనకుఁ దెలియవచ్చుచున్నది.

ఇదివఱకు మీరుచెప్పిన జ్వరమానమునకును ఈయుష్ణమానమునకును కొంచెము భేదముగలదు. రెండవది చూపునంత వేడి మొదటిది చూపలేదు. జ్వరమానములో ఒకసారి పాదరస మెక్కిన తరువాత మనము ప్రయత్నించి దింపువఱకు మఱల అది దిగదు. ఉష్ణమానములో అట్లు కాదు.

---

4. రాజు, పకీరు.

ఒకదేశమున నొకరాజుండెను. అతఁడు మిగుల భోగప్రియుఁడు. మేడమీఁదఁ గూర్చుండి వివిధములగు భోగముల ననుభవించుచు నొడలు దెలిసియుఁ దెలియకుండునట్లు త్రాగి "నేనీక్షణమునఁ బరమసుఖవంతుఁడనై యున్నాను. నాకు దేనిని గూర్చి కాని లేశమైన విచారము లేకుండనున్నాను" అనియెను. ఆమాటలను వీధిలో నిలుచుండు నొక పకీరు విని "మహాప్రభూ మహాదృష్టమున మీతోసమాను లెవ్వరును లేరు. మిమ్ముఁ గూర్చి మీకేమియు విచారము లేదని నే నెఱుఁగుదును. మావంటివారిని గూర్చి మీకే విచార ముండకపోయిన మఱి యెవ్వరి కుండును" అని బిగ్గరగ బలికెను.

ఆమాటలు రాజు విని సంతసించి గవాక్షమునొద్దకు వచ్చి ఫకీరును గాంచి "అయ్యా! ఇవిగో వేయిదీనారములు. ఒడి పట్టుము" అని పలికెను. ఫకీరు నవ్వి "బట్టయున్నవాఁ డొడి పట్టఁగలఁడు గాని, నే నెట్లు పట్టఁగలను?" నని తిరుగఁ బలికెను. ఫకీరుమాటలు రాజు విని మిక్కిలి పరితపించి వస్త్రములతోఁ గూడ నానాణెములసంచిని ఫకీరునొద్దకుఁ దన సేవకునిచేఁ బంపించెను.

ఆఘన మంత్రియును ఆఫకీరు కొలఁది దినములలో వ్యయపఱచి రాజును దిరుగ యాచింప వచ్చెను.

గీ. వలపుగలవాని మనసులో♦ బలను శాంతి
యిలను బైరాగి చేతిలో♦ బలను సొమ్ము,
జల్లెడను నీరు నిలువగా ♦ జాలవనెడు
బుద్ధిమంతుల మాటలు♦ పొల్లుగావు.

రాత్రి రాజకార్యచింతామగ్నుఁడై యుండఁగా నాతని యుద్యోగులు ఫకీరురాక యాతనితో విన్నవించిరి. రాజు కోపయుక్తుఁడై మొగము చిట్లించెను. రాజున కమితమగు ధనమున్నది. కావున నాతఁడు పరమసుఖి యనుకొందుము. అది వట్టితప్పు. అతనికి రాజ్యాంగసంబంధము లగు చింత లనేకసహస్రము లుండును. అట్టి చింతాసమయమున సామాన్య యాచకాలాపము లాతనిఁ గోపోద్దీపితునిఁ జేయును.

"అదనెఱుఁగకుండఁ దెమ్మని♦ యుపనిధవుని
నడుగునాఁ డ్రితునకుఁ దిట్టె♦ యగును జుమ్మ."

అని పెద్దలు వచించిరి. రాజా రీతిని మొగము చిట్లించుకొని విసుగుతో నిట్లనియెను "ఫకీరు తిరుగ వచ్చినాఁడా? ఆతనిఁ దన్ని కోటనుండి యవ్వలికి సాగనంపుఁడు. ఇంత శీఘ్రకాల

ములో అంతసొమ్ముఖర్చు పెట్టినాఁడా? రాజధనము బీదలనోళ్లు నిండుటకేగాని యిట్టిపైతానుల పొట్టలు నింపుటకా ? పగలు కర్పూర దీపముతో కాలక్షేపము చేసిన మూర్ఖునకు కొలఁది కాలములోనే రాత్రి దీపమునకు చము రుండదని పెద్దలుచెప్ప లేదా?"

ఆమాటలు విని యాతనిప్రధానులలో నొకబుద్ధిమంతుఁ డిట్లనియె. "మహాప్రభూ ; ఇట్టి పకీరుల కొకసారియే విశేషధన మీయఁ దగదు. కొలఁది కొలఁదిగా ఇచ్చుచుండవలయును. ఎప్పటికెంతయావశ్యకమో యప్పటికంతయే యొసఁగవలయు ను. వీరికిసొమ్ము దాఁచుకొనవలయు నన్నముందుదృష్టియులేదు, దాఁచి కొనుటకు తావును లేదు. కాని యిప్పుడు తాము వినుచుండఁ బలికిన కఠినోక్తులు ప్రభువున కర్హము లగునవి కావు. మీ రతనికినేయిదీనారములిచ్చిన దాతలు కావునఁ దరిగియాస పడి వచ్చినాఁడు. ఆశ యెవ్వరికిని గలిగింపకూడదు. కలిగిం చిన తరువాతను కఠినముగ యాచకులను నిరాకరింపఁగూడదు. అరేబియా యెడారిలోని బాటసారులు దాహముచే తపించు చున్నను సముద్రతీరమును జేరరు. ఎచ్చోట మంచినీళ్లగుంట యుండునో యచ్చటనే మనుజులు పక్షులు కీటకములు గుం పులు గుంపులుగా జేరుట చూచుచున్నాము."

---

5. దాంభిక విద్యార్థి.

గర్వము కూడని గుణము. బడాయియెప్పుడును భంగమును దెచ్చును. అడఁకువచేఁజెడినవారును ఔద్ధత్యముచే బాగుపడిన

వారును గానరారు. వాస్తవమైన యీక్రింది కథవలన గర్వి యెప్పుడును నగుఁబాటు చెందు నని తెలిసికొనఁగలము.

రెయిలుబండ్లు రాకముం దిగ్లండుదేశములో జను లంచెగుఱ్ఱపుబండ్ల మీఁదఁ బ్రయాణము చేయుచుండిరి. ఆగుఱ్ఱపుబండ్లనేకులు బాటసార్లును. సరకులును బట్టునట్లు విశాలముగా నుండెడివి. మజిలి మజిలీ కడను ప్రయాణస్థు లెక్కుటకును దిగుటకును విశ్రాంతిఁ గొనుటకును సదుపాయము లుండెడివి.

ఇట్టి యంచెబండిలో నొకతఱి నొక మహాపండితుఁ డగు పోర్సనుదొర ప్రయాణము చేయుచుండెను. ఆయన వాలకమును వైఖరియు వింత వింతగా నుండెడివి. ఆతనితో నితరులనేకులు ప్రయాణము చేయుచుండిరి. కాని యాయన యెవఁడో, వారిలో ఒకరును ఎఱుఁగరు.

ఆక్స్ఫర్డులోఁ జదువుకొనుచున్న యొక పడుచువిద్యార్థి బండిలో ప్రయాణము చేయుచున్న కొందఱు స్త్రీల వినోదముకొఱకు వివిధవిషయములఁ గూర్చి ప్రసంగించుచు ననేకములైన యుత్తరకుమారప్రజ్ఞలు కొట్టుచు నొకవాక్యము చదివి యది * సోఫోక్లీజులోని దని చెప్పెను. బండిలో నొకమూలను గునుకుచున్న పండితుని చెవిలో ఆ మాటలు పడఁగానే యతఁడు బండిలో గ్రీక్కుభాషాప్రసంగమే మని తటాలున లేచి యొడలు విఱుచుకొని కన్నులు నలుపుకొని "అయ్యా! సోఫోక్లీజులోని దని తమ రేదో యిప్పుడు సెలవిచ్చినారే! అది యందులో నున్నట్లు నాకు జ్ఞప్తిలే" దని చెప్పెను. "సరి!

---

* వీరు గ్రీక్కుభాషలో నాటకములు వ్రాసినవారు.

సరి! నేఁ జదివినది సోఫోక్లీజులోనిదే యయ్యా! మాటకు మాట తేడాలేకుండ నున్నది. మీరు కాలేజిలోఁ జదివి కొంత కాల మైనట్లున్న" దని బడాయిబాలుఁడు దానికిఁ బ్రత్యుత్తర మిచ్చెను.

అంతట నా పోర్సను పండితుఁడు తనపెద్ద చొక్కాలోనికి చేయి పోనిచ్చి జేబులోనుండియొక చిన్నయచ్చు సోఫోక్లీజు పుస్తకమును పైకిఁదీసి, "అయ్యా! దయచేసి యీవాక్యము నిందులోఁ జూపెదరా"? యని యెంతో శాంతముగా విద్యార్థినడిగెను. అంత నతఁడు కొంతసేపు పత్రములటు నిటు తిరుగవైచి "అన్నట్లు లయ్యా! అది * యురిపిడీజులోనిది. ఇప్పుడు స్మృతికి వచ్చినది" అని చెప్పెను.

దానికి పండితుఁ డేమియు చలింపక తిరుగఁ జేతిని జేబులోఁ జొనిపి యురిపిడీజుయొక్క చిన్నప్రతి నీవలికిలాగి, చేతఁ బెట్టి "అట్లైన నీచిన్నసంచికలో నది కనఁబడవచ్చును. దయచేసి చూపుఁ" డని చెప్పెను, యథాప్రకారము విద్యార్థి పుస్తకపుఁ గాకితములు త్రిప్పిత్రిప్పి చూచెను గాని, యత్నము విఫల మయ్యెను. ఎవరి మెప్పునకై యంత చేయుచుండెనో యా యువతీమణులే, యవన్నియు సొఱకాయ కోఁతలుగదా యని తెలిసికొని లోలోపల నవ్వుకొనుచుండిరి, నవ్వాఁచుకొన లేక యందులోఁ గొందఱు కిచకిచలాడిరి. ఉపాయాంతరము గాన్పింపమి నా యువకుఁడు తుద కిట్లనియె "అయ్యయ్యో! ఎంత మందమతి నైతిని, ఔను! ఔను! ఇప్పుడు బాగుగా జ్ఞప్తికి వచ్చినది, అది * ఎస్కిలసులో నున్నది." ఇంతటితో నైనను

* వీరు గ్రీకుభాషలో నాటకములు వ్రాసినవారు.

పోనీయవచ్చునా, పండితుఁడు? అతఁ డట్లుచేయక, అక్షయ తూణీరమువలె నుండు నా జేబులోనే మఱలఁ జేయి ప్రవేశపెట్టి యెన్సిళ్లను ప్రతినూడఁబెఱికి విద్యార్థిచేతి కీయఁబోఁగా నతఁ డాశ్చర్యపడి, కలవరముతో "ఏమోయీ ! బండివాఁడా ! బండి యాఁపు ! వెంటనే యాఁపు ! నన్నుఁ బోనిమ్ము త్వరగా నావలఁ బోనిమ్ము. ! కాసంత చొక్కా జేబులో గ్రంథజాలమంతయు నిముడుచుకొన్న యసాధ్యుఁ డొకఁ డిటనున్నాఁ"డని బిగ్గరగా నఱచెను.

---

6. ఏనుఁగు.

మొదటి భాగము.

ఏనుఁగు ఏషియా ఖండమందును ఆఫ్రికాఖండమందును నుండును. ఏషియా ఖండమందలి యేనుఁగు, సింహళము, సుమత్రా, బోర్నియో మొదలగు ద్వీపములయందును, బర్మా సయాము, మొదలగు దేశములందును, హిందూదేశమున - అస్సాములోను, హిమవత్పర్వత ప్రాంతములందును నుండును.

వేసఁగిలో వెదురుడొంకలును, చెట్లును, నీటివసతియుఁ గల యరణ్యప్రదేశములం దుండి, వర్షాకాలమం దప్పు డప్పుడు బయళ్లకు వచ్చి పచ్చిక మేయుచుండును.

ఏనుఁగు కనఁబడినతోడనే యదివఱకు దాని నెఱుఁగని వాఁడు దాని యొడ్డుపొడుగును చూచి యాశ్చర్యపడును. స్థలచరములలో ఏనుఁగు పెద్దజంతువు. మగయేనుఁగు తొమ్మిది యడుగు లెత్తు పెరుఁగును. ఆఁడేనుఁ గెనిమిది యడుగులుండును. ఏనుఁగు తలపెద్దది. చెవులు చేటలవలె నుండి యిటు నటు

నాడించుటకు వీలుగా నుండును. మెడ లావుగా పొట్టిగా నుం
డును, కన్నులు చిన్నవి. కాళ్లు స్థూలములు పాదములు పెద్దవి.



ముక్కు పొడుగుగా పెద్ద రోఁకలివలె నుండును. దీనికి
తొండ మని పేరు. మనకు చేయి యెట్లుపయోగపడునో దా
నికి తొండ మట్లుపయోగపడును. కనుక హస్తకర శబ్దము
లేనుఁగుతొండ మనికూడ నర్థ మిచ్చును. కరముగలది గనుక
కరి యనియు, హస్తము గలది గనుక హస్తియనియు నేనుఁగు
నకుఁ బర్యాయపదములు. చివరరెండు ముక్కురము లుండును.
వీనిలోనికి నీటిని బీల్చుకొని యేనుఁగు నోటఁ బోసికొనును.
ముందు తొండముతోఁ ద్రాగి తరువాత నోటితోఁ ద్రాగును,
కాన, నేనుఁగునకు ద్విప మనియు ననేకప మనియుఁ బేళ్లు.
ద్విప మనఁగా రెంటితోఁ బానము చేయునది. అనేకప
మనఁగా నొకటికంటె నెక్కువ యవయవములతోఁ ద్రాగునది.

తొండముతో వృక్షశాఖలు విఱిచి నోటనుంచుకొనును. తొండమునకు వ్రేలివంటి యొక యగ్రము కలదు. అది యేనుఁగునకు నున్నితమైన ఘ్రాణేంద్రియముగాను స్పర్శేంద్రియము గాను గూడ నుపయోగపడును. సూది వంటి చిన్నవస్తువులను సైతమది దానితో నెత్తఁగల దని చెప్పుదురు. కాని దానిఘ్రాణేంద్రియమును చక్షురింద్రియమును అంతచుఱుకైనవి గావు.

సాధారణముగా మగయేనుఁగు లన్నిటికిని, ఆఁడేనుఁగులలోఁ గొన్నిటికిని, హస్తమూలమున కిఱుప్రక్కలను స్ఫుటముగా గాన్పించు రెండు పొడుగులైన దంతము లుండును. అందుచేతనే యేనుఁగును ద్విరద మనియు దంతి యనియు నందురు. ద్విరద మనఁగా రెండుదంతములు గలది. దంతి యనఁగా (స్ఫుటమైన) దంతములు గలది. మిగిలిన జంతువులు కొమ్ముల నుపయోగించుకొను నట్లేనుఁగు దంతముల నుపయోగించుకొనును. కనుక వానికి కొమ్ము లనికూడఁ బేరు. మగయేనుఁగులను కొమ్ముటేనుఁగు లందరు. పైకిఁ గానిపించు ఈ దంతములుగాక యితరజంతువులకువలెనే యేనుఁగులకుఁగూడ లోపల తక్కిన పండ్లుండును. ఏనుఁగుదంతములు నగిషీపనికి మిక్కిలి యుపయోగించును.

ఏనుఁగు తోఁక చివరను, కఱకు వెండ్రుకలు కొంచెముగా నుండును.

ఏనుఁగులు నల్లగా నుండును. కొన్నిటికిఁ దొండము మీఁదను, నొసటను, తొండము మొదటను, చెవులయొద్ద గొంచెము ఎఱ్ఱని పొడ లుండును. శరీరముమీఁద రోమము లుండవు.

యాకర్షించి వాని లోఁబడవేసి బంధించుట మూడవమార్గము. ప్రత్యేకముగా వేఁటకై తయారుచేసిన మచ్చిక యేనుఁగుల మీఁదఁబోయి నేర్పుతో ఉచ్చులువేసి బంధించి తెచ్చుట నాల్గవమార్గము.

హిందూదేశపు ఏనుఁగుకంటె నాఫ్రికాఖండపు ఏనుఁగు పెద్దది. అది పదియడుగుల యెత్తుండును. చెవులును గన్నులును బెద్దవి. నొసట లెక్కువ గోడిగా నుండును, కరాగ్రములు రెండుండును. దేహచ్ఛాయ యెక్కువ నలుపు. వీఁపుపల్లముగా నుండును. సాధారణముగా మగయేనుఁగులకును ఆఁడేనుఁగుల కును గూడ దంతము లుండును.

ఏనుఁగుమీఁద నంబారికట్టి కూరుచుండి రాజు లూరేగు దురు. యుద్ధభూములను దానిచే బరువులు మోయింతురు. దానిమీఁద నెక్కి వెళ్ళి పెద్దపులులను వేఁటాడుదురు.

---

8. శతకములలోని పద్యములు.

చ. సమయమునకుఁ స్ఫురించుటకుఁ
జాలనివిద్యయుఁ గాననప్రదే
శమున వెలుంగు వెన్నెలయు
శాస్త్ర మెఱుంగని వైద్యుఁడున్ రణ
క్షమ నెదిరింప లేనిభుజ
శక్తిపటుత్వము రాజులేనిరా
ష్ట్రమును నిరర్థకంబు రఘు
రామ ! దయాహృదయా ! శుభోదయా !

ఉ. ఇమ్ముగ వంశమందు నొకఁ§డేని వరిష్ఠుఁడు సంభవింప వం
శమ్మున కెల్ల యోగ్యత పొ§సంగు ! సరణ్యమునం బటీరవృ
క్షమ్ము జనించెనేని ఘన § సౌరభ మవ్వనమందు నెల్లెడన్
గ్రమ్మునరీతిగాఁగరఘు§రామ! దయాహృదయాశుభోదయా

క. అడిగిన జీతం బీయని,
మిడిమేలపు దొరనుగొల్చి § మిడుకుటకంటెన్
వడి గలయెద్దులఁ గట్టుక,
మడిదున్నుక బ్రతుకవచ్చు § మహిలో సుమతీ ! 3

క. అక్కఱకు రాని చుట్టము,
మ్రొక్కిన వరమీనివేల్పు § మోహరమునఁ దా
నెక్కినఁ బాఱని గుఱ్ఱము,
గ్రక్కున విడువంగవలయుఁ § గదరా సుమతీ ! 4

క. అప్పుగొని చేయు విభవము,
ముప్పునఁ బ్రాయంపుటాలు, § మూర్ఖుని తపమున్,
దప్పరయని నృపు రాజ్యము,
దెప్పరమై మీఁదఁ గీడు § దెచ్చును సుమతీ ! 5

క. అప్పిచ్చువాఁడు, వైద్యుఁడు;
నెప్పుడు నెడతెగక పాఱు నేఱును ద్విజుఁడున్,
జొప్పడినయూర నుండుము;
చొప్పడ కున్నట్టియూరు § సొరకుము సుమతీ; 6

క. ఉత్తమగుణములు నీచున.
కెత్తెఱఁగునఁ గలుగనేర్చు § నెయ్యెడలం దా
నెత్తిచ్చి కరఁగి పోసిన
నిత్తడి బంగార మగునె § యిలలో సుమతీ ! 7

ఆ. అరయఁ దఱచు జేగడ - మాఁడుసివారిండ్లఁ
దలఁగ కేల లక్ష్మి - నిలిచియుండు ?
నోటికుండ నీరు - నుంచిన నిలుచునా ?
విశ్వదాభిరామ - వినుర వేమ ! 8

ఆ. అల్పుఁ డెపుడుబల్కు - నాడంబరముగాను
సజ్జనుండు పలుకుఁ - జల్లగాను ;
కంచు మ్రోగునట్లు - కనకంబు మ్రోఁగునా ?
విశ్వదాభిరామ - వినుర వేమ ! 9

ఆ. అంతరంగమందు - నపరాధములు చేసి
మంచివారివలెను - మనుజుఁ డుండు;
నితరు లెఱుఁగకున్న - నీశ్వరు డెఱుఁగఁడా ;
విశ్వదాభిరామ - వినుర వేమ ! 10

ఆ. ఇనుము విఱిగెనేని - యినుమాఱు ముమ్మాఱు
కాఁచి యతుకవచ్చు - గ్రమముగాను ;
మనసు విఱిగెనేని - మఱి చేర్చ రాదయ్య
విశ్వదాభిరామ - వినుర వేమ ! 11

ఆ. ఆపద యగువేళ - నరసి బంధులఁ జూడు
భయమువేళఁ జూడు - బంటుతనము;
పేదఱిమిని జూడు - పెండ్లాము గుణమును;
విశ్వదాభిరామ - వినుర వేమ ! 12

---

9. రాజు, అతనిపుత్త్రులు.

ఒక రాజునకు కొందఱు పుత్త్రులు గలరు. వారిలో నొక్కఁడు వామనస్వరూపుఁడు, కురూపి. మిగిలినవారు దీర్ఘకాయులు,

సుందరులు, రాజలక్షణయుక్తులు. సుందరస్వరూపు లగుపుత్త్రులను రాజు మిగులఁ బ్రేమించుచుండెను. వక్రదేహుఁ డగు పుత్త్రుని వెగటుగఁ జూచుచుండెను. తనతండ్రి త న్నవగించుచున్నాఁ డని సూక్ష్మబుద్ధితోఁ గనిపట్టి యాకుబ్జుఁడు తండ్రియొద్ద కేగి యి ట్లనియెను. "నాయనా! పొట్టివాఁ డగు బుద్ధిమంతుఁడు, పొడుగువాఁడగు బుద్ధిహీనునికంటె ఘనుఁడు కాఁడా? పురుషునికి ఘనత నొసఁగునది తెలివికాని దేహస్థూపము కాదు గదా! స్వరూపమునఁ బెద్ద దగుమాత్రమున వస్తువు ప్రశస్తమైనదని చెప్పవచ్చునా? మేఁకయెక్కడ! ఏనుఁగెక్కడ? మేకమాంసమును భుజించి, యారోగ్యమును గాంచుచున్నాము. ఏనుఁగుమాంసమును స్పృశింపనైన స్పృశింపము. 'గోత్రభోజ్య, మభోజ్యము కుంజరంబు' అను కవివాక్యము మీ రెఱుఁగనిది కాదు 'సినే' యను పర్వత మన్నిటిలోఁ జిన్న కాని మహత్త్వములో నుత్కృష్ట మని పెద్దలు చెప్పిరి కాదా ?

బలములేని యరేబి యాశ్వారువంబు
గాడిపలదండుకంటెను ఘనముగాదె?

యనుచుఁ గృశరూపుఁ డగు మేధావంతుఁడు, బుద్ధిహీనుఁ డగు స్థూలపురాతివంటి వానితో ననియె నని మీరు వినియే యుందురు."

అతనిమాటలు విని రాజు నవ్వెను. రాజసభలో నున్న యుద్యోగులు బళి యనిరి. కాని యాతని సోదరులుమాత్ర మాగ్రహాయుక్తులైరి.

పై స్వరూపమును బట్టి మనుజుని గణింపఁదగునా? ఎవరి

బుద్ధియెంత విశేషమైనదో! పొద లన్నియు నట్టి వనవచ్చునా? ఏపొదలో పులి పొంచియుండునో!

ఆసంవత్సరమే యా రాజొక మహాబలుఁ డగు శత్రునితో యుద్ధము పొసఁగెను. వక్రదేహుఁడగు పుత్త్రుఁడే రణరంగమున ముందుగ నుఱికి ధైర్యశాలులగు కొందఱ యుద్ధభటుల వధించి యుద్ధభూమియందు నిల్చియున్న తండ్రియొద్దకు వచ్చి సాష్టాంగపడి "నాయనా మీకంటికి నేను రోఁతగ నుంటి నని యెఱుఁగుదును. కాని శరీరసౌభాగ్యమే సర్వోత్కృష్టమని యెంచఁదగదు. సన్నని నడుముగల గుఱ్ఱము యుద్ధభూమిలోఁ బనికివచ్చునుగాని పలక వీఁపుగలయాఁబోతు పనికివచ్చునా? ఈమాటలు పలికి తండ్రియొద్ద సెలవుతీసికొని తిరుగ యుద్ధము ముమ్మరముగ జేరుగుచున్నచోటికి ఱివ్వునఁ బరువెత్తెను.

రాజసేన లల్పసంఖ్యగలవై యుండెను. శాత్రవసైన్యములు మహాబలయుక్తము లై యధికసంఖ్య గలవి యై యుండెను. శత్రుసైన్యములధాటి కాఁగలేక రాజుసైన్యములు క్రమక్రమముగ వెనుకకు జంకిజంకి తుదకుఁ బ్రాణములను రక్షించుకొనుటకై పరువెత్త నారంభించెను. అంతట హ్రాస్వరూపుఁడగు రాజపుత్త్రుఁ డట్టహాసముచేసి రణసీమ యదరున బొబ్బలువెట్టెను. శూరులారా! పాఱిపోకుఁడు! పాఱిపోకుఁడు! ఇక్కడఁ జచ్చి యింటిలో బ్రతుకుదురా? శరీరధారికిఁ జావెక్కడనైన నున్నదే. పౌరుష మగపడఁజేసి రాజవిశ్వాసయుక్తులై రణరంగమునఁ జచ్చు మహాభాగ్యము నొందవలదా? తిరుగుఁడు! తిరుగుఁడు! కత్తులునూని గరిఁటెలు చేఁబూనఁదలఁచినారా? కవచములుతీసి ఱవికలు సింగారించు

కొందురా ? పాఱిపోయివచ్చి మీసములుగల మిమ్ము మీ సతులు గౌరవింతురా ?''

ఈపోటుమాటలు విని పాఱిపోవుచున్న సైన్య మంతయు నొక్క పెట్టునఁ దిరుగ శత్రువునిఁ దాకెఁను. సైన్యమునకు మొదటఁ గత్తిని ధరించి యాబాలుఁడు ప్రకాశించుచుండెను. వీరావేశ మును గలిగించుచు శత్రుసేనమధ్యమునకుఁ దనసైన్యమును దీసికొనిపోయెను. దైవకటాక్షమున నా శత్రుసేన నోడించి జయముగాంచెను. తండ్రియొద్దకేగి నమస్కరించినిలువఁబడెను.

తండ్రి యాతనిఁ గౌఁగిలించుకొని ముద్దిడి యాదరించి కొలఁది దినములలో నాతనికి యౌవరాజ్య పట్టాభిషేక మొనర్చెను.

ఆతనియగ్రజు లసూయనొంది యాతనియన్నములో విషము పెట్టించిరి. ఈకుట్ర యాతని సోదరియొకతె యెఱిఁగి యాయన్న మును భుజింపవలదని సంజ్ఞ చేసెను. ఆతఁ డా యాహారముల విసర్జించి యాసంగతి తండ్రితో మనవిచేసికొనెను. తండ్రి వారిని బిలిచి కఠినముగ నిందించి వారికిఁ గొన్ని కొన్ని గ్రామ ములు పంచియిచ్చి వేఱుగ నుంచెను.

పదుగురు సన్న్యాసులొక్క కంబళిలో గాఢనిద్రనొందఁ గలరుఁ గాని, యిద్దఱు రాజు లొక్క రాష్ట్రములో శాంతిగ నుండలేరు. దైవభక్తుని కెవఁడైన నొకరొట్టె యిచ్చినయెడల దానిని రెండుభాగములుచేసి యొకసగము బీదవానికిచ్చి మిగిలి నది తాను భుజించును. ఏడుద్వీపములకుఁ బ్రభుఁడైన సార్వ భౌముఁడన్ననో, గెలుచుట కెనిమిదవ దేదైననున్నదాయని దేవులాడుచు నుండును.

10. శివాజి.

మొదటి భాగము.

హిందూదేశము సారవంతమైనదియు ధనవంతమైనదియుఁ గాఁబట్టి విదేశీయులు దానిమీఁదికి దండెత్తివచ్చుట తటస్థించెను. ఆయాకాలములయందుండు స్వదేశప్రభువుల యన్యోన్య కలహములచేతను, స్వార్థపరత్వముచేతను, దేశాభిమాన శూన్యత చేతను, బంగారమువంటి దేశ మతిసులభముగఁ బరరాజుల పాలగుచుండెను.

తఱచిరీతిగా నుండినను, శూరశిఖామణు లప్పుడప్పు డుదయించి తమతేజోమహిమచేఁ బరరాజ్యపీడనుండి ప్రజలఁ గాపాడుచు వచ్చిరి. అట్టివారిలో నగ్రగణ్యుఁడు శివాజీయను మహారాష్ట్ర వీరపురుషుఁడు.

దక్షిణహిందూదేశముయొక్క పశ్చిమభాగమునకుమహారాష్ట్రమనియు దానిసముద్రపుటంచునకు కొంకణ మనియుఁ బేర్లు.

పర్వతాకీర్ణ మగు ప్రదేశమగుటచే నీకొంకణమునఁ బూర్వకాలమందు రోడ్లు విశేషముగా లేవు. అక్కడక్కడ పర్వతముల మీఁదనున్న బలమైన కోటలు పరబలములకు దుర్గమములుగ నుండెడివి.

శివాజీ జన్మకాలమున హిందూదేశపు టుత్తరభాగము మొగలులకును, దక్షిణభాగము పఠాణవంశజు లగు కొందఱు నాయకులకును అధీనమై యుండెను. అనఁగా దేశమంతయు దరిదాపుగా మహమ్మదీయులచేతిలో నుండె నన్నమాట.

అక్కడక్కడఁ బ్రజారంజకులైన అగ్బరువంటి చక్రవర్తు

లుండినను, మొత్తము మీఁద మహమ్మదీయ పరిపాలనలో హైందవులు చాల బాధపడుచుండిరి.

ప్రభువులయొద్దఁ బెద్ద యుద్యోగములలో నున్న కొందఱు హైందవులకు ధనలాభ మున్నను ఉండుఁగాక, జనసామాన్య మునకు మతసంబంధమైన యిబ్బందులును అవమానములును హెచ్చుగా నుండెను

గుళ్లుగూల్చుట, విగ్రహముల నఱికి పడవైచుట, పవిత్ర స్థలములు నాశము చేయుట, బలవంతముగ నితరుల మహమ్మదీయ మతములోఁ బ్రవేశపెట్టుట. స్త్రీలఁ జెఱపట్టుట, మతాంతరుల పై జిజియాయను పన్ను వేసి వసూలుచేయుట, గోబ్రాహ్మణులను హింసించుట—ఇట్టి కృత్యములు హైందవులకు దారుణములు గను అసహ్యములుగను ఉండెను. పైకనుటకు జంకినను పెక్కురు "మమ్మీ మహోపద్రవమునుండి తొలఁగించి రక్షించు మహానుభావుఁ డెప్పుడైన జన్మించునా" యని వేగురు వేల్పులకు నిత్యమును మ్రొక్కుకొనుచుండిరి.

ఇట్లుండగా, శివనేరు దుర్గమున 1627-వ సం॥ మేనెలలో అక్షయసంవత్సర వైశాఖ శుద్ధ పంచమినాఁడు షాజీకిని జిజాబాయికిని శివాజీ యను మహాపురుషుఁడు జన్మించెను.

శివప్రసాదముచేఁ గలిగినందున శివాజీ యని పేరు వచ్చిన దని కొందఱును, భవానీభక్తుఁడగుటచే నట్టినామము వచ్చిన దని కొందఱును జెప్పుదురు. ఏదియెట్లున్నను, శివాజీ అసాధారణ ప్రజ్ఞావంతుఁడుగాని సామాన్యుఁడు మాత్రముగాఁడు.

ఇతనికి ఏకగర్భజనితుఁడైన శంబాజీ యను అన్న యొకఁడును, వెంకోజీ యను సవతితమ్ముఁ డొకఁడును గలరు.

తండ్రియైన షాజీ తురుష్కులకొలువులో ఉన్నతపదముల యందుండి యనేకములైన జాగీర్లుసంపాదించి వారికినమ్రుండై మెలగుచుండెను. అది దేశాభిమానినియు శూరురాలును అగు జిజాబాయికి గిట్టినది కాదు. అదియుంగాక, షాజీ కొలువున్న బిజాపూరు సంస్థానమునకును మొగలులకును పోరు జరుగు చున్నప్పుడు జిజాబాయియు ఆమెబిడ్డండగు శివాజీయును మొగలుల చేతిలోం జిక్కి, చివరకుం దప్పించుకొన్నను, మిక్కిలి బాధ నొందిరి. ఇట్టికారణములచే ఆవీరమాతకు తురుష్కుల మీంద మిక్కిలి యాగ్రహము జనించెను. తన బిడ్డను పెంచి పెద్దవానిని జేసి మహమ్మదీయులపై గత్తి కట్టించి వారిబారి నుండి దేశమును దప్పించుఅభినివేశముతో నామె యుండెను.

పెద్దకొడుకగు శంభాజీని కూడ నుంచుకొని, షాజీ తన భార్యను శివాజీని వదలివేసెను. అంతేకాక యాతండు తుకా బాయి యను రెండవస్త్రీని బెండ్లి చేసికొనెను. సతీపతులకు పడకపోవుటకు కభిప్రాయభేదములే కారణము గాని మఱి యొందు గాదు.

ఇట్టిస్థితిలో జిజాబాయి ధైర్యమును దెచ్చుకొని తనబిడ్డనికి క్షత్త్రియధర్మము లుగ్గుంబాలతో నుపదేశించి సహజముగానున్న తురుష్కద్వేషబీజముల నంకురింపం జేసెను. మహమ్మదీయవాల నారిష్టములును పూర్వులగు నుత్తమక్షత్త్రియుల శౌర్యకృత్య ములును, ధర్మస్థాపనములును, గోబ్రాహ్మణసంరక్షణావశ్యకత యును, ప్రతిదినమును గుమారునకు నూరిపోయుచుండెను. కావున దేశమతాభిమానమును ధైర్యస్థైర్యములును ఉప దేశించుటలో శివాజీకి కన్నతల్లియే ప్రథమగురువు

కొంతకాలము తరువాత, షాజీ, సయీబాయియను నామెను శివాజీకి వివాహముచేసి వారిని జిజాబాయితోఁదనజాగీరులలో నున్న పునహాపట్టనమునకుఁ బంపెను. వారిని సంరక్షించుటకును తనజాగీరుల పని చూచుటకును వారివెంట దాదోజీకొండ దేవుఁడను నొక సద్బ్రాహ్మణుని గుమాస్తాగాఁ బంపెను.

---

11. శివాజీ.

రెండవ భాగము.

షాజీ విజాపురపు సరదారుగా నుండి యనేక రాజ్యముల నోడించి యనేకములైన జాగీరుల నార్జించి ద్వితీయభార్యాపుత్రుఁడును తనకధిక ప్రేమాస్పదుఁడును అగు వెంకోజీకివిపులమగు తంజావూరుసంస్థానము నిచ్చెను. ఇచ్చి పునహాప్రాంతపు జాగీరులనుండివచ్చిన రాబడితోఁ దనప్రథమభార్యను శివాజీని పోషింపుమని కొండదేవునకు వార్తపంపెను. కాలక్రమమునఁ బెద్దకొడుకగు శంభాజీ తురుష్కులచే హతుఁడయ్యెను.

దాదోజీ శివాజీకి ద్వితీయగురువు. ఇతఁడు వ్యవహారనిపుణుఁడైన మంచి ముసద్దీ. పునహా మొదలగుజాగీర్ల మీఁద వచ్చురాబడి నెన్నోమడుఁగులు హెచ్చుచేసెను. జమాబంది మొదలగు పరిపాలనపద్ధతులను శివాజీకి బోధించి తగుపాటి విద్య నేర్పెను. ముఖ్యముగా ధనుర్విద్య, తుపాకివేఁత, అశ్వారోహణము, సాము, ఖడ్గప్రాసాదులతో పోరాడుట మొదలగు నెన్నో యుద్ధకళలను గఱపెను. ఈవిషయములో కృపద్రోణులు పాండవుల కెట్లో దాదోజి శివాజీకట్లు. తల్లి శత్రుజయాపేక్ష పుట్టించెను. దాదోజీ శివాజీకి దానికిఁదగినసామర్థ్యమును

నై పుణ్యమును గలుగజేసెను. దాదోజీయొక్క యసమాన
శిక్షయే శివాజీ భావి జయములకు ముఖ్యకారణము. హరికథ
లన్నను పురాణము లన్నను శివాజీకి మిక్కిలి యిష్టము. అంగలి
వీరపురుషుల చారిత్రములు వినినకొలఁదిని ఒడ లుప్పొంగు

చేసెను. వారివలెఁ దానును శౌర్యమును జూపి దుష్టశిక్షణమును శిష్టరక్షణమును జేయువలెనను వాంఛ తీవ్రమగుచుండెను.

భక్తాగ్రగణ్యుఁడగు తుకారాముని తనకు జ్ఞానోపదేష్టగా నుండుమని పెక్కుకానుకలంపి శివాజీ తొలుదొల్తఁ బ్రార్థించెనఁట. దానిమీఁద నతఁడు "నీధనధాన్యములు నాకక్కఱకు రావు. నావంటి యరణ్యవాసునివలన నీకించుకేని లాభము లేదు. నీవు రామదాసునిగురువుగాఁ జేసికొనియభీష్టసిద్ధినొందు" మని జవాబిచ్చెనఁట. అంతట రామదాసుని గురువుగాఁ జేసికొని, శివాజీ చరితార్థుఁడయ్యెను. రామదాసుఁడుగోదావరితీరస్థుఁడు. ఈయన మొదటిపేరు నారాయణుఁడు. తరువాత అఖండ రామభక్తుఁడును సమర్థుఁడును ఐనందున నతనికి 'సమర్థరామదాసస్వామి' యనుబిరుదువచ్చెను. అతనివలన జ్ఞానోపదేశము నొంది శివాజీ తనసర్వస్వమును గురుదక్షిణగా సమర్పింపఁగా రామదాసుఁడంతయుఁ దిరుగ శివాజీకిచ్చి, నాకుబదులుగానీవు ధర్మయుక్తముగా రాజ్యమేలుము. నీవు క్షత్రియుఁడవు. క్షత్రధర్మములు నెఱపి, శిష్టరక్షణము, దుష్టశిక్షణముచేయుట నీకు విధి యని శ్రీకృష్ణుఁడు సమరభూమిని జెక్కఁగాబోధించి యర్జునునియుద్ధమునకు బురికొల్పినట్లు శివాజీని ఒప్పించి పంపెను. శివాజీ యప్పటినుండియు రాజ్యమంతయు సన్న్యాసియగు తనగురువుదిగాని, తనది గాదని ప్రకటించుటకై తన జెండాకు జేగుఱుగుడ్డ యుపయోగపఱచుచుండెను. మూఁడవ గురువైన రామదాసుఁడు శివాజీకి కడపటిగురువు. ఆతని గురుభక్తి యెంతో అతని కాషాయపతాకయే చాటుచున్నది.

శివాజీ జాగీరులలోనిదగు మాళవాలోని పర్వతీయులు

మంచి బలమును ధైర్యసాహసములును గలవారు. వారితో నొక గొప్ప కాల్బలమును గుఱ్ఱపుదళమును ఏర్పఱచుకొని శివాజీ, రమారమి యిరువదియేండ్లవయస్సు రాఁగానే శత్రువు లగు మహమ్మదీయులపైకి బయలుదేఱెను. ఎంతో ధనము దోఁచుకొని యెన్నో కోటలు పట్టుకొనెను. కొన్నికోటలు క్రొత్తగా కట్టించెను సామాదిచతురుపాయములను ఉపయోగ పఱిచి శత్రువులవశపఱచుకొనెను. పెద్దవైభవముతో పట్టాభిషిక్తుఁడై మహారాజయ్యెను. పరాక్రమములో, జిత్తులలో ఇంతటివాఁడు లేఁడనిపించుకొని శత్రులకు భీకరమారకుఁడై చూపట్టెను.

తండ్రియు దాదోజీయును ప్రభువులగు మహమ్మదీయుల మీఁదఁ గత్తికట్టవలదని యెంత చెప్పినను వినక శివాజీ, మాతృబోధమునే మనసునందుంచుకొని యూళ్లుదోఁచుకొని కోటలాక్రమించుకొని విజాపురసంస్థానమును మిక్కిలి చిక్కుపెట్టుచుండెను విజాపురాధినాథుఁడు మొట్టమొదట అలక్ష్యముచేసి యూరకున్నను శివాజీ పెట్టెడుబాధలవిని వానిమీఁదికి గొప్పసైన్యముతో "అఫ్జుల్లాను"ను బంపెను, ఈయఫ్జుల్లానుఁడే శంభాజీని పూర్వము చంపెనఁట. అంత సైన్యముతోఁ దనచిన్నసేన పోరాడి గెలుచుట సందేహాస్పదమని తెలిసికొని మాయావియగు శివాజీ భయపడినట్లు నటించి యొంటరిగాదర్శనమిచ్చి మాటలాడినయెడలఁ దాను లొంగెదనని ఖానునకు వార్త పంపెను. అమాయికుఁడగు నఫ్జేల్లానుఁ డదియంతెయు నిజమే యనుకొని యట్లుకావించెను. శివాజీ, ఖానుఁడు తన్నుఁ గౌఁగిలించుకొన్నప్పుడు, తన చేతిలోదాచుకొన్న పులిగోరు కటారితో

నతనిని పొడిచి చంపెను. అంతట నిక్కడనక్కడ దాఁగియున్న శివాజీసైన్యము ఖానుసైన్యముపైఁ బడి దానిని చెల్లాచెదరు చేసెను.

శివాజీ ధూర్తత్వము దోఁపిళ్లు చూచి భయగ్రస్తుఁడై ఢిల్లీ చక్రవర్తియగు "ఔరంగజేబు" తన దగ్గఱబంధు వగు షైస్టఖానును పెద్దసేనతోఁ బంపెను. అప్పుడుశివాజీ బాఁకొకటిచొక్కా చేతిలో దాఁచికొని భిక్షుకవేషముతో ఖానుశిబిరములోఁ బ్రవేశించి పైఁబడ, నతఁడు ప్రాణావశిష్టుఁడై గవాక్షములోనుండి యావలికి దుమికి పాఱిపోయెను. శివాజీ నోడింపవచ్చినమాటయే మఱచి యతఁడును సేనయు నదే పోకగాఁ బోయిరి.

తరువాత నొకసారి యౌరంగజేబుచే ఆహూతుఁడై శివాజీ ఢిల్లీకి వెళ్లెను. ఏలాగుననో యాచక్రవర్తి తన్నుఁ బట్టుకొను ప్రయత్నములు చేయుచున్నట్లు శివాజీకి గోచరించెను. తానున్న గృహము బహుశత్రుభటరక్షితమై యున్నను, అదను చూచి తన సేవకుఁడు తీసికొనిపోవుచున్న గంపలోఁ గూర్చుండి మెల్లఁగా నావలఁబడిజుట్టు, గడ్డము, మీసమును గొఱిగించుకొని యొడలి నిండ బూడిదపూసికొని ప్రచ్ఛన్నవేషముతో శివాజీ తనదేశమునకుఁ దిరుగవెళ్లెను.

ఆవల మొగలు చక్రవర్తిని, ఈవల విజాపూరు ప్రభుపు మొదలగు మహమ్మదీయ సంస్థానాధిపతులను, ముంతెఁడు నీళ్లు త్రాగించి యోడించి ఛత్రాధిపతియై మహమ్మదీయ రాజ్యముల నుండి "చౌత్తు" మొదలగు పన్నులను నిరంకుశముగా చిరకాలము వసూలుచేయుచుండెను. శివాజీ యార్జించిన యాధిక్యమును తదనంతరపువారు కొంతకాలమువఱకు నిలఁబెట్టుకొనిరి.

శూరకులావతంస మగు శివాజీ విజాపురపురాజ్యములోని కోటల నొకటి తరువాత నొకటి పట్టుకొనుచుండఁగా నచ్చట మహమ్మదీయుల యధికారి యగు ముల్లానా సుబేదారుఁడును, నిరుపమానరూపలావణ్య యగు నతని కోడలును శివాజీ క్రింది సేనాధిపతిచేతిలోఁ జిక్కిరి. ఈసంగతి తెలిసినతోడనే శివాజీ యచటికిఁబోయి జయించిన తనసేనాధిపతిని సుబేదారుగా నేర్పఱచి, ముల్లానాను గౌరవించి తనపురమునకు పోవ సెలవిచ్చెను. సేనాధిపతి, సుందరాంగి యగు ముల్లానా కోడలిని తీసికొనివచ్చి యెదుటఁబెట్టి భోగార్థము శివాజీ కర్పింపఁబోఁగా నతఁడు చూచి "అమ్మా! మాతల్లికి నీసౌందర్యమున్నచో నేనెంతసుందరుఁడనై యుందును? ఈమె నాతల్లితో సమానమైనది. యశోభిలాషులు పరస్త్రీని కోరరు. పరదారాభిలాషచే రావణాదులు నశించిరి" అని చెప్పి యనేకాభరణములు కానుకలిచ్చి సగౌరవముగాఁ గూఁతు నత్తవారింటికిఁ బంపిన ట్లామెను విజాపురములో నామెయింటికి పంపివేసెను.

ఇట్టిసద్గుణసముద్రుఁడును అకలంకభవానీభక్తుఁడును అగు శివాజీ, ఫలమంతయు భవానీదేవికే వదలిపెట్టి, నిష్కాముఁడై కేవల ధర్మపాలనార్థమును దేశక్షేమార్థమును బరరాజులతో పోరాడి విజయము నొంది, సర్వజనరక్షణమును స్వమతపోషణమును గావించి యసమానదేశాభిమానియు మహావీరుఁడు నను శాశ్వతయశస్సు సంపాదించుకొనెను. ఈ మహనీయుఁడు 1608–వ సంవత్సరమున ఏప్రిల్ 5-వ తేదీని రమారమి 53 యేండ్లవయస్సున స్వర్గస్థుఁ డయ్యెను.

———



12. పుష్పములు.

వృక్షమునకు కాండమును, వేళ్లు, ఆకులును ముఖ్యభాగములని యిదివరకుఁ జెప్పియున్నాము. వృక్షమునకు వీనియుపయోగ మది జీవించియున్నంతవఱకే. పుట్టినది చావక మానదు; కనుక, ఎప్పుడో యొకప్పుడు ప్రతివృక్షము చావవలసియున్నది. తరువాత నాయాజాతివృక్షములు తిరుగఁ బుట్టి పెరుఁగకయున్నయెడల వృక్షజాతి లేకపోవుట తటస్థించును. అట్టి లోటు లేకుండ భగవంతుఁడు పెక్కుచెట్లకు గింజెలను ప్రసాదించియున్నాఁడు. ఈగింజె లంకురించి మఱలఁ జెట్లగును. ఇట్టి గింజెలకు మూలములైన పుష్పములను గుఱించి మీ రిప్పుడు నేర్చుకొనఁబోవుచున్నారు.

సాధారణముగాఁ బుష్పములో నాలుగుభాగము లున్నవి. మొదటిది వృంతచక్రము. వృంతమనఁగా తొడిమ. చక్రమనఁ గుండ్రనిభాగము. లేఁత మొగ్గగా నున్నప్పు డీవృంత

చక్రమే పుష్పమును గాపాడును; కనుక వృంతదళములను రక్షకదళము లనికూడఁ జెప్పవచ్చును. ఇవి సాధారణముగా ఆకులవలె. బచ్చగానుండును. దళము లంటుకొని యొకటిగా నుండవచ్చును. వేఱువేఱుగా ఉండవచ్చును.

రెండవది వృంత చక్రములోనుండు పుష్పదళచక్రము. కొన్నిటిలో దళములు కలిసికొనిపోవును. కొన్నిటిలో విడి విడిగా నుండును. ఈదళములు నానావర్ణములుగలిగి, తుమ్మెదలు, తేనెటీఁగలు మొదలగు పురుగులను పుష్పముల యొద్దకు ఆకర్షించును గాన వానిని ఆకర్షణపత్రము లని చెప్పుదురు. బొమ్మయందు ఉమ్మెత్తపువ్వులోన భాగము లన్నియు స్పష్టముగాఁ జూడవచ్చును.

పుష్పదళసమితి లోపలఁ బైని జీలకఱ్ఱ సాయాలవలె సన్నని తిత్తులుగల కాఁడ లుండును. వీనిని కేసరము లని, కింజల్కము లని యందురు. వికసించిన పుష్పములలో ఈతిత్తుల నంటుకొని మెత్తని పరాగ ముండును. దీనినే పుష్పరజ స్సని చెప్పుదురు. పుష్పరజస్సనఁగా పుప్పొడి. పుష్పము వికసింపక పూర్వ, మీపుప్పొడి, పైఁజెప్పిన సంచులలోపల నుండును. వికసింపఁగానే యీవలికి వచ్చును. బీజోత్పత్తికీపుప్పొడి ముఖ్యము. కనుక కింజల్కములయొక్క ముఖ్యప్రయోజనము బీజోత్పత్తికిఁ గారణమైన పుష్పపరాగము నిచ్చుటయే.

కింజల్కపుంజ మధ్యమునఁ బన్నీటిబుడ్డివంటి యొక దిమ్మె యుండును. దీనినే కర్ణిక యనియు, దుద్దనియుఁ జెప్పుదురు. ఇది పుష్పముయొక్క నాల్గవభాగము. పన్నీటిబుడ్డికివలెనే దీని కడుగున నొక బుడ్డియు, నడుమనొకగొట్టమును, బైని నొక

మూతియు నుండును. ఇందలి పుష్పాదిజాతినప్పుడుగాని,యితరమైన పుష్పరజ స్సిందులోఁ బడినప్పుడుగాని, యది మూతిలో నుండి నాళద్వారమునఁ గ్రింది గర్భాశయమువంటి బుడ్డిలోఁ బ్రవేశించును.

వృక్ష సంతాన వృద్ధికి ముఖ్యాధారము లగు నిట్టిపువ్వులను పశువులు మేయకుండఁగను, పురుగులు పాడుచేయకుండఁగను భగవంతుఁడు చక్కని యేర్పాటులు చేసినాఁడు. మొగలి గులాబివంటి చెట్లకు ముండ్లు పెట్టినాఁడు. అరఁటివంటి చెట్లకుఁ బువ్వులమీఁద దళసరి దొప్పలు నిర్మించినాఁడు.

---

13. సూర్యాస్తమయము.

గీ. పగటితటి భుక్తికై పాటుపడినపిదప
నలసి వేసంగి నొక్కసాయంబునందు.
జెట్టు లున్నట్టియొక పెద్దచెఱువుగట్టు
పైని నొకచోటఁ జేతికిలఁబడితి నేను. 1

గీ. భానుబింబము లే; దైనఁబడమటిదెస
యంత, దవ్వుల నంటుకొన్నట్టు పెక్కు
చెట్లసందులనుండి విచిత్ర విపుల
కమ్రమరక్తిమ యొక్కటి కానిపించె. 2

క. ఇట్టులె యొకసన్మార్గుఁడు
గిట్టి చనినపిదపఁ గూడఁ గెరలి యతనిపై
నట్టియకలంకకృతు లిలు,
గట్టుక యిల నుండుఁ బరసుఖములకు ననువై. 3

గీ. ప్రాలెఁ దేజస్వియును లోకబాంధవుఁ డని
ప్రాకృతి మొగంబు చిన్నవోవంగ; నీకు
జిలుఁగుఁజెంగావి ధరియించికులుకుచుంట
తగదు తగదమ్మ పశ్చిమదిగ్గగనకాంత ! 4

క. బంగరు మలాము చేసిన,
భంగిని గాన్పించెఁ బెక్కుపట్టులఁ జెట్టుల్,
రంగులు గుల్కు తరంగపు,
సింగారముతోడ నొప్పెఁ జెఱువుజలంబుల్. 5

ఆ. చాలఁ బగటఁబడ్డ శ్రమమంతయును బోయెఁ,
గనులపండువయ్యె, క్షణముగూడ
స్థిరము గాక. యేఁచుచిత్తంబులో నొక్క
సౌఖ్యజనక మైన శాంతి యొదవె. 6

ఆ. ఇట్టిచిత్రవేళ సృష్టికర్తకు మ్రొక్క
వచ్చి విప్రవరులు సొచ్చి చెఱువు,
నర్ఘ్య మొసఁగి రంత నావేదపేటి. కా
యన యొసంగినట్టి యంబువుల నె. 7

గీ. వేఁటకొన్నది యొక విప్రపతి కాదు
బారులుగ వచ్చి తరువులపైని వ్రాలి
కావు ! కావు ! మటంచుఁ బల్గాకిమూఁక
లును జగద్రక్షకునకుఁ బ్రార్థనలు సల్పె. 8

14. పూఁటకూటియిల్లు.

కొండవీటిసీమబ్రాహ్మణుఁ డొకడు దక్షిణదేశయాత్రకుఁ బోయెను. ఇతఁడు మృష్టాన్నప్రియుఁడు. ఘృతపానసమర్థుఁడు.

అన్నసత్రమని పెద్దయక్షరములతో గోడపై వ్రాసియున్న యింటికీతఁ డన్నార్థియై పోయెను. అన్నము పెట్టుదురాయని సత్రాధికారి నడిగెను. పూటకు కాలురూపాయ యిచ్చిన వారికని యాతఁడు బదులు చెప్పెను. అన్నసత్రమని పేరేమి? ఆ అరరూపాయ దినమున కపరాధమేమని లోన గొణఁగు కొనుచు క్షుధాతురుఁడై యుండుటచేత నచ్చట భుజించుట కంగీకరించి స్నానముచేసి పట్టుబట్ట గట్టుకొనెను; ఒడలి పై కాస్త్రాలతో, వత్తి లోపిలతో, కాలికార్పాసవచము లతో, ముద్దముద్ద కింగ్లీషుమాటలతో, భుజించుచున్న యచ్చటి విద్యార్థులు పీతాంబరధారిఁ బోలు నీ యుత్తరదేశవాస్తవ్యుని గాంచి యనాగరికుని స్వక్షేత్రము పల్లెటూరికిశు వనియు నింగ్లీషు భాషతో నేమియు నెఱుఁగఁడనుకొని నవ్వుకొనిరి. ఈతఁ డానారకాలబంతి భుజించుట కంగీకరింపక దూరముగ నీము నునుపజేకు సెన్నొక్రీపీడను గూర్చుండెను వంటపూటకొచ్చినవాలాలా వతారి మామిడి పిండికి వడ్డించెను. ఒక విందుకొచ్చు వచ్చి గరిఁ టెతో నేయి వడ్డించెను.

అంతట నీ బ్రాహ్మణుఁడు లబలబ లాడుచు ఎడమ చేతితో నెత్తి బాదుకొనుచు ఏదియో పడినది! ఏదియో పడినదని యిల్లెగిరిపోవునట్లు కేకలు పెట్టెను. పై నుండి ఏమి పడినదో యాతని కాలో వేళ్లో పక్షివాతనుచేఁ బడినదో యని సత్రములోని జనసంఘమంతయు తహతహలాడిపోయెను, ఏమది! ఏమది! యని యేఁబదివిద్యార్థు లొక్కసారి కేకలు వేసిరి. ఏదో పడినది! ఏదో పడిన ! దని యాతండు మఱింత కేకలు వేసెను. పంక్తికి దూరముగఁ గూర్చుండినాఁడు; క్రీనీడను

గూర్చుండుటచే బాగుగాఁ గానిపింప కున్నాఁడు; కుడిచేయి ముందునకుఁ జాచి యెడమచేతితోఁ గుడిచేతి మణిబంధమును గట్టిగ బట్టుకొని గావు కేకలు వేయుచున్నాఁడు.

ఈ గడబడఁ జూచి భుజించుచున్న విద్యార్థులు పులుసులోనిమునఁగ కాఁడముక్కల చేతులతోఁ గొందఱును, పెరుఁగు మూఁతులతోఁ గొందఱును, గొంతవిడి పోవుచున్న గూడకట్టులతోఁ గొందఱును, తొందరతో వచ్చి యాతనిచుట్టు మూఁగి "ఏమి పడినదయ్యా"? అని యడిగిరి. ఏదో పడ్డదండి" అని యాతఁడు విలవిల పోవఁ జొచ్చెను. చాఁపిన కుడిచేతిని జాఁపి నట్లే యుంచినాఁడు. ఎడమచేతితోఁ గొడిచేతిని బట్టినపట్టు పట్టినట్లే యుంచినాఁడు. ఏడ్చిన యేడ్పు లట్లె యున్నవి. పైనుండి తేలో పులికో చేయో పడి యఱచేతిలోఁ గుట్టినదని విద్యార్థులు నిశ్చయపఱచుకొనిరి. దానిఁ జంపుటకై ఱోటిలోని రోఁకటి బండ నొకఁడు తీసెను. జోడుతో సులభముగాఁ గొట్టవచ్చునని జోడొకఁడు తీసెను.* "వృశ్చికకుట్టుచుక్కలు" నాయొద్ద నున్నవని యొకఁడింటికిఁ బరువెత్తెను. ఆయింటనున్న గోడదీపముఁ బట్టుకొని కొందఱాతనియొద్దకు నేలచూపులతో నక్కడ నొక్కఁడుగు, నిక్కడ నొక్కఁడుగు వేయుచు వచ్చి యాతని చేతిని బరీక్షించి "ఏదో పడినదంటివి. ఏదియు లేదే" యనిరి. నాయనలారా బాగుగాఁ జూడుఁడు" అని విద్యార్థులతో నాతఁడనెను. "అమ్మా! నీవు కూడఁజూడు" మని నేయివడ్డించిన యామెనుగూడఁ బిలిచెను. ఇదివఱకు నిశ్చేష్టురాలై యున్న యామె బాగుగాఁ జూచి "నాయనా యేమియు

* తప్పు తెలుఁగు.

లేదు" అనెను. "ఏమియులేదు. కావుననే యింత యేడ్చుచు న్నాను. నేయి, చేతిపై వైచిన నీవే యేమియు లే దనినప్పుడు తినవలసిన నిర్భాగ్యుఁడను నేనేమి కావలసినది?" అనిగట్టిగాఁ బలికెను. విద్యార్థు లందఱు పకపక లాడుచుఁ బోయిరి. నేతి వితంతువు నేయి సమృద్ధిగా వడ్డించెను. ఏవస్తువు తక్కువ వైచినయెడల నేమి యల్లరి జరుగునో యని వంటవాఁడు భయపడుచు వడ్డించెను.

---

15. ముసలిది-వైద్యుడు.

నేత్రరోగముచే బాధపడుచున్న యొక వృద్ధాంగన యొక వైద్యునిఁ బిలిపించి కొందఱు పెద్దమనుష్యులయెదుటఁ దనకుఁ గన్నులు కుదిరినయెడలఁ గొంతధనము వైద్యున కిత్తుననియుఁ గన్నులురానియెడల నేమియు నీయ ననియుఁ జెప్పెను. ఆషరతుల కొప్పుకొని వైద్యుఁడు చికిత్స ప్రారంభించెను. ఎటుపోయి ఎటువచ్చునో; ముందు జాగ్రత్తపడుట మంచి దనుకొని వైద్యుఁడు వచ్చి వైద్యము చేసి, కట్టుగట్టి, ప్రతిదినము నేదో యొక చిన్నసొత్తు నామె గృహమునుండి సంగ్రహించుకొని పోవుచుండెను. ఇట్లు చిరకాలము గడపి యామె యిల్లంతయు గుల్లచేసిన పిదప, దైవానుగ్రహమువలన నామెకుఁ గన్నులు కుదిరెను. ఇంట జరిగిన దంతయు నాయిల్లాలి కంటఁబడెను.

అంత వైద్యుఁ "డమ్మా నీకిఁక వైద్యమక్కఱలేదు. కన్నులు పూర్తిగా వచ్చినవి. నీవు చేసిన యేర్పాటు ప్రకారము నాకు రావలసిన ధనము వెంటనేయి" మ్మనియడిగెను. ఆమెయట్లు చేయదయ్యెను. పెక్కురోజులు వైద్యుఁడు చూచి, ప్రాణము

విసిగి, న్యాయదాయియొద్ద ఫిర్యాదుచేసెను. అంతట నా న్యాయాధికారి, యుభయులను బిలిపించి యడిగెను. వైద్యుఁడు తాఁ జెప్పవలసినదంతయుఁ జెప్పెను. "ఇదియంతయు నిజే మూ కాదా? నీవు చెప్పుకొనునదేమైనఁ గలదా?" యనివిచారణ కర్తముసలిదాని నడిగెను. దాసి కామె యిట్లు సవినయప్రత్యుత్తర మిచ్చె. "న్యాయమూర్తి! చిత్తగింపుఁడు, ఆయన చెప్పిన దంతయు వాస్తవమే, కాని నా కన్నులు కుదిరినవని మాత్రము నాకు నమ్మకము లేదు. ఈయన భేషజతంత్ర మారంభించుటకు మున్ను చేఁద, చేఁద్రాడు, గోలుగొలి, చెంబులు, పళ్లెములు పాత్రలు మొదలగు పెక్కు గృహోపకరణములు, మాయింట నేను జూచెడుదానను. అవియేవి నిప్పుడు గనఁబడుట లేదు. నాకు రోగము నిమ్మళించినదియు, లేనిదియు, నేనీయనకీయ వలసినదేమైన్న నున్నదియు లేనిదియు, దేవరవారి చిత్తమునకే విశదము కాఁగలదు! విచారణ కనావశ్యకము

ఈ మాటలు విని జరిగిన మోసమ్మాయియుఁ దెలిసికొని ప్రాజ్ఞుఁడైన యాప్రాడ్వివాకుఁడు 'ఆమె దీసికొని రావలసిన తగవు సిగ్గులేగ నీ వెట్లు తెచ్చితి" వని వైద్యుని జీవాట్లుపెట్టి పంపివేసెను.

గుడిలోనిలింగము మ్రింగువాఁడొకఁడుండెను, గుడియంతయు మ్రింగువాఁడు మఱియొకఁడుండును. చెఱపకురా, చెడెదవు.

---

16. రాసులు.

ఆకాశమునందు సూర్యచంద్ర గతులను జూపునక్షత్ర పథమును మనపెద్దలు 27 భాగములుగాఁ జేసినారని యితః

పూర్వము వ్రాసియుంటిమి. ఈనక్షత్రమార్గమునే పండ్రెండు భాగములుగాఁ జేసి యొక్కొక్క భాగమందలి నక్షత్రముల యాకారమునుబట్టి యొక్కొక్క పేరు పెట్టియున్నారు. మేషము వృషభము మొదలగునక్షత్రసముదాయములనే రాసులందురు. గొఱ్ఱెవలెఁ గనఁబడు నక్షత్రరాశి మేషము. ఎద్దువలె నుండు



నది వృషభము. ఇట్లే సింహమువలె నుండునది సింహము. మీనమువలె నుండునది మీనము. పై బొమ్మను, చివరనుండు ఈపాఠముయొక్క అనుబంధమును జూచుకొనుఁడు.

భూమి సూర్యు నొక సంవత్సరములో చుట్టివచ్చునుగాన, సూర్యుడుసంవత్సరములో ఈపండ్రెండు రాసులను దిరిగివచ్చుచున్నట్లగపడును. ఒక్కొక్కరాశియందొక్కొక్క నెలయుండును. ఏరాశియందు, సూర్యుడుండిన, ఆరాశిపేరు, సౌరమానమునుబట్టి ఆనెలకు వచ్చును. సూర్యుడు మేషమందుండిననెలకు మేషమాస మనియు, ధనుస్సునందుండిన నెలకు ధనుర్మాసమనియు, మకరమందుండిననెలకు మకరమాసమనియుఁ బేర్లు పెట్టినారు. చాంద్రమానమునుబట్టి మాసములకుఁ జైత్రాది నామములు వచ్చినవి. దాదాపుగా మేషమాసము వైశాఖమాసమునకు సంబంధించి యుండును. ఇట్లే మిగిలిన పదిమాసములును ఉభయమాసములను బట్టి సరిపుచ్చుకొనవలయును.

సంక్రాంతి యన్నను సంక్రమణమన్నను లెస్సగా నాక్రమించుట యని యర్థము. అనఁగా సూర్యుఁడొకరాశి విడిచి తరువాతి రాశి నాక్రమించు నన్నమాట. సూర్యుడు మీనమును విడిచి మేషములోనికి జొరఁబడురోజున మేషసంక్రమణ మందురు. మిథునమును విడిచి కర్కటకమునఁ బ్రవేశించు రోజునఁ గర్కటక సంక్రాంతి యందురు. ఇది జూలై నెలలో బదునేనవ తేదీ ప్రాంతమున వచ్చును. ధనుస్సును విడిచి మకరములోఁ బ్రవేశించు దినమున మకరసంక్రాంతి యని చెప్పుదురు. ఇది జాన్యుఅరి పండ్రెడవ తేదీప్రాంతమం దగును.

ఇరువదియేడు నక్షత్రసమూహములు గల మార్గమును బండ్రెండురాసులు గల మార్గముగాఁ జేసినారని చెప్పితిమిగదా! అనఁగా తొమ్మిదినక్షత్రగణములను నాలుగురాసులుగాఁ జేసి

నారన్నమాట. కనుక నొక్కొక్క రాశియందు రెండుంబాతిక నక్షత్రగణము లుండును. అశ్విని భరణి నక్షత్రములును గృత్తికలో నాల్గవవంతును గలిసి మేషరాశియగును. కృత్తికలో మిగిలిన మూఁడుపాదములును రోహిణియు మృగశిరలో రెండు పాదములును గలిసివృషభమగును. ఇట్లే తక్కిన రాసులలోని నక్షత్రములనుపై బొమ్మసాహాయ్యమునఁ దెలిసికొనవలయును. సూర్యుఁ డొక్కొక్కరాశియందొక్కొక్క నెలయుండును గదా! కనుక నొక్కొక్క నక్షత్రమందు దాదాపు పదుమూఁడు రోజు లుండును.

సూర్యుఁ డేనక్షత్రమందున్న నానక్షత్రము పేరు కార్తెయగును. వేసఁగిలో సూర్యుఁడు కృత్తికయందును రోహిణియందును ఉన్నప్పుడు కృత్తిక కార్తెయనియు, రోహిణికార్తెయనియు నందురు. కృత్తికకార్తెనే కత్తెరయందురు. ఇట్లే మిగిలినయిరువదియైదు కార్తెలును గ్రహించుకొన వచ్చును. మృగశిర కార్తెలో వర్షములు కురిసి భూమి చల్లఁబడుటకుఁ బ్రారంభించును. దానిని తరువాత పదునొకండు కార్తెలలోను వర్షములు కొలఁదిగనో గొప్పగానో కురియుచునే యుండి విశాఖతో ఆఁగిపోవును. విశాఖాంతమందు మేఘములును ప్రసూత్యంతమందు యౌవనమును బోవు నని చెప్పు నొక చమత్కారశ్లోకము గలదు. తులామాసములో శీత మారంభించి మీనమాసమువఱకు నుండును.

భూమి సూర్యునిచుట్టు తిరిగివచ్చుటకు దాదాపుగా 365 రోజులు పట్టును. సౌరమానప్రకారము సంవత్సరమునకు రోజులు 365 పై చిల్లర.

ఒక నక్షత్రమునొద్ద నుండి తిరుగ నానక్షత్రము నొద్దకే చంద్రుఁడుఁ వచ్చుటకు సుమారు 27 రోజులు పట్టు నని వెను కటి వాచకపుస్తకములలోఁ జెదివియున్నారు. కాని పూర్ణిమ మొదలు పూర్ణి మవఱకు దాదాపుగా $29\frac{1}{2}$ రోజులు. ఏదియో యొక మాసము పుచ్చుకొందము. ఆశ్వయుజ పూర్ణిమనాఁడు చంద్రుఁ డశ్వినీనక్షత్రముతో నుండును. కార్తికపూర్ణిమనాఁడు కృత్తికానక్షత్రముతో నుండును. అనఁగా అశ్విని దాఁటిదాని తరువాతి నక్షత్రమును దాఁటి కృత్తికలోఁ బ్రవేశించినాఁడన్న మాట. చంద్రుఁ డొక్కొక్క నెలలో 27 నక్షత్రములను చుట్టి వచ్చుటయేకాక, పైఁగాసుమారు $2\frac{1}{2}$ నక్షత్రములు దాఁటును. కనుక నెలలో 29 రోజు లుండును.

పై దానివలనఁ చాంద్రమానముప్రకారము సంవత్సరము నకు రమారమి 354 రోజులు. సౌరమానప్రకారము రమా రమి 365 రోజులు గదా! ఈ రెంటికిని సంవత్సరమున కుండు దరిదాపు 11 రోజుల తేడా కూడఁదీసి రెండు మాసములను సమీకరించుటకై జ్యోతిషికులు మూఁడు సంవత్సరముల కొక సారి అధికమాసమును బెట్టినారు.

---

17. వేదవ్యాసుని జన్మము.

యమున యను నదిగట్టున నొక బెస్తపల్లె కలదు. ఆపల్లె కొక యధికారి యుండెను. అతనిపేరు దాశరాజు. ఆపల్లె టూరిలోని జనులా యమునానదిలోని చేఁపలను బట్టి యమ్ముకొని జీవించుచుండెడి వారు. ఒకదినమున వారివలలో నొక పెద్దచేఁప పడెను. ఈజాలరులా చేఁపనుజూచి మిగుల

నాశ్చర్యమొంది దానిని భేదించిరి. గర్భమున దివ్యమంగళమూర్తులగు నిద్దఱు బిడ్డలుండిరి. వారిలో నొకబిడ్డమగబిడ్డ, ఒకబిడ్డ యాఁడుబిడ్డ. "మత్స్యగర్భములోనేమి? మనుజశిశువులుండుట యేమి?" అనివారు మిక్కిలి వెఱఁగొంది యాపిల్లలనుదమపల్లె కధికారియగు దాశరాజున కర్పించిరి. కుమారుఁడస్త్రాది విద్యలునేర్చి పెద్దవాఁడై బలపౌరుషములు గలవాఁడై మత్స్యదేశమున కధికారి యయ్యెను.

కొమరితపేరు సత్యవతి. ఈమెయొడలు చేఁపవాసన గొట్టుటచే నీమెకు మత్స్యగంధి యనికూడఁ బేరు. తండ్రిపంపున నీమె యమునానదిమీఁదఁబడవనడపుచుండెను. ఇట్లుండఁగా నొకదినమున మహాతపశ్శాలియుఁ బరమశాంతుఁడునగు పరాశరమహామునీంద్రుఁడు తీర్థాటనముసేయుచు యమునానదిదాఁటవచ్చెను. పడవనడుపు పడుచుఁబై దలిఁగాంచి, పరాశరుఁడు జ్ఞానవంతుఁడయ్యును, దృఢమనస్కుఁడయ్యును, బూర్ణయౌవనయుక్తుఁడగుటచేత నామె కధీనుఁడయ్యెను. ఒడలికిఁ జేఁపకంపు పోయి సువాసన గలుగునట్లాతఁ డామెకు వరమిచ్చెను. అందుచే నామెకుఁ దరువాత యోజనగంధి యను పేరువచ్చెను. యోజనగంధియనఁగా యోజనము వఱకుఁ బరిమళించు శరీరముగలది. ఆమహామునీంద్రుని యనుగ్రహమున నామె కొక్క కుమారుఁడుపుట్టెను. అతఁడే వేదవ్యాసుఁడు, పుట్టినవెంటనె యాతఁడు తల్లిదండ్రులకు నమస్కరించి "తలఁచినపుడు నేను వచ్చెద!"నని తల్లికిఁ జెప్పి యామె సెలవుతీసికొని తపోవనమునకుఁ బోయెను.

తరువాత సత్యవతి కురురాజ్యమునకుఁ బ్రభుఁడగు శంతనుని బెండ్లాడెను. ఆమెకువానివలన చిత్రాంగదుఁడు విచిత్రవీర్యుఁడు

అనునిద్దఱుకొడుకులుపుట్టిరి. చిత్రాంగదుఁడుపడుచుఁదనముననే మరణించుటచేత విచిత్రవీర్యుఁడు రాజయ్యెను. ఈతనికి అంబిక యని అంబాలికయని యిద్దఱు భార్యలుండిరి. విశేషవిషయలంపట్టుఁడై అపుత్త్రకుఁడై, యితఁడుకూడమరణించెను. అంతసత్యవతి రాజవంశము సంతానశూన్యమగుటకు మిగుల దుఃఖించి తనకుమారుఁడగు వ్యాసమహర్షిని దలఁచుకొనెను. ఆతఁడు తల్లికొసఁగినవరము ననుసరించి యామెకుఁ బ్రత్యక్ష మయ్యెను. తల్లిచేఁ బ్రేరితుఁడై తనతపోమాహాత్మ్యమున నంబికాంబాలికలయందు భారతవంశమును నిలువఁబెట్టెను. అంబికకుఁబుట్టినవాఁడు ధృతరాష్ట్రుఁడు. ఈతఁడు జాత్యంధుఁడు. అంబాలికకుఁ బుట్టినవాఁడు పాండురాజు. వెల్లఁబాఱి యుండుటచే నీతని కీపేరువచ్చెను. వ్యాసుఁడే కురుపాండవవీరుల కాదిపురుషుఁడని చెప్పవచ్చును. కౌరవయుద్ధగాథగల భారతమును రచించిన మహానుభావుఁడు వ్యాసుఁడే. ఇతఁడు వేదవిహితములగు నన్నిధర్మములను సులభరీతిని జనులకు బోధపడునట్లు భారతమం దిమిడ్చి రచియించెను. అందుచే భారతమునకుఁ బంచమవేద మని పేరువచ్చెను. అదికాక వ్యాసమహర్షి పదునెన్మిది పురాణములు వ్రాసె నని చెప్పుదురు. వేదములను విభాగించినవాఁడును బ్రహ్మసూత్రములను వ్రాసినవాఁడును వేదవ్యాసుఁడే. ఆయన రచియించిన గ్రంథము లిన్నియన్ని కావు. ఏజాతిలోను ఏదేశములోను ఏకాలములోను ఏమహానుభావుఁడును, వ్యాసుఁడు వ్రాసినన్ని గ్రంథములు వ్రాసియుండ లేదు. ఆయన భగవదవతార మనికూడఁ జెప్పుదురు.

18. ఉప్పువర్తకుడు, అతనిగాడిద.

ఉప్పు వ్యాపారముచేసికొని జీవించునొకఁడుఉప్పుకొనుటకై తనగాడిదను సముద్రతీరమునకుఁ దోలుకొనిపోయి కావలసిన సరకుఁ గొని సంచులలోఁ బోసి దానిపై వేసి కట్టెను. ఇంటికిఁ బోవు దారిలో అడ్డుగానొక కాలువ యుండెను. కాలువలో దిగి పోవుచుండఁగా కాలు జాఱుటవలన గాడిద నీళ్లలోఁబడెను. పడి మఱల లేచునప్పటికి నీటిలో ఉప్పుకరఁగిపోవుటవలన, వీఁపుమీఁది బరువెంతో తగ్గిపోయెను.

అది గాంచి వర్తకుఁడు విక్రయ స్థానమునకుఁ దిరుగఁబోయి మునుపటికంటె నెక్కుడు సరకుఁ గొని గాడిదమీఁద వైచికొని

వచ్చుచుండెను. సుఖముమరగిన సుకుమారగార్దభము పూర్వ మువలెఁ బ్రమాదముచేఁ గాక యిప్పుడు బుద్ధి పూర్వకముగా నీళ్లలో మునిఁగి యుప్పంతయుఁ బోయినతరువాతఁ దేలికగా లేచి కృతకృత్యతామహానందముతో గట్టిగా నోండ్రించెను.

ఇదంతయుఁ దెలిసికొని వర్తకుఁడు గాడిదపొగరడఁచుటకై దానిని దిరుగ సముద్రతీరమునకుఁ గొనిపోయి యీ మాటు లవణమునకు మాఱు లఘువుగానుండు 'స్పంజి' సరకును గొని పైనివేసి కట్టెను. గాడిద సంతోషముతోఁ దిరిగి కాలువలో నికి వచ్చి యెప్పటియట్ల దానిలో మునిఁగి తేలికగా లేవవలెనని లేచెను.

కాని పాపము! నీళ్లుపీల్చుకొనియుబుకుట 'స్పంజి'ధర్మము గనుక, సరకంతయు నీటితో మిక్కిలి బరువెక్కుటచే గాడిద నడుము విఱుగు నవస్థకు వచ్చెను.

ప్రపంచములోఁ దఱచుగా నెవరిమోసము వారినే చెఱు చును.

19. విషూచి.

మనము తినుఆహారమును, త్రాగునీరును, పీల్చుగాలియును అపరిశుద్ధములై యున్నయెడల ఆరోగ్యము చెడునని మీరిది వఱకే చదివియున్నారు. ఇంతేకాక, అజీర్ణము, జ్వరము, గ్రహణి అతిసారము, విషూచి మొదలగు వ్యాధులకు మూలములగు జంతువృక్ష సంబంధమైన పదార్థములు మలినజలమందుండి వచ్చుననియును అట్టినీటిని శుద్ధిపఱుపక త్రాగఁగూడదనియును కూడఁ జదివియున్నారు. అపరిశుద్ధజలము త్రాగుటవలన

గలిగెడు వ్యాధులలో మిక్కిలి భయంకరమైనదియు, ఏఁటేఁటను అనేకులఁ జంపి తీసికొని పోవునదియును అగు విషూచిని గుఱించి మీరిప్పుడు నేర్చుకొనఁబోవుచున్నారు. దీనికే కలరా యనియును, మరిడి జాడ్యమనియు పేళ్లు గలవు.

ఈవ్యాధియొక్క ఆరంభదశయందే కొందఱకు దీనియుగ్ర లక్షణములు గనఁబడును. కొందఱకట్లుగాక యొకటి రెండు రోజులవఱకు, నీరసత, తలతిరుగుట, కడుపునొప్పి, సామాన్యాజీర్ణ విరేచనములు మొదలగు అనారోగ్య లక్షణములతో మెల్లఁగా పొడచూపును.

రెండవ దశయందు భయంకరమగు విరేచనములు పుట్టును. రంగుమాఱి విరేచనములు పలుచఁగా గంజినీళ్లవలె నుండును. చిమ్మిన గొట్టముతో చిమ్మినట్లగును. గుబ్బుగుబ్బుమనియు గుడగుడమనియు ప్రేగులార్చును. కడుపు బిగియఁ బట్టుటగాని, తెరలు తెరలుగా వచ్చు నులినొప్పిగాని సామాన్యముగా నుండదు. విరేచనములు ప్రారంభించినతోడనే కాళ్లు చేతులు చేలువలు గ్రమ్మును. ఉమ్మి చిక్కఁబడును. కాళ్లు పీఁకుకొని పోవును. పిపాసము పుట్టును. విరేచనము లారంభించిన యొకటిరెండు గంటలకు వమనములు ప్రారంభించును. వాని రంగుగూడ విరేచనముల రంగే. మొదట జీర్ణముగాని పదార్థములు వమనమై పోవును. క్రమముగా శరీరము నందలిధాతు రసములు వాంతి విరేచనములద్వారమున బయటికిఁ బోవును. కనుక నే రోగిక్రమముగా నీరసించును, తరుముకొని వచ్చినట్లు వాంతులు తెఱపి లేకుండనగును. వమనములకుముందు కడుపు త్రిప్పుండదు. వమనము లగునప్పుడంత యాయాసమునుండదు.

క్రమముగా రోగికి బలము తగ్గును. నీరసత హెచ్చును. చివరకు అలసటఁ జెంది రోగి స్మృతితప్పి పడిపోవును. మొగము ముడుతలు పడును. కన్నులు గుంటలుపడును. శరీరము కాంతివిహీనమౌను, గొంతుక బొంగుపోయి క్రమముగా హీనస్వరములోనికి దిగును. మూత్రము హరించును. నాడి సన్నగిల్లును. శరీరమందలి యుష్ణముతగ్గును. మందులు పని చేయక పోయినచో చివరకు రోగి మృతినొందును.

అట్లుగాక యవి పని చేసినయెడల వాంతులును విరేచనములును తగ్గి, శరీరమందు మఱల నుష్ణముపుట్టును. నాడితిరుగ స్ఫుటముగా ఆడును. క్రమముగా మూత్రమగును. కొన్నాళ్లకు రోగి తిరుగ ఆరోగ్యవంతుఁడగును.

విషూచి యంటురోగము గాన, అది యెట్లు వ్యాప్తమగుచున్నదో తెలిసికొనిన పక్షమున దానికి ప్రతిక్రియలు చేసికొనవచ్చును. విషూచివ్యాధిని గలిగించునది యొక విధమైన సూక్ష్మజీవి. ఇది అంగుళము పొడుగును, అందులో ఆఱవ వంతులావును గలిగి కామా (') వలెనుండును. ఇంత చిన్నది. గనుకనే యిది కంటికగడదు కాని దీనిని సూక్ష్మదర్శినితో జూడఁగలము. దీనిని పరిశుద్ధమగు నీటిలో నుంచినయెడల ఆహార మందులో దొరకనందున ఇదిచచ్చును. అపరిశుద్ధజలమందుంచినయెడల కావలసినంత తిండి దీని కానీటిలో దొరకును; కాన, ఒకటిరెండై, రెండునాలుగై, నాలు గెనిమిదై, యిట్లు కొలఁదికాలములో లక్షోపలక్షలుగా ఇది పెరిగి నీటియందంతటను వ్యాపించును. ఇట్లిరువదినాలుగుగంటలలో ఒక్క విషూచిజీవినుండి యొకకోటి యఱువదిలక్షల పురుగులు పుట్టునఁట.

ఇట్టి జీవులలో కొన్ని మనుష్యుని శరీరమందు ప్రవేశించిన వనుకొనుము. అప్పుడు వ్యాధి యంకురించిన రెండుమూఁడు రోజులలో ఎన్ని సూక్ష్మజీవు లుద్భవించునో యోజించినపక్ష మఁన కొలఁదికాలములోనే రోగి యేలమృతినొందుచున్నాఁడో తెలిసికొనఁగలవు. లోనఁ బ్రవేశించి విరేచనములను వమనము లను గలిగించునవి సూక్ష్మజీవులే కనుక, అట్టిజీవులు శరీర మందుఁ బ్రవేశింప వీలులేకుండఁ జేయవలెను. ఒకవేళఁ బ్రవే శించిన పక్షమున ప్రాణమునకు హాని కలుగఁజేయకుండ వానినినశింపఁజేయు మార్గములు వెదకవలసి యున్నది.

విషూచి సాధారణముగా క్రొత్తనీటి రోజులలో వ్యాపిం చును. ఈరోజులలో బురదనీటియందు జంతువృక్షసంబంధ మైన దుష్టపదార్థములు కొట్టుకొనిపోవును గాన, అనీటిలో విషూచీజీవి సంతానాభివృద్ధి నొందున ట్లితరకాలములందలి నిర్మలోదకములందు వృద్ధినొందఁ జాలదు. నీటిలో విషూచీ జీవులనుంచి యానీటిని మఱిఁగించినచో అపురుగు లాఁవేడికిఁ జచ్చును. కనుక మనము త్రాగునీటిని ఇందుగువిఱిచి, వడఁ బోసి మఱిఁగించి, చల్లార్చి యుపయోగించినచో బాధ యేమియు నుండదు.

మఱుగుడు కాలువలనీటియందును, మఱుగుడుగుంటలనీటి యందును విషూచిజీవు లెన్నో పెరుఁగుచుండును. ఈఁగలును దోమలును ఆనీటిమీఁద వ్రాలి తమ శరీరముల కాపురుగుల నంటించుకొని, యిండ్లలోనిభోజనపదార్థముల మీఁదను అంగ ళ్లలోని మిఠాయి మొదలగు వస్తువులమీఁదను వ్రాలివిషూచిని వ్యాపింపఁజేయును. చెమ్మకాలములోనే యీఁగల యుత్పత్తి

విశేషము. కనుక విషూచి గ్రామమందు వ్యాపించియున్నప్పుడట్టిపదార్థములను అంగడినుండి కొనఁగూడదు. చల్లారినభోజనపదార్థములను దినుట మానవలెను. పాలు పెరుఁగు మజ్జిగలు అతిజాగ్రత్తతోఁ గాపాడవలెను.

ఆరోగ్యవంతునిశరీరమున విషూచీ జీవులు ప్రవేశించినను వాని నేమియుఁ జేయలేవు. మనజఠరమునందు స్రవించు జఠరరసమునకు ఈసూక్ష్మజీవులఁ జంపెడుసామర్థ్యము కలదు. ఆరోగ్యవంతునకు జఠరాగ్ని మెండు. కనుక మనశరీరమును ఆరోగ్యముగా నుంచుకొనవలెను. బీదలు, పాపము! మంచియాహారమును సంపాదించుకొనలేక యనారోగ్యకర మగు పదార్థములను తిందురు. అందువలననే మాలపల్లెలందును, ఈంద్రగూడెము లందును, సాలెపేఁటలందును విషూచి త్వరగా వ్యాపించును. భయము, అకాలభోజనము, అమితాశనము, నిద్రలేమియు అనారోగ్యమును కలిగించును. నిద్రలేమివలనఁ కలిగినయజీర్ణము విషూచికి పుట్టినిల్లు. కనుక, ఊరిలో విషూచి రోగ మున్నకాలములో రాత్రులందు నాటకములఁ జూడఁబోరాదు. ఉత్సవాదు లీరోజులలో కట్టిపెట్టవలెను.

ఎప్పుడును మంచిగాలి పీల్చుచుండవలెను. ఇండ్లలో గంధకము పొగవేయించిన యెడల గాలిలోని పురుగులు చచ్చును.

ఇట్లు జాగ్రత్తపడినచో విషూచివ్యాపింపక బయలువెడలిన కొలఁదికాలములోనే యడుగంటును. విషూచి వచ్చినప్పుడు రోగము దాఁచిపెట్టక వెంటనే వైద్యునితోఁ జెప్పవలెను. అతఁడు మంచి మందు లిచ్చి రోగము నివారింపఁ జేయును, ఆరోగిని ఇంటిలో నుంపక వైద్యశాలకుఁ గొనిపోవలెను. అతని

కుపచారముచేయువారు తప్ప, ఇతరు లాతనిని దాఁకరాదు. అతని సంరక్షణముకొఱ కొకరి నిద్దఱను నియమింపవలెను. రోగిగది ప్రత్యేకముగా నుండవలెను. ఆరోగినందఱును జూచుచుఁ బోవుచునుండరాదు. వాని విరేచనములును వాంతులును చుట్టుపట్లనుండు నూతులలోఁగాని చెఱువులలోఁగాని కలియకుండ గోతులలోఁ బోసి అంపపుపొట్టుతో అంటింపవలెను. రోగము పోయినవెంటనే మందునీళ్లతో రోగిని కడుగవలెను. రోగివిడిచినగది కూడ మందునీళ్లతో కడుగవలెను. అతఁడు భుజింపఁగా మిగిలిన యాహారపదార్థము లితరులు భుజింపరాదు. ఒకవేళ రోగిమరణించినయెడల మందునీటఁదడిపినదుప్పటికప్పి సాధ్యమైనంత త్వరగా శవమును దహనమును చేయింపవలెను.

---

20. సుందరి.

ప్రథమాంకము

ప్రవేశము-సోమశర్మ-సుందరి.

సుందరి.—నాథా! మీరట్లు విచారగ్రస్తులైన ట్లుంటిరేల? ఇప్పుడు వచ్చిన టెలిగ్రాములో మఱేమియు తొందర వార్తలేవియు లేవు గద?

సోమ.—సుందరీ! నాయన్నగారు రవసానదశలో నున్నట్లు తంతివార్త వచ్చినది.

సుందరి.—అయ్యయ్యో! పాపము! ఎట్లుండునో! జబ్బుగా నున్నట్లయినను వినియుండలేదే. ఇప్పుడు టెలిగ్రాములో జబ్బేమని వ్రాసినారు?

సోమ.—జెబ్బుసంగతియే లేదు. ఇదిగో టెలిగ్రాము నీవు కూడఁ జూడుము.

సుందరి.—"Your brother dangerously ill, start immediately" (మీయన్నకుఁ బ్రాణముమీఁదికి వచ్చినది. వెంటనే బయలుదేఱుము.) అని యున్నది. నాథా! క్రింద చేవ్రా లెవరిది?

సోమ.—అది యతనిభార్య సోదరునిదిలే. కాని, సుందరీ! నే నిప్పుడే పోవలయును. మెయిలు 6 గంటలకు వచ్చును. ఇప్పుడు 5—50 అయినది. భోజనమున కవకాశము లేదు. చేతిసంచి తీసికొని పోయెదను.

సుందరి.—మీరు మీగ్రామము చేరినవెంటనే క్షేమవార్త టెలిగ్రా మిచ్చెదరు కాదా?

సోమ.—ఆయన కొంచెము స్తిమితముగా నున్న యెడల నేను రేపుసాయంకాలమే తిరుగ బయలుదేఱి వచ్చెదను. లేదేని, టెలిగ్రా మిచ్చెదను.

సుందరి.—ఈరోజున బుధవారము కాదా?

సోమ.—అవును. ఈరాత్రికే యక్కడకుఁ జేరుదును. రేపు సాయంకాలమందుఁ దిరుగ బయలుదేఱి రేపు రాత్రికే యిక్కడకు రావలెను.

సుందరి.—అటులైన నాలస్యమేల? లెండు.

సోమ.—నీవొక్కతెవు నింటిలో నుండఁగలవా? మీ పిన తల్లిగారి యింటిలోఁ బండుకొందువా?

సుందరి.—ఈ రాత్రి వారియింటికిఁ బోనేల? నవ్వుకరు వాఁడు సహాయుఁడుగా నుండునుగదా! భయమేమి? అయిన నెట్లు వీలుగానుండిన నట్లే చేయుదును.

సోమ.—సరే నేను బోవుదును.

సుందరి.—భోజనము లేకుండ వెళ్లుచున్నారు కదా!

సోమ.—దారిలో నేమైన భక్షించెదను. భద్రముగానుండుము పోవుచున్నాను.

[ఇద్దరు నిష్క్రమింతురు.]

ద్వితీయాంకము.

దొంగలగ్రామము.

ప్రవేశము-దుర్గాప్రసాదశాస్త్రి-ప్రదేశము-అరణ్యము.

దుర్గా.—బాలాత్రిపురసుందరీ! ఎవరువారు!

(సోమశర్మ ప్రవేశించును.)

సోమ.—అయ్యా! నేనొక బాటసారిని.

దుర్గా.—ఈయరణ్యమున కేల వచ్చితివి?

సోమ.—రైలుదారిలో ధూమశకటము పట్టాలనుండి జారి పోయినది. ఆబండిలో నేనుంటిని. మాయూరు తిరుగఁ బోవుచుంటిని. అనేకజనులు మరణించిరి. దైవేచ్ఛచే నేను బ్రతికితిని. అక్కడి ఘోరస్థితి చూడలేక యేమియుఁ దోఁచక యిటునడచివచ్చితిని. నేనుబయలుదేఱి దాదాపుగనొక జామయినది. ఇక్కడ దీప మగపడినది, శంకరభగవానులవలె మీరగపడినారు. నాపాపములు నాచింతలు నశించినవి.

దుర్గా.—కాని; యిప్పుడు మావలన నేమి కావలయును?

సోమ.— ఏమియు నక్కఱలేదు. ఈరాత్రి కీయింటిలోఁ బండు కొందును. తమ యనుజ్ఞ కావలయును. రైలు నడచు తోడనే పోవుదును.

దుర్గా.—మాతపస్సునకు విఘ్నముగ నుండునుగదా!

సోమ.—నే నట్లు ప్రవర్తింతునా? ఈ వసారలోఁ బండు కొందును.

దుర్గా.—సరే—నేను బోయెదను. నీవచ్చటఁ బండుకొనుము.

సోమ.—[పండుకొనుచు] ఆహా! ఈతఁ డెవ్వఁడో మహాను భావునివలె నున్నాఁడు.—పురవాసమును వదలి శాంతి కొఱకు వనవాసము చేయుచున్నాఁడు. మహాతపశ్శాలి. కనుబొమ్మల నడిమి కుంకమ రేఖనుబట్టి శక్తిపూజాతత్ప రుఁడనుకొందును. ప్రపంచమున నెందెందఱు మహాను భావులున్నారో! ఆహా! భగవానుఁడా! నీసృష్టి యనం తము కదా! నీయాజ్ఞ నిరంకుశముకదా! [ఆవులించు చున్నాఁడు] పరాత్పరా! రక్షింపుము. ఏదియో యలికిడి యగుచున్నది. ఎవరువారు?

(కనకమ్మ ప్రవేశించును.)

కన.—నిమ్మళముగ మాటలాడుము.

సోమ.—నీ వెవతెవు? నీపేరేమి?

కన.—నిమ్మళముగ మాటలాడుము. నా పేరు కనకమ్మ నేనొక బ్రాహ్మణిని. నన్నితఁడు—ఈ చండాలుఁడు—ఈదొంగలగురువు, ఈమిథ్యావేదాంతి, కొంతకాలముక్రిందట నిటకుఁ దెచ్చి నాఁడు. నన్ను సర్వవిధముల హింసించుచున్నాఁడు.

సోమ.—అయ్యయ్యో! అతఁ డట్టివాఁడా! నన్ను నీకేమిచేయు మనెదవు ?

కన.—నీవు నాకేమియుఁ జేయనక్కఱలేదు. నిన్నరాత్రి యీతఁ డెక్కడనుండియో దొంగలచే నొకయప్సరసవంటి కన్నెను హరింపఁజేసి యామె నీసాయంకాలమున కిక్కడకుఁ దెప్పించి యీ యింటిలోఁ దాఁచినాఁడు. ఆమెను రేపు శుక్రవార ముదయమునఁ జెఱువుగట్టున నున్న దుర్గాదేవికి బలియిచ్చునఁట. ఆమెను నీవు రక్షింపవలయును.

సోమ.—అయ్యయ్యో! ఎంతప్రమాదము సంభవించినది! కాని, నీవిక్కడకు వచ్చినట్లే యామె నిక్కడకుఁ దీసికొని రాలేవా ?

కన.—ఆమెను గదిలోఁ బెట్టి తాళమువేసి తాళముచెవి తన మొలలోఁ గట్టుకొనినాఁడు.

సోమ.—పోనీ! ఆతఁడెక్కడ నున్నాఁడు? అతనితో మఱెవ్వరైన నున్నారా ?

కన.—ఆతఁ డామె కెదురుగదిలోఁ గూర్చుండియున్నాఁడు. ఈ రాత్రి నిద్రపోఁడు. ఆతని గుమ్మము నొద్ద నిద్దఱు కాపుగా నున్నారు.

సోమ.—వారిద్దఱునుకూడ దొంగలేనా ?

కన.—కారు, వారాతనిభటులు. ఆ కాంతను దెచ్చిన దొంగ లెవ్వరు నిచ్చటలేరు. నీ వాతని నెదుర్కొనలేవు. నీవంటి వారిని పదిమంది నాతఁ డెదుర్కొనఁగలఁడు.

సోమ.—ఏమిచేయవచ్చును? ఏమియుఁ బాలుపోకుండనున్నది. ఆకాంతవృత్తాంత మేమైన నీవు గనుఁగొంటివా?

కన.—నన్నామెతో మాటలాడనిచ్చెదరా! ఆమెనుమాత్రము చూచి యిట్టి రూపవతి యిట్టిమరణమునొందుట తగదని యెంచి—(కన్నీరు గ్రుక్కుకొనును) నీతో నొకసంగతిఁ జెప్ప మఱచితిని. తెల్లవాఱకుండ వెడలిపొమ్మని యాతఁడు నీతోఁ జెప్పుమనినాఁడు. కాని యామెను రక్షింపఁగలవా?

సోమ.—వెఱ్ఱిదానా! రక్షించువాఁడు భగవంతుఁడు కాని మనమా?

కన.—ఈవేదాంతము వినుటకు రాలేదు. ఇంతేనా?

సోమ.—నాప్రాణము నిల్చిన నాకుఁ జాలును. నా కీగొడవ యేల?

కన.—ఛీ— [పోవును]

సోమ.—ఈరాత్రి నిద్రపట్టదు. దైవధ్యానము చేసికొనుచు మేలుకొని యుండెదను.

తృతీయాంకము.

ప్రదేశము - దుర్గాలయము.

[దుర్గావిగ్రహము వెనుక సోమశర్మ దాఁగియుండును.]

దుర్గాప్రసాదశాస్త్రియుఁ గనకమ్మయు వేఁపాకుతోఁ బసుపుతో నలంకరింపఁబడిన సుందరియుఁ బ్రవేశింతురు.

దుర్గా.—ఓకాంతా! చేక్కనికాంత నెవతెనైనఁ దనకు బలి యిచ్చినయెడలనాకు గొప్పనిక్షేపము గనఁబఱతు నని దుర్గ నాకు స్వప్నమునఁ జెప్పెను. అందుచే నిన్ను దుర్గాదేవికి బలియీయ నిటకుఁ దెప్పించితిని. కావున సిద్ధముగా

నుండుము. దురే! లీలాలోలితభర్గే—మాం పాహి! మాం పాహి!

(అంతట దుర్గచాటుననున్న సోమశర్మ తుపాకిపేల్చెను. ధ్వని పెద్దధ్వనియైనది. దుర్గాప్రసాదశాస్త్రి నేలంబడియెను, కాంత లిద్దఱును నిశ్చేష్టలైరి.)

సోమ.—(దుర్గచాటునుండి యీవలికి దుమికివచ్చి) కనకమ్మా! నీకాంత దైవకటాక్షమున బ్రదికినది.

సుందరి.—నానాథుఁడే! నానాథుఁడే!

సోమ.—(వేఁపాకులన్నియుఁ దీసివైచి) సుందరీ! సుందరీ! నీవే! నీవే;

సుందరి.—నేనే! మీయన్నగారు క్షేమముగ నున్నారు కాదా!

సోమ.—అది దొంగటెలిగ్రాము.

సుందరి.—ఆ సంగతి మొన్నరాత్రియే నాకుఁ దెలిసినది.

సోమ.—ఎట్లు?

సుందరి.—మీరు వెడలినతరువాతఁ గొంతసేపటికి మాయూరిలోనున్న మాపినతల్లిగారి భటుఁడువచ్చి మీపిన్నమ్మగారు రమ్మనుచున్నారనెను. అంతటనేఁ బోవుచునుండఁగానిద్దఱు దొంగలు నన్నుఁ బట్టుకొని గుఱ్ఱపుబండిలో వైచి బండి తోలించుకొని పోయిరి.

సోమ.—మీ పిన్నమ్మగారి భటుఁడు దొంగలవలన సొమ్ముఁదీసికొని యిట్లు చేసినాఁడు కాఁబోలు.

సుందరి.—అట్లే కావచ్చును. తరువాత దొంగలు నన్నేమియు ననలేదు. దొంగటెలిగ్రాము మన బుట్టనిచే నిప్పించి

సోమన్నగారిని బాగుగా మోసపుచ్చితిమిరా! యని దొంగలు తమలోఁ దామనుకొనిరి.

సోమ.—ఈదొంగలకొక సహకారి మాయన్నగారి యూర నున్నాఁడు కాఁబోలు.

కన.—రాక్షసవధ మైనదికదా! ఇఁక శీఘ్రముగ మీగ్రామమునకుఁ బోవు ప్రయత్నమును జేసికొనుఁడు.

సోమ.—తెల్లవాఱినది ఇఁక భయమేమి? మా ప్రాణములు రక్షించిననిన్ను మేము వదలిపోవుదుమా! నీవుకూడ రమ్ము.

కన.—అయ్యా! నిన్నడుగ మఱచితిని ఈవిధముగా నీమొప్రాణముఁ గాపాడఁ దలచినాఁడవుకదా? నిన్నరాత్రి నాతో "నాప్రాణమున్నఁ జాలును. నాకీ గొడవయేల" అని యేల పలికితివి?

సోమ.—క్షమింపుము. నీయందుఁ బరిపూర్ణమగు నమ్మక మప్పుడు లేక యటులంటిని. పోవుదము రండు.

(అందఱు నిష్క్రమింతురు.)

---

21. కోడి రామమూర్తి నాయఁడుగారు.

ఇప్పటికాలపు బడిపిల్లవాండ్రలో పెక్కురు దుర్బలశరీరులై గుంటకన్నులతో చీప్పిదాడలతో, బయలు పడిన యెముకలతో, బలమన్నమాట లేక కాన్పించుచున్నారు గదా! శరీర దౌర్బల్యముచే ననేకరోగములును అకాలవార్ధకమును, చింతావ్యాకులత్వమును మనోదౌర్బల్యమును, తుదక కాలమరణము ప్రాప్తించుచున్నవి. శరీరకలంకము చిత్తకలంకమునకుఁగూడఁ

గారణము. మనసున కుల్లాసము లేని బ్రతుకు నరకప్రాయమని యే చెప్పవచ్చును. బాలురు వారివయస్సునకుచితములగు ఆట పాటలయందుఁ జేరకుండుట; పెద్దలధనతృష్ణచే వయసునకును బుద్ధికిని మీఱి రుచింపనివిద్య నభ్యసించుటలో వారు పడు అత్యంత మైన మనఃక్లేశము, బాల్యవివాహములును, కొని దురభ్యాసములును, ఇట్టి దుస్థితికి ముఖ్యకారణములు.

వీనినాఁపి శరీరవ్యాయామము బాలుర కలవడఁజేసినఁ గాని ముందుముందు మన హిందూదేశములో నేలమునగ చెట్టునకు నిచ్చెనలువేయు ఆజానుబాహులును పంచదశాబ్దములకే పంచత్వమున కెదురుచూచుచుండు చిరంజీవులును బయలు దేఱుదురు.

శరీరవ్యాయామమునందు మిక్కిలి కుశలుఁడై శరీరసౌఖ్యమును, దానితో మనస్సౌఖ్యమును నిత్య మనుభవించుచు, ఎంతోకీర్తి ధనముతోఁగూడ నార్జించి, ముందువచ్చువారికి మార్గదర్శకుఁడైన యొక యుదారపురుషునిచరిత్ర మిచ్చట సంగ్రహముగా వ్రాసెదము. ఆయనపేరు కోడి-రామమూర్తి నాయఁడుగారు. ఆయన మన యాంధ్రుఁడు. ఇప్పుడుసజీవుఁడై యున్నాఁడు. ఇట్లే చిర కాలముండునట్లు భగవంతుఁ డనుగ్రహించుఁ గాక !

రామమూర్తిగారు 1882-వ సంవత్సరములో విశాఖపట్టణపు జిల్లాలో, విజయనగరప్రాంతమం దున్న వీరఘట్టమను గ్రామములో జన్మించినారు. తలిదండ్రులు విశేష శరీరపుష్టి గలవారు గారు. కనుక జన్మముచేతనే యితఁడు దృఢగాత్రుఁడని చెప్పుటకువీలు లేదు. శైశవమునందు ఉబ్బసమువలనఁగూడ బాధపడినాఁ డఁట. అది దైవకృపచే తరువాత నిమ్మళించెను.

తండ్రి యితనిని యుక్తకాలములోనే బడిలోవేసెను గాని చేదువేమియు నంటలేదు. కాని, యితఁడు కసరతు, గరిడీ, సాము, దండెములు, పట్లు మున్నగు స్వదేశ వ్యాయామములందుఁ జిన్ననాఁటినుండియు మిక్కిలి సరదాగలవాఁడు. పరుగెత్తుటలోను, ఈఁదుటలోను బహుసమర్థుఁడు.

రమారంభింపఁదొడంగెను. పదునాఱేండ్ల వయస్సు రాఁగానే చెన్నపట్టణమునకు దగ్గఱగానున్న సైదాపేట కాలేజీలో ఇంగ్లీషు కసరతు నేర్చుకొనుటకై ప్రవేశించి చివరకుఁ దనతోఁ బరీక్షనిచ్చిన వారిలో మొదటివాఁడుగా గణనకు వచ్చి గొప్పస్థానము నొందెను.

కాని పాశ్చాత్త్యవ్యాయామపద్ధతి యతని మనస్సునకు సరిపడినది కాదు. దానికి మిక్కిలి విలువగల సాధనసంపత్తి కావలయును. అదియుఁగాక దానికై పడుశ్రమమునకుఁ దగిన ఫలము లేదు. వట్టి కండపుష్టి కలుగునే కాని దానికిఁ దగిన శరీరబలము రాదు. ఈ కారణములచే నతఁడు స్వదేశపద్ధతినే యవలంబించి చాలఁ గృషిచేసెను.

అద్భుతామానుషచర్యలు చేసిరని పురాణములలోఁ జెప్పఁబడిన ఆంజనేయుఁడు భీముఁడు మున్నగు మహాబలశాలులు కల్పితపురుషులు గారనియు పాటుపడి పనిచేసినచో మనము వారంతవారము కాకపోయినను వారిబలములోఁ గొంతయైన సంపాదింపఁగలమనియు రామమూర్తిగారి నమ్మకము. అట్టిపని యేది యనఁగా—అందఱును చేయు కసరతునకుఁ దోడుగాఁ బ్రాణాయామ మభ్యసించుట, యే శరీరభాగమున కెక్కువబలము కావలయునో యా భాగముమీఁదను ఏకాగ్రచిత్తులమై లక్ష్యముంచుట, యని యాయన పెక్కుసారులు నొక్కి చెప్పినారు. మనోబలమే దేహబలమునకు ముఖ్యసాధనమని ఆయనసిద్ధాంతము.

1902-వ సంవత్సరములో రామమూర్తి తుని సర్కసులోఁ జేరి కొంతకాలము పనిచేసెనుగాని స్వల్పకాలములో ఆ సంఘము చెదరిపోయెను.

1905-వ సంవత్సరములో యూజీన్సేండో యను ప్రసిద్ధ పాశ్చాత్య మల్లుఁడు చెన్నపట్టణములో నుండఁగా బలాబలములు చూచుకొనుటకుఁ దనతో పట్టుపట్టుమని యాతని నడిగెను. కాని, హైందవుఁ డని రామమూర్తిని నిర్లక్ష్యభావముతోఁజూచి "సేండో" యందుల కొప్పుకొనలేదు. ఆ సంవత్సరపు క్రిస్మసుపండుగులలో చెన్నపట్టణపుగవర్నరుగారగు "ఏమ్ప్ట్హిల్లు" గారి సమ్ముఖమున రామమూర్తి తనబలకౌశలములను ప్రదర్శించి మిక్కిలి మెప్పువడసెను.

1906-వ సంవత్సరము జానూర్యాఅరినెలలో అప్పుడు మన దేశము చూచుటకువచ్చియున్న శ్రీజార్జిగారియెదుటను శ్రీమేరిగారి యెదుటను రామమూర్తి తనసామర్థ్యమును గనఁబఱచి వారివలన నొక బంగారుపతకమును బహుమతిగాఁ బడసెను. అంతటఁ బ్రత్యేకముగాఁ దానొక సర్కసుసంఘము నేర్పఱచుకొనెను. 1909-వ సంవత్సరములో నతనిశక్తిని జూచి యప్పటి రాజప్రతినిధిగారగు మింటోదొరగారు దొరసానిగారుఁగూడ నొకపతకము బహుమానము చేసిరి. ఇట్లే యనేకులైన రాజేలు మహారాజేలు, నవాబులు, గొప్పగొప్పయుద్యోగులును ఈయనకుఁ జేసిన సత్కారములకు మితిలేదు. ఎన్నిపతకము లాతని బొమ్మలో మెడచుట్టునున్నవో మీరు చూడవచ్చును. పతకములేకాక యితర బహుమానము లనేకములు పొందినాఁడు. కొందఱతని కమూల్యములైన జరీబట్టల నిచ్చిరి. కొందఱు రూపాయలసంచు లిచ్చిరి. ఒక మహారాజొక యేనుఁగును ప్రశస్తమైన వజ్రపుటుంగరమును బహుమతిచేసెను.

ఇట్లు మన దేశములో ముఖ్యమగు పట్టణములకును పరదేశ ములకును గూడ రామమూర్తి వెళ్ళి యమితమైన ధనమును సంపాదించెను. 1911-వ సంవత్సరములో ఇంగ్లండునకుఁగూడఁ జని యచటఁ దన మహిమమును వెల్లడిపఱిచెను. ఒక్కొక్క ప్రదర్శనమునకు వేయిరూపాయలు మొదలైదు వేలవఱకును పారితోషిక ద్రవ్యము వచ్చెడిదఁట. ఇంతవచ్చినను నిలువచేసి కొనెడివాఁడుగాఁడు. మిక్కిలి వదాన్యుఁడు. బీదలకు, ఇతరస త్కార్యములకు, దేశాభివృద్ధికిని జాల గానిచ్చువాఁడు. మన దేశములో నుచితమైన స్థలమునఁ, దనకు గట్టివిశ్వాసమున్న ప్రాచీన పద్ధతుల ప్రకారము, దేహపరిశ్రమము నేర్పుట కనువగు నొక వ్యాయామ కళాశాలస్థాపించుటకై యిప్పుడు తనయాదాయములో కొంతభాగము వెనుక వేయుచున్నాఁడఁట. భగవంతుఁ డీసదుద్యమమును శీఘ్రకాలములో కొనసాగించుఁగాక.

కట్టు బట్టలలోఁగాని, తిను నాహారములోఁగాని, యుండు నునికిలోఁగాని యతని కెంతమాత్రమును డాబులేదు.

ప్రథమావస్థలో మాంసమునుదిను చుండినను, రామమూర్తి యిప్పుడు దానిని బూర్తిగా వర్జించినాఁడట. చేఁపలు, గ్రుడ్లైనను దినఁడఁట అన్నము, పప్పు, కూరలు—అన్నియు నొకటిగాఁ గలిపి బౌద్ధసన్న్యాసివలె భుజించునఁట. కాఫీ, తేయాకు, కోకో, యివియేమియుఁ ద్రాగఁడఁట. మద్యపానము చేయఁడని వేఱె చెప్ప నక్కఱలేదు. బాదముపప్పు, జీలకఱ్ఱ, మిరియములు, పంచదార, కలిపిన పానక మతనికిష్టమైన పానీయము. దాని వెనుక క్రొత్తవెన్న తినునఁట.

బ్రహ్మచర్యము శరీర బలారోగ్యములకు మిక్కిలి సహా

కారి యని రామమూర్తియభిప్రాయము. ఆతఁ డిప్పటికిని అవి వాహితుఁడుగనే యున్నాఁడు. ఇట్టి సామాన్యమైన యాహార పదార్థములతో, ప్రాణాయామముతో, మనోనిగ్రహముతో, ఏకాగ్రచిత్తతతో; రామమూర్తి యనేకవిచిత్రములు చూపశక్తుఁడైనాఁడు.



బలిష్ఠమైన యినుపగొలుసును త్రెంపుట, యెంతోబరువుగల ఱాతిబండను వీఁపుమీఁద మనుష్యులతో నెక్కించుకొనుట, దానిని పెద్దసమ్మెటలతో వీఁపుపై ముక్కలుముక్కలుగఁ గొట్టించుకొనుట, పండుకొనిబరువైనబండ్లను పైని,

బోనిచ్చుకొనుట, జెంటమోటారుబండ్లను అవలీలగానాఁపుట, ఱొమ్ముమీఁదను పెద్దబల్లవేసికొని దానిపై నేనుఁగు నడచుచుండఁగా క్రిందఁ దా నుండుట, యిట్టి యద్భుతకృత్యములు రామమూర్తి చూపఁగలఁడు. పెద్దగజముపైని నడచుచుండఁగా క్రింద రామమూర్తి యెట్లుండెనో యిందులో వేసిన బొమ్మఁ జూచి మీరు తెలిసికొనగలరు.

నేను యుద్ధమునకువచ్చి రాజభక్తిని దేశభక్తిని జూపించుకొనెద నని రామమూర్తిగారు రాజప్రతినిధిగారితో మనవి చేసికొనఁగా, వారు "అవసరము వచ్చినయెడల మీవాగ్దానమును మఱవము" అని ప్రత్యుత్తర మిచ్చినారు.

రామమూర్తిగారివంటి బలశాలులును. వితరణశాలులును పరోపకారులునే మన దేశమాతకు సత్పుత్రు లనఁదగినవారు.

---

22. భాగవతము.

ప్రథమస్కంధములోని పద్యములు.

(శ్రీకృష్ణ నిర్యాణవార్త.)

ద్వారకకు వెళ్లి యర్జునుఁ డెంతకు రాకుండుటచేతను, దుర్నిమిత్తములు గాన్పించుటచేతను, ధర్మరాజుచింతాక్రాంతుఁడై యుండఁగాఁ దమ్ముఁడువచ్చి యన్నకు నమస్కరించి కన్నులనీరు పెట్టుకొని నిలుచుండెను అప్పుడు ధర్మరా జిట్లర్జును నడిగెను.

శా. అన్నా ఫల్గున ! భక్తవత్సలుఁడు, బ్ర
 హ్మణ్యుండు, గోవిందుఁ డా
 పన్నానీకశరణ్యుఁ, డీశుడు. జగ
 ద్భద్రానుసంధాయి, శ్రీ

మన్నవ్యాంబుజపత్త్ర నేత్రుఁడు, సుధ
ర్మామధ్యపీఠంబునం
దున్నాఁడా బలభద్రుఁగూడి సుఖియై
యుత్సాహియై ద్వారకన్ ?

శా. మున్నుగ్రాటవిలో వరాహమునకై
ముక్కంటితోఁ బోరుచో
సన్నాహంబునఁ గాలకేయుల ననిం
జెక్కాడుచో, బ్రాభవ
*స్కన్నుండై చేను కౌరవేంద్రుపనికై
గంధర్వులం దోలుచోఁ
గన్నీ రెన్నఁడు దేవు తండ్రి ! చెపుమా
కల్యాణమే చక్రికిన్ ?

క. ఓడితివో శత్రువులకు ?
నాడితివో సాధుదూషణాలాపములం
గూడితివో పరసతులను ?
వీడితివో మానధనము వీరులనడుమన్ ?

క. అడిచితివో భూసురులను ?
గుడిచితివో బాలవృద్ధగురువులు వెలిగా ?
విడిచితివో యాశ్రితులను ?
ముడిచితివో పరులవిత్తములు లోభమునన్ ?

(అనిపలికినం గన్నీరు కరతలంబునం దుడిచికొనుచు, గద్గద స్వరంబున మహానిధిం గోలుపోయిన పేదచందంబున నిట్టూర్పులు నిగిడించుచు నర్జునుం డన్నకిట్లనియె.)

---

* పడినవాఁడు (=ప్రాభవము పోయినవాఁడు.)

క. మనసారథి మనసచివుఁడు
మనవియ్యము మనసఖుండు మనబాంధవుఁడున్
మనవిభుఁడు గురుఁడు దేవర
మనలను దిగనాడి చనియె మనుజాధీశా !

క. కంటకులు నృపులు సూడఁగ
మింటం గంపించుయంత్రమీనముఁ గోలన్
గెంటించి మనము వాలుం
గంటిం జేకొంటి మతనికరుణన కాదె !

క. దండి ననేకులతో నా
ఖండలుఁ డెదురైన గెలిచి ఖాండవవనముం
జండార్చికి నర్పించిన
గాండీవము దొరకెఁ జక్రిగలుగుట నధిపా !

క. దిక్కుల రాజుల నెల్లను
* మ్రక్కించి ధనంబు గొనుట మయకృతసభ ము
న్నెక్కుట జన్నము సేయుట
నిక్కము! హరి మనకు దండ నిలుచుటఁ గలిగెన్.

శా. వైరుల్ కట్టినపుట్టముల్ తివియఁగా వారింప నావల్లభుల్
రారీవేళ నుపేక్ష సేయఁదగవే? రావే! నివారింపవే!
లేరే త్రాతలు కృష్ణ! యంచుసభలో లీనాంగియైకుయ్యిడం
గారుణ్యంబున భూరివస్త్రకలితంగాఁ జేయఁడే ద్రౌపదిన్?

సీ. దుర్వాసుఁ డొకనాఁడు దుర్యోధనుఁడు పంపఁ
బదివేల శిష్యులు భక్తిఁ గొలువఁ

---

* చంపి—ఓడించి.

జేను దెంచి మనముఁ బాంచాలియుఁ గుడిచిన
వెనుక నాహారంబు వేఁడికొనినఁ
బెట్టెద ననవుడుఁ బెట్టకున్న శపింతు
ననుచుఁ దోయావగాహమున కేగఁ
గడవల నున్న శాకములు దీఱుటఁజూచి
పాంచాలపుత్రిక పర్ణశాల

తే. లోనఁ దలచిన విచ్చేసి లోవిలోని
శిష్టశాకాన్నలవముఁ బ్రాశించి తపసి
కోప ముడిగించి పరిపూర్ణ కుక్షిఁ జేసె!
నిట్టి త్రైలోక్యసంతర్పి యెందుఁ గలఁడు?

సీ. చెలికాఁడ! రమ్మని చిరు నవ్వొక వేళ
మన్నించు నొకవేళ మఱఁది యనుచు
బంధుభావంబునఁ బాటించు నొకవేళ
దాతవై యొకవేళ ధనము లిచ్చు
మంత్రివై యొక వేళ మంత్ర మాదేశించు
బోధివై యొకవేళ బుద్ధిసెప్పు
సారథ్య మొనరించుఁ జేనవిచ్చి యొకవేళఁ
క్రీడించు నొకవేళ గేలిసేయు

తే. నొక్క శయ్యాసనంబున నుండుఁ, గన్న
తండ్రికై వడిఁ జేసిన తప్పుఁ గాచు
హస్తములు వట్టి పొత్తున నారగించు
మనుజవల్లభ ! మాధవు మఱపు రాదు.



ఆకుఁ జిలుక.

23. ఆకుఁజిలుక.

జీవకోటిలో మృగములు, పక్షులు, కీటకములు మొదలగు ననేకజాతు లున్నవి గదా! మృగములను గూర్చియుఁ బక్షులను గూర్చియు మీ రిదివఱకుఁ గొంచెము చేదివియున్నారు. కీటకము లని వేనిని బిలుచుచున్నామో వానిని గుఱించి యిప్పుడు కొంచెము నేర్చుకొనుట మంచిది.

ఇండ్లలోఁ బగలెల్లను మనము చూచు ఈఁగలును వంట యిండ్లలోనుండు బొద్దిఁకలును, మనకుఁ దేనెను గూడఁబెట్టు తేనెటీఁగలును, మిడుతలు, చిమ్మటలు, ఇలకోడులు కుమ్మరపురుగులు, తుమ్మెదలు, ఆకుఁజిలుకలు, కందురీఁగలు గొల్లభామలని చెప్పఁబడు పురుగులు, దోమలు, చీమలు, చెదపురుగులు, ఇంకను ఎన్నో జీవులు లొక జాతి కీటకములు. వెక్కువిధములైన కీటకము లితరములు కలవుగానిఁ యీజాతి కీటకముల గూర్చియే యిచ్చటఁ జెప్పెదము.

ఇట్టి పురుగులన్నిటికిని శరీరము మూఁడుభాగములుగా విభజింపఁబడియుండును. అవి తల, ఱొమ్ము, పొట్ట. తలకును ఱొమ్మునకును నడుమ ఖండించినట్లుండును. ఱొమ్మునకునుపొట్టకును నడుమఁగూడ ఖండించినట్లె యుండును. ఱొమ్మును పొట్టయుఁ జిన్నగట్టికొమ్ముటుంగరములతోఁ జేయఁబడినట్లుండును. అట్టియుంగరములు సాధారణముగా ఱొమ్మునమూఁడును పొట్టను పదియు నుండును.

మనకువలెఁ గాక, తలకు ప్రక్కలను రెండు కన్నులుండును; అందువలన ఈజంతువులు చుట్టుప్రక్కల నులువుగాఁ బరికించి శత్రువులనుండి పాఱిపోవుటకు మిక్కిలి వీలుగా నుండును.

వీని దౌడలు పైకిని క్రిందికిని ఆడుటకు బదులుగా ప్రక్కలకుఁ గదలును. వీనిలోఁ గొన్నిటికి నాలుగు దౌడలుండును. రెండాహారమును బట్టుకొనుటకును, మిగిలిన రెండును నమలి మ్రింగుటకును ఉపయోగపడును. మధుమక్షికవంటిపురుగులకు నమలుదౌడలకుమాఱు, తేనెవంటిపానీయములు త్రాగుట కనువగు గొట్టము లుండును.

మధ్యఖండమునకు, ముందు రెండుకాళ్లును వెనుకనాలుగు కాళ్లును, మొత్తముమీఁద ఆఱుకాళ్లుండును. అందువలననే తుమ్మెదల షట్పదము లందురు. మిడుతలకును గొల్లభామలకును దుముకుట కనుకూలములగు పొడుగైనకాళ్లును, బలములైన తొడలును ఉండును.

ఈ జాతికీటకములకుఁ గొన్నిటికి రెండుఱెక్కలును, గొన్నిటికి నాలుగు ఱెక్కలును ఉండును.కొన్నిటి కుండనె యుండవు.

ఆకుఁజిలుకను గూర్చి కొన్ని విశేషములు చెప్పెదము. తన గ్రుడ్లు పిల్లలైనతరువాత వానికిఁ దగినంత యాహారముదొరకు అరఁటిచెట్టు ఆముదపుఁ జెట్టుఁ మునగచెట్టు మొదలగువాని మీఁద అకుఁజిలుక గ్రుడ్లుపెట్టును. ఈగ్రుడ్లనుండి క్రమముగా చిన్నచిన్న పురుగులు బయలుదేఱును. వీనినే మనము గొంగళి పురుగు లనుచున్నాము. ఈపురుగు లాయాకులందలిసారమును భుజించి కొలఁదికాలములోనేబలిసి యాహారవాంఛలేక నిద్రను గోరుచుండును. ఇట్టిస్థితిలో ఈపురుగు ఏగోడమూలకో యేచెట్టు మఱుఁగునకో ప్రాఁకి తన్నుండి వచ్చిన పదార్థములతోనె మెత్తని వెచ్చని యొక గూఁడిల్లుకొని యందులోఁ గదలక మెదలక పడియుండును. కొంతకాలమునకీఁ గూటిని విడఁగొటికి దానిలో

నుండి చిత్రవర్ణములు గల ఱెక్కలతోనొక చెక్కని యాకుఁ జిలుక పైకివచ్చును ఇది తిరుగ గ్రుడ్లుపెట్టును. ఆగ్రుడ్లు గొంగళిపురువు లగును. వానినుండి తిరుగ ఆకుఁజిలుకలు పుట్టును.

చూడ నసహ్యమగు గొంగళిపురుగునుండి సొగసైన యాకుఁ జిలుక యెట్లువచ్చునదో యాభగవంతునకే యెఱుక.



24. హరిశ్చంద్రునికథ.

స్వర్గలోకమునందు సుధర్మాసనముపై గూర్చుండి "ఈ కాలమున దేవతలలోఁగాని మనుష్యులలోఁగాని ఆడితప్పనివా

యంతయొత్తగు ధనరాశి కావలయు నని ముని చెప్పెను. బండారమునుండి తీసుకొనుఁడని రాజు చెప్పెను. "ఇప్పుడు నాకక్కఱలేదు; కొలఁది దినములలో వచ్చి తీసికొనిపోవుదు" నని ముని చెప్పిపోయెను.

అంత విశ్వామిత్రుఁడు మాయామృగములు సృజించి రైతుల పొలములఁ బాడుచేయించెను; వానిని జంపుటకై హరిశ్చంద్రుఁడు భార్యాపుత్ర ప్రధానులతో వేఁటకుఁబోయెను. వేఁటలో వసిష్ఠుఁడగపడి వేట చక్రవర్తులకుఁ దగదనియు, విశ్వామిత్రుని యాశ్రమమునకుఁ బోకుండ శీఘ్ర మయోధ్యకుఁ బొమ్మనియు మందలించెను. అంత విశ్వామిత్రుఁడొక మాయలేడిని సృజించి హరిశ్చంద్రు నెదుట సంచరింపఁ జేసెను. దానిని దెమ్మనిహరిశ్చంద్రపుత్త్రుఁడగు లోహితాస్యుఁడు కోరఁగ దానివెంబడిని రాజు సభార్యాపుత్త్రుఁడై విశ్వామిత్రునాశ్రమమునకుఁబోవలసివచ్చెను. మాయలేడి చిక్కకపోవుటచే రాజు దాని బాణముచేఁ గొట్టెను. అది యదృశ్యమయ్యెను. రాజు మిగులడస్సి భార్యతొడపై నించుక శయనించి యెవఁడో బ్రాహ్మణుఁడు తనకిరీటమును దన్నెనని కలఁగనెను. అంత లేచి భార్యతో దుస్స్వప్నమును జెప్పి విచారించుచుండఁగా విశ్వామిత్ర కల్పితలగు నిద్దఱు మాతంగకన్యలు, రాజునొద్ద నిలువఁబడి గానముచే నాట్యముచే నాతని సంతోషపెట్టిరి. రాజువారికిఁ గొన్ని రత్నాభరణము లిచ్చెను. "మాకాభరణములు వలదు; మమ్ము వివాహము చేసికొ"మ్మని యాకన్యలు రాజుమీఁదికి రాఁగ నతఁడు బెత్తముతో బెదరించెను. అది వంకగా నా చండాల బాలికలు హోరుహోరున నేడ్చుఁచు విశ్వామిత్రునితో మొఱ

డెవఁడైన నున్నాఁడా"? అని దేవేంద్రుఁడు మునులను ప్రశ్నించెను. మును లందఱొకరి మొగ మొకరు చూచుకొని కొంత సేపు మిన్నకుండిరి. అంత వసిష్ఠుఁడు "భూలోకమునని ప్పుడు హరిశ్చంద్రుఁ డను చక్రవర్తి పలికిబొంకనివాఁడున్నా"డని పలికెను. వసిష్ఠునిమాటలు విని యాతనిపైఁ జిరకాలకోపముగల విశ్వామిత్రుఁడతని మాట యెట్లైనఁ గాదనవలయుననుపట్టుదలతో ని ట్లనియెను. "వసిష్ఠుఁడు హరిశ్చంద్రుని పురోహితుఁడగుటచేతనిట్లుపలికినాఁడు. హరిశ్చంద్రుని నే నెఱుఁగనివాఁడను గాను. అతఁడు సత్యవాది కాఁడు. అతనిచేత నే నసత్యమాడింపఁ గలను" అని ఖండితముగాఁ బలికెను. అంత వసిష్ఠుఁడు కోపోద్దీపితుఁడై "నీవాతని నసత్యమాడింతువేని నేను జందెములు త్రెంపి పాఱవైచి జపతపములు చాలించి తలగొఱిగించుకొని దినమొలతో గాడిదనెక్కి మనుష్యనిపుఱ్ఱెలో కల్లుపోసికొని త్రావుచు దక్షిణదిక్కుగాఁ బోవుదును" అని ప్రతిజ్ఞ చేసెను. అంత విశ్వామిత్రుఁడు "నేనాతని బొంకింప లేనైతినేని నేనిదివఱకుఁ జేసిన తపస్సులోసగము హరిశ్చంద్రుని కిచ్చి చిరకాల మతనిచే భూమిఁ బాలింపంజేసి తుద కింద్రుని యర్థసింహాసనమునఁ గూర్చుండఁ జేసెదను" అని భూమియదరునట్లు పలికెను. అంత మును లెవరియాశ్రమములకు వారు పోయిరి.

విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రుని బొంకింప దీక్షగలవాఁడై యాతని మందిరమునకుఁ బోయి యాతనిచే సత్కృతుఁడై యాగదక్షిణ సమ్మని కోరెను. ఎంతధనము కావలయునని రాజడుగఁగా ఏనుఁగుమీఁద మనుజుఁడెక్కి యొక మాణిక్యమును సత్తువకొలఁది పై కెగుర మీటిన నది యెంతయెత్తు పోవునో

పెట్టుకొనిరి. అతఁడంత నుగ్రుఁడై వచ్చి రాజుతలపై కిరీటమును బడఁదన్నెను. రాజు వినయముతోఁ బ్రార్థించెను. ముని శాంతి నొంది నాముద్దుఁగూఁతు లగు నీ మాతంగకన్యలను వివాహ మాడమని కోరెను. రాజ్యమైన నిచ్చెదనుగాని నేనట్లు చేయఁ జాలనని హరిశ్చంద్రుఁడనఁగ రాజ్యమిమ్మని విశ్వామిత్రుఁ డడి గెను. మాట దిరుగఁజాలక రాజ్య మాతనికిచ్చి మంత్రియగు సత్యకీర్తినాతనితో, బొమ్మనియాజ్ఞాపించెను. మంత్రి మిగుల దుఃఖించెను. రాజు మునియొద్ద సెలవు తీసికొని పోఁబోవు చుండఁగా "మీకాభరణములేల? అన్నియు నిం" డని వారి యాభరణము లన్నియు నొలుచుకొనెను. అంత రాజు పోఁబోవుచుండఁగా "బ్రాహ్మణవిత్తము హరించి పోయెదవా? నేను నీయొద్ద మున్ను యాగార్థమై దాఁచుకొనిన సొత్తి"మ్మని కోరెను. "అది రాజ్యములోనిదే" యని హరిశ్చంద్రుఁడనఁగా "కా"దని ముని యనెను, "సరే! యట్లయినభార్యాపుత్త్రులను నన్ను అమ్మకొనినైన నీఋణముతీర్చెద" నని రాజు మునికి మాటుపలికెను. నారాజ్యములో నీవు ధనము సంపాదింపఁ గూడదని మునిపలుక "దేవాదాయములు మీవికావు గావున గాశిలో నేను ధనము సంపాదించి మీకొసఁగెద" నని రాజు మునితో బాసచేసెను. "నీనమ్మకము నాకేమి? నీతోఁగూడ నావాని నొక్కనిఁ బంపింతు"నని తనశిష్యులలోఁ బరమ దుష్ట స్వభావుఁ డగు నక్షత్రకుని వారితోఁగూడఁ గాశికిఁ బంపెను.

రాజు, భార్య చంద్రమతియుఁ, గొడుకు లోహితాస్యుఁడును నక్షత్రకుఁడును, కాలినడకతోఁ గాశికిఁ బయనమైరి. దారిలో విశ్వామిత్రుఁడు వారి కనేకకష్టములు గల్పించెను. హరిశ్చంద్రుఁ

డసత్యమాడువాఁడు కాఁడు. కావున, నాతనిఁ జంపియైనఁ, దన కవమానము గాకుండఁ గాచుకొనవలయునని విశ్వామిత్రుఁ డాతనికి బేతాళునితో యుద్ధము సమకూర్చెను. మహాశూరుఁ డగు రాజు బేతాళుని వధించెను. అంత విశ్వామిత్రుఁడు కారుచిచ్చును గల్పించి చక్రవర్తిని దారపుత్త్రులతో దహింపనెంచెను. కాని మహాసాధ్వియగు చంద్రమతి ప్రార్థనలచేఁ జండవీతిహోత్రుఁడు చల్లఁబడెను. ఇట్టి మహాకష్టములఁ బడి తుదకు వారు కాశిని జేరిరి.

హరిశ్చంద్రుఁ డచటఁ దనభార్యను కాలకౌశికుఁడను బ్రాహ్మణునకు విక్రయించెను. లోహితాస్యుని విక్రయింపకున్నను ఆ బ్రాహ్మణుఁడు గోవత్సన్యాయముచేఁ జంద్రమతితోఁ గూడ నతనిని దీసికొని పోయెను. తన్ను వీరబాహుఁ డను చండాలున కమ్ముకొనెను. అతఁ డాతనిని శ్మశానమునఁ గాపుంచెను. ఇట్లు వచ్చినధనము నక్షత్రకున కిచ్చి విశ్వామిత్రుని ఋణము తీర్చుకొనెను.

కాలకౌశికునిభార్య కలహకంఠి. ఆమె మిక్కిలి గయ్యాళి. మహాసుకుమారి యగు చంద్రమతిచే నన్ని యూడిగములు చేయించుకొనుచుండెను. బ్రాహ్మణ శిష్యులతో రాజబాలకుఁ డగు లోహితాస్యుఁ డడవికిఁ బోయి సమిధలు, పర్ణములు దెచ్చుచుండెను. ఒక్కనాఁ డడవిలో రాజబాలుఁడు సర్పదష్టుఁడై మృతిబొందెను. ఆసంగతి బ్రాహ్మణశిష్యులచేఁ జంద్రమతి తెలిసికొనెను. కాని యింటిలోఁ బనులు పూర్తియగు వఱకును గృహమువదలుటకుఁ గలహకంఠి యొప్పుకొననందున, రాత్రియగువఱ కన్ని పనులొనర్చి, యడవి కొక్కతెయు

నేడ్చుచుఁ గుమారునిఁ జూడఁబోయెను. అనేక విధముల వగచి యాబాలుని బుజములమీఁదనుంచుకొని శ్మశానభూమికిఁ దెచ్చి యక్కడఁబెట్టి వానికి దహనసంస్కార మొనర్పఁ బ్రయత్నించెను. అంతశ్మశానపుఁగావలివాఁడగు హరిశ్చంద్రుఁడామెడకు వచ్చి మాడ యీకుండ దహింపరాదని యామెతోఁ జెప్పెను. 'నాయొద్ద నేమియు లేదు, రక్షింపు'మని యామె దీనవదనయైబతిమాలఁగా "నీమెడలోని మంగళసూత్రమమ్మి మాడను దెచ్చుకొ"మ్మని హరిశ్చంద్రుఁ డనియెను. ఆమాటలు విని చంద్రమతి యాశ్చర్యపడి తనమంగళసూత్రము తన భర్తకొక్కనికిఁ దక్క వేఱువారికిఁ గనఁబడదని యామె యెఱిఁగియుండుటచే నాతఁడే తనభర్తయని తెలిసికొని యాతని పాదములపైఁబడి యేడ్చెను. రాజును నామెయుఁ బుత్త్రమరణమునకు మిగుల వగచిరి. "తెల్లవాఱఁ బోవుచున్నది. త్వరితముగఁ బోయి కాలకౌశికునియింటిలోఁ బనులు చేసికొనవలసియున్నది. కావున గుమారుని వేగదహింపు" మని చంద్రమతిభర్తను జూచి యేడ్వఁగా నాతఁడు "మాడ నీవు తీసికొనిరాకుండ నేనట్లు చేయుట స్వామిద్రోహము గావున, నీవు వెంటనేపోయి కాలకౌశికునడిగి యొకమాడను దెచ్చుకొను" మని భార్యతో ననియెను. ఆమె గ్రామములోనికిఁ బోయెను.

ఇంతలో విశ్వామిత్రుఁడొక రాక్షసునిఁ బిలిచి "నీవుమాయా రూపమునఁ బోయి కాశీరాజుకొడుకును జంపి యా పిల్లవాని మీఁదనున్న సొమ్ము లన్నియు, దెచ్చి చంద్రమతి యొడిలోవేసి పొ"మ్మని చెప్పెను. వాఁడట్లు చేసెను. చంద్రమతిని రాజభటులు పట్టుకొని రాజునొద్దకుఁ దీసికొనిపోయిరి. రాజామెకు శిరశ్ఛేదన

శిక్షవిధించెను. తలారులామెను శ్మశానమునకుఁ దీసికొని వచ్చి హరిశ్చంద్రున కప్పగించిరి. హరిశ్చంద్రుఁడు తనభార్యను దెగనఱకవలసివచ్చెను. ఒఱనుండి కత్తిదూసి పట్టుకొని కన్నీరు కాల్వలై పాఱఁగ నేమియుఁ జేయలేక యూరకుండెను. అంతఁ జంద్రమతి "ప్రాణేశ్వరా! ఇది మీకు దుఃఖింప సమయము కాదు. సత్యము తప్పనివాఁడ వను శాశ్వతకీర్తిఁగాంచే సమయము వచ్చినది. నాకై విచారింపఁ దగదు. నేను శిశుఘాతుకురాల ననునింద నొందితిని. నేనింక బ్రతుకఁదగదు. నీచే నాకుఁ జావువచ్చుటచే నేను మహాదృష్టవంతురాలను. సందేహింపకుము" అని పలుకఁగా ధైర్యము తెచ్చుకొని కత్తితో నొక్కవ్రేటామె మెడపైవైచెను. ఆవ్రేటు తగులలేదు. తిరిగి కత్తియెత్తి మఱియొకవ్రేటు వ్రేసెను. అదియుఁ దగులలేదు. ఇదేమని యాశ్చర్యమొంది హరిశ్చంద్రుఁడు "నేనేయాడితప్పనివాఁడనైన యెడల నీవ్రేటు తగులక తప్ప"దని కత్తియెత్తునరికి శంఖచక్రగదాధారి యగు శ్రీమన్నారాయణుఁడు వెనుకకు వచ్చి కత్తిబట్టుకొని "నిలునిలు! హరిశ్చంద్రా! నీ సత్యమునకు దేవతలందఱు సంతోషించుచున్నారు. నీమనశ్శుద్ధి పరీక్షించుటకై విశ్వామిత్రుఁ డీమాయలను జేసెను. నీవే గెలిచితివి. విశ్వామిత్రుఁ డోడెను. వరమిచ్చెదను, కోరుకో"మ్మని పలుక, నాతఁ డాదయామయునకు మ్రొక్కి యూరకుండెను. అంత విశ్వామిత్రుఁడు వచ్చి రాజును గౌగిలించుకొని క్షమింపుమని వేఁడి, తనతపములో సగము ధారపోసి, కాశీరాజుకొడుకును బ్రదికించి, యయోధ్యారాజ్య మంతయు హరిశ్చంద్రున కిచ్చివేసెను పీతాంబరుఁ డంతర్ధానమొందెను. హరిశ్చంద్రుఁడు

త్రిశంకుని కొడుకు ఆర్గురు చక్రవర్తులలో నితఁడు మొదటి వాఁడు మిగిలినవారు నలుఁడు, సగరుఁడు, కార్తవీర్యుఁడు, పురుకుత్సుఁడు, పురూరవుఁడు.

---

25. ఇద్దఱు పథికులు గండగొడ్డలి.

బాటసారు లిద్దఱు కడుస్నేహముతోఁ గలిసి దూరప్రయాణము చేయుచుండిరి. అట్లు పోవుచుండఁగా మార్గమం దొకచోటఁ బ్రశస్తమైన యొక పరశు వొకనికి గాన్పించెను.

అంతట నతఁ డది చేతితోఁ బైకెత్తి "అన్నా! నాకొక గండగొడ్డలి దొరకిన" దనెను. రెండవవాఁడు కష్టసుఖములలో సమభాగముగా నుండి యిన్నాళ్లు ప్రయాణము చేయుచుంటిమి కదా! నాకు దొరకిన దనకుండ మన కనరాదా?" యని పలికెను.

వారంతఁ గొంతదూరము మాటలాడుకొనకుండ సాగిపోవుచుండఁగా, ఆగొడ్డలిహక్కుదారు వారిని వెనుకొని పరుగెత్తి వచ్చుచుండెను గొడ్డలితీసినవాఁడది చూచి "అయ్యో! అదిగో గొడ్డటివాఁడు మనలను దఱుముకొని వచ్చుచున్నట్లున్నాఁడు. ఇంక మనపని సరి" యనిచెప్పెను.

అంతట రెండవవాఁడు మందహాసముతో నిట్లనెను. "మిత్రమా! వెనుక నట్లంటివిగా యిప్పుడు నట్లె యనరాదా? సర్వనామముల నిప్పుడు సవరించెద వేల? మనలను-మన అనుటకు మాఱు నన్ను అనియే వచింపుము."

కష్టముల నొరులకుఁ బంచిపెట్టఁగోరువారు సుఖములలోఁ గూడఁ బాలిచ్చుట కొప్పుకొనవలెను.

26. మేఘోత్పత్తి, వర్షము.

శీతకాలమున నుదయమున లేచి వీధిలోనికివచ్చి మాటలాడినప్పుడు నోటికిఁ గొంచెము సమీపముగా గుప్పుగుప్పునఁ బొగ చిమ్మినట్లు తెల్లయావిరి క్రమ్ముట మన మందఱ మెఱిఁగినదే.

బడిపిల్లలు పలకమీఁద నూఁదినప్పు డది చెమ్మగిల్లుటయుఁ జూచుచున్నాము.

మఱుఁగుచున్న నీళ్లకాఁగుమీఁదమూఁత తీసివేసినప్పుడు దానిమూతి కించుక పైని తెల్లపొగలాగున నొకటి బయలుదేఱుట నిత్య మిండ్లలోఁ జూచునదియే.

కొంచె మాలోచించిన వీని కన్నిటికిని కారణము కనిపట్టవచ్చును.

నోటినుండి విడిచిన యుచ్ఛ్వాసములోను, కాఁగునీళ్లనుండి పైకివచ్చు ఆవిరిలోను, వెచ్చని వాయురూపమైన జలమున్నది. ద్రవరూపమైన యుదకమును జూడఁగలము. అదియే వాయురూపముగా నున్నఁ జూడలేము. వెచ్చని నీటియావిరి చల్లని పదార్థములఁ దాఁకిన, ఘనీభవించి మఱలఁ జిన్నచిన్న జలకణములుగల తుషారముగా మాఱును. నోటినుండియు కాఁగుమీఁదినుండియు వచ్చుపొగయును, పలకమీఁది చెమ్మయును ఇట్టి చిన్నజలబిందువులవలన నేర్పడిన తుంపరలె. కనుక, నుష్ణముచే దృశ్యమైన జల మదృశ్యమైన యావిరిగాను, శైత్యముచేత నదృశ్యమైన నీటియావిరి తిరుగ దృశ్యమైన జలబిందువులుగాను మాఱు నని దీనివలన స్పష్టము.

ఘోరవంతములై వానివలన జీవించు ప్రాణిసంతతికి, నిరుపయోగములగును. అప్పుడు కురియుచున్న వర్షములే యట్లు జేరుగకపోవుటకుఁ గారణము.

ప్రపంచమంతటను వఱపెప్పుడు నుండదు. ఒకచోట అనావృష్టియున్న మఱియొకచోట అతివృష్టి యుండును. బాగుగ వర్షించుపట్టుల నొకటి రెండు సంవత్సరములు వరుసగా వఱపును గఱవును బట్టినను, దరువాతఁ బూర్ణవృష్టిచే ఆలోటు పూర్ణముగాఁ దీఱుచుండును. ఇట్లు విషమస్థితులఁ దిన్నఁబఱుచుచు అనాదినుండి యీ యపార సంసారమును సవరించుకొనుచున్న జగత్కుటుంబి యగు సర్వేశ్వరుని నిపుణతామహిమను బొగడుటకు వేయినోళ్లైనఁ జాలవు.

ఎంత పరికించినను సృష్టిలోఁ బూర్వమున్న పదార్థమే కాని క్రొత్తపదార్థము గానరాదు. క్రొత్తదిగాఁ గనఁబడునది పూర్వవస్తువికారమే కాని వేఱొకటిగాదు. ఆవిరి నీటియొక్క వికారము. మేఘము లావిరియొక్క పరిణామము. మేఘసంచయము యథాపూర్వముగ నీరయి వర్షరూపమున సరస్తటాకాదులలో గలియుచున్నది. ఈచక్రపరివర్తనము సృష్టిచిత్రములలో నొక విచిత్రము.

---

27. పొట్టిబాతులు, పెద్దబాతులు, హంసలు.

బాతులును హంసలును ఒక్కజాతిలోని పక్షులు. బాతులలోఁ బెద్దవనియుఁ జిన్నవనియు రెండు తెగ లున్నవి.

ఈ పక్షుల కన్నిటికిని వ్రేళ్లనడుమఁ బలుచని చర్మముండును. పడవతెడ్లవలె నీపక్షు లట్టికాళ్ల నుపయోగపఱచు

కొని నీళ్లలోఁ జక్కగానీదును. వక్షస్స్థలము విశాలమైన వర్తులమై యుండును. పృష్ఠభాగము క్రమముగా సన్నగిల్లి ఆఁదోఁక గానుండును. ఈక లొత్తుగానుండును. వానికి నీరంటదు. కాళ్లి తరపక్షులకంటెఁ గొంచెము వెనుకకుండును. ఇవియన్నియు సులభముగా ఈఁదుటకు మఱింత సహకారులగును.

గ్రుడ్లనుండి యీవలికి వచ్చిన కొలఁదికాలములోనే వీని పిల్లలిట్టటు తిరుగును. వాని శరీరములమీఁద మృదువైన చిట్టీక లుండును. వానికాళ్లు పొట్టిగా నుండును.

ముక్కు వంగక తిన్నగా నుండును. ప్రక్కలకు నాఁగి వెడల్పుగా పొలుసు పొరలతో నుండును.

ఈపక్షులు సాల నకొకటి రెండునాటిలేకల రాల్చుకొనును.

ఇవన్నియు నీటిపక్షులు గనుకఁ, సహజముగా నీటిపట్లయుండే గుంపులు గుంపులుగా నివసించును.

వీనిలోఁ బెద్దబాతులు విశేషముగా నీటిమొక్కలుభక్షించి బ్రతుకుచున్నను, మొత్తముమీఁద ఈజాతిపక్షులు చేఁపలు, నత్తలు,గింజలు మొదలగు నానావిధాహారముల ననుభుజించును.

ఈపక్షు లొక్కచోటనే స్థానరముగా నుండక పరభూములకు వలసపోవుచుండును.

పొట్టిబాతులు.

ఈ జాతిపక్షులలో ఇవి చిన్నవి కావుననే వీనికి పొట్టిబాతులని పేరు. వెంపుడు బాతులపాదములు పసపు బచ్చగాను దక్కినవానివి నల్లగాను నుండును. సామాన్యముగా నివి బూడిద రంగుగా నుండును.



పొట్టిబాతులు మట్టిలోని గింజలను పురుగులను కొక్కరించుకొని తినును.

ఊళ్లలో నూతులయొద్దను గుంటలయొద్దను జెఱువులలోను ఇవి గాన్పించును.

పొట్టిబాతులు గుమిగూడియున్నప్పు డెవ్వరైన నొకదానిని గొట్టినఁగాని పట్టుకొనినఁగాని తక్కినవి తప్పించుకొని పాఱిపోక దానిచుట్టు అఱచుచు చక్రములు దిరుగును. కనుక వేఁట కాండ్రకుఁ బొట్టిబాతులఁ బట్టుకొనుట సుకరము.

"ఐడరు" అను నొకజాతి బాతుయొక్కతూలిక లతిమృదులములు. కనుక ధనవంతులును భోగులును ఎక్కువడబ్బు పెట్టి వానిని కొందురు.

పెద్దబాతులు.

ఇవి పొట్టిబాతులకంటెఁ బెద్దవి. హంసలకంటెఁ జిన్నవి. ఆరెంటికంటె నెక్కువ స్థలసంచారముచేయునవి. వానిముక్కు క్రమముగా సన్నగిల్లి కొంచెము బొగడ దేఱియుండును.



వీనిమాంసమెంతో రుచిమంత మఁట. ఈ బాతులను పెక్కురు పెంతురు.

పెద్దబా తెగురుటలో మొట్టమొదటఁ గ్రిందఁ గొంచెము కష్టపడినను పైకిఁ బోయినకొలఁది సులువుగా వేగముగా నెగురఁగలదు.

ఈజాతిబా తొక దానితోనే జోడుకట్టును. ప్రయాణము చేయునప్పు డేఁబదేసి నూఱేసి యాకాశమున నొకదాని వెనుక నొకటిబారు కట్టిపోవును. ఇట్లు పోవుటవలన శ్రేణిముఖమందున్న పక్షికే గాలిని జీల్చుకొనిపోవు నాయాస మెక్కువగానుండును. వెనుకటివాని కేమియు లేదనియే చెప్పవచ్చును. మొదటిది యలసట చెందినతోడనే వెనుకకుఁ బోవును. వెనుకది ముందు నకువచ్చును. ఇట్లు ముందు వెనుకలు మార్చుకొని యొక దాని కొకటి సాహాయ్యము చేసికొనుచు నొక్కొక్కప్పుడు పగలంతయు విశ్రాంతి యన్నమాటయే లేకుండ నవి దూరప్రయాణము చేయును. దారితీయు ముందఱిపక్షి "మీరందఱు క్షేమ

ముగా వచ్చుచున్నారా'' యని యడుగున ట్లప్పుడప్పు డఱచు చుండును. "వచ్చుచున్నా''మని ప్రత్యుత్తర మిచ్చినట్లు వెనుకవి గలిసి మరల పఱచుచుండును. ఆహా! పక్షిజాతులు గూడ నెట్టిబుద్ధివిశేషమును ఎట్టియైకమత్యమును గనఁబఱచుచున్నవి.



హంసలు.

హంసలు తెల్లగామాత్రమే యుండునని యనుకొనరాదు. ఆస్ట్రేలియాలో నల్లనిహంసలును గలవు. శిరస్సు గంఠము నల్లగాను కొదవభాగములు తెల్లగాను నుండు హంసలుకూడఁ గలవు.

హంస లన్నిటికిని సన్ననిపొడుగైన మెడయుండును. దాని నవి యెట్లు వంచవలె నన్న నట్లు వంపఁగలవు.

హంసయు హంసియు దాదా పొక్కరీతిగానే యుండును.

ఇవి బాగుగా నెగురఁగలవు.

బాతుకలకంటె నెక్కువ తఱచుఁగాఁ బూర్ణజలాశయము లందు మసలుచుండును. సాధారణముగా బాతులుతిను ఆహార పదార్థములే యివియుఁ దినును.

వానివలెనే తెల్లహంసలు శీతకాలములో గుంపులుం గుంపులుగా నుండును. వలస పోవునప్పుడు పగలు రాత్రియుం గూడ ప్రయాణముచేయును.

అవి గ్రుడ్లను పొదుగుటకు రెండునెలలు పట్టును. పెద్దబాతులు నూఱేండ్లును హంసలు మూఁడువందలయేండ్లవఱకును బ్రతుకు నని చెప్పుదురు.

హంస తనస్వాభావికవాసస్థానమగు నీటిని వదలి భూమిమీఁద నడచునప్పు డెంతవికృతాకారముగా నుండునో, నీటిలో మెడ కులుకుతోఁ, బలువిధములైన గతులతో, ఒయ్యారముగా, అశ్రమముగాఁ, బోవునప్పుడు చూచుటకంత మనోహరముగా నుండును. ఆ శృంగారయాన మెంత చూచినను ద్రష్టలకుఁ దనివితీరదు. అందుచేతనే యొయ్యారముగా నడచు సుందరాంగిని హంసగమన యనియు అంచయాన యనియు వర్ణింతురు.

నీటిపక్షులలో హంసయంత యందమైనపక్షి మఱియొకటి లేదు. కనుకనే గొప్పవారు విలాసార్థ ముద్యానవనములలోఁ గొలఁకులు త్రవ్వించి యందులో హంసలను బెట్టి పెంతురు.

---

28. లూయీకార్నేరో.

వెనిసు పట్టనములో లూయీకార్నేరో యను నొక గొప్ప కుటుంబములోనివాఁ డుండెను. తోడిగొప్పవారివలె నతఁడును నలువదియేండ్లవయస్సు వచ్చునవఱకు నమితముగా భుజించి యెక్కువగఁ ద్రాగుచుండెను. అందువలన కాసరోగముతోనో

కాళ్లవాఁపుతోనో, జ్వరముతోనో, యేదోయొక జబ్బుతో నతఁడెప్పుడును బాధపడుచుండెను. జబ్బుచేయాలుగని రోజొక్కటియైన నుండెనో లేదో సందేహము.

ఇట్లుండి చివరకు వైద్యుల సలహాప్రకారము తనప్రవర్తన మంతయు మార్చుకొని మితభోజనమితపానములలో నింతటి వాఁడు లేఁడను ఖ్యాతిఁ గాంచెను. ఒక్కసంవత్సరములో నన్ని రోగములు నెగిరిపోయెను.

అంతటఁ బ్రతిదినము పండ్రెండౌన్సుల గట్టియాహారమును బదునాలు గౌన్సుల లఘుద్రాక్షారసమును మాత్రమే పుచ్చుకొందు నని యొక నియమము చేసికొనెను. ఈస్వల్పాహారము వెక్కుజనుల జీవనాధారమునకై చాలక పోవచ్చును; కాని కార్నెరో పూర్ణారోగ్యముతో దీర్ఘకాలము జీవించుటకు సరి కాయెను.

డెబ్బదవయేఁట నతఁడు పడుటవలన నొకబుజమును నొక కాలును విఱిగిపోయెను; అనేకు లావయస్సులో నట్టిదెబ్బతిని దేవేంద్రలోకము చూడవలసినవారే; కాని యారోగ్యవంతుఁడును దృఢగాత్రుఁడు నైన కార్నెరో కట్లు జెరుగలేదు. అతి స్వల్పకాలములోఁ గాలును జేయియు నతుకుకొనెను. బాధ నిమ్మళించెను.

ఎనుబదిమూఁడవయేఁట నతడు ధారాళముగఁ గొండ లెక్కెడువాఁడు. భూమిమీఁదినుండి యసహాయుఁడై గుఱ్ఱము మీఁది కెగిరెడివాఁడు. మనోదార్ఢ్యమును దేహదార్ఢ్యము నకుఁ దీసిపోలేదు. అంత వయస్సులోఁ గూడఁ బ్రహసనగ్రంథములు వ్రాయఁగలిగెను. యావజ్జీవము నవ్వుచుఁ బ్రేలుచు

నిత్యసంతోషముతో నుండి బాలక్రీడలలోఁ దాను నొక బాలునివలెఁ జొరఁబడుచుండెను.

మితభోజియు, మితపాయియు నైన కార్నేరో వృద్ధుఁడయి తొంబదియెనిమిది సంవత్సరములు జీవించి ప్రశాంతమైనట్టియు అనాయాసకరమైనట్టియు మరణమును బొందెను.

---

29. మిణుఁగుఱుఁబురుగులు.

ఆ. చేదలు గప్పనుండి । జెలజెల నేలను
రాల మఱలఁ బైకిఁ । దూలునట్టి
చుక్కలా యివన్ని ? । చుక్కలుగావవే !
యన్ని చుక్కలున్న । వాకసమున. 1

ఆ. కాక, భూమిదేవి । కప్పఁజీఁకటికొప్పు
రకపునగలతళుకు । రవలో యేమొ ?
కావు కావు రవలు । గా! ఎవ్వి రవలైన
నట్లు కదలఁగలవె । యిటకు నటకు? 2

ఆ. చూడఁజోడ నివ్వి । సుందరమైనట్టి
సృష్టిలోన మిగులఁ । జిత్రమైన
పురువులట్లు తోఁచు । బుద్ధికి; నీపుర్వు
లట్టి వెన్నఁ డేచేట । నరయ లేదు. 3

ఆ. మినుకుమనుకు మనుచు । మింటిపై కెగురును
దళుకుమనుచుఁ దిరుగ । ధరకువచ్చుఁ,
బట్టఁబోవఁ బట్టు । వడ; వింతపుర్వుగా !
యంతకాంతి యెట్టు । లందఁగలిగె ? 4

ఆ. చిత్రమైనపూల ƒ చెట్లను, మగువల
సుందరాకృతులను ƒ జూపి పగలు
సృష్టిలోన నింత ƒ చిత్రమాదాని, నో
తరుణి ! చెప్పు మేల ƒ దాఁచె దీవు ? 5

గీ. పుంతలను బోవువారి కే ƒ ముండ్లు గ్రుచ్చు
కొనునొ; యేబాధవచ్చునో ƒ యనుచు ముందు
వేయుదువు చిఱుదివ్వటి ƒ ల్వింతపురుగ !
యిలను నీవంటి యుపకారి ƒ యెవఁడు గలఁడు ? 6

గీ. వింతపురుగ నిన్నంట ƒ వింతగాదు
చేమురు వత్తియు నిప్పు నెƒచ్చుటను లేని
వింతదీపాలు దాల్చి కా ƒ వింతు కాదె
యెచేటఁ గనరాని యుపకార ƒ కృత్యములను ! 7

ఆ. ఎవనిదీపమైన ƒ నెగఁద్రోయ దిగఁదీయఁ
గరముఁ బుడుక రెండు ƒ గావలెఁగద !
యింకనీదుకాంతి ƒ హెచ్చింపఁ దగ్గింప
నీదు మనసు దక్క ƒ లేదొకండు. 8

గీ. సులభముగఁ బట్టువడ; వైనఁ ƒ జూచి నిన్ను
బాలకులు వెంటఁబడి చేతఁ ƒ బట్టుకొనఁగఁ
బఱ్వు లిడియిడి యెట్టులో ƒ పట్టి నలిపి
త్రొక్కి చంపుదు రెంతటి ƒ క్రూరులయ్యొ 9

గీ. నలిపినకొలందిఁ దేజంబు ƒ లొలుకుచుందు,
వంతయేకాని యిసుమంత ƒ హాని చేయ;
విట్టిశాంతోపకారిని ƒ గిట్టఁజేయు
టెంతపాపమొ బాలకు ƒ లెఱుగఁ రకట ! 10

గీ. ఆకుపచ్చగ నుంటచే నాకుమీఁది
పురుగు, హాంతెలు సుళువుగా నరయలేదు
కటికిచీఁకటిలో నిట్టి కాంతి యేల
పుట్టె నయ్యయ్యొ మిణుఁగుఱుఁబురుగ నీకు ! 11

గీ. కారుమెకమును రాకుండఁ గాచుకొనుట
కడవులనెగళ్లు వేయు బోయలటు లీవు
తెలియకుండఁ బైఁ బడి మ్రింగు చిలిపిజంతు
రాజి బెదరింపఁ జిచ్చులు గ్రక్కెదేమొ ! 12

గీ. పుట్టిన సమస్తజంతువుల్ గిట్టు నెపుడొ
జన్మ మన్నను నీది యేజన్మ మిలను,
బ్రతుకునది మూఁడునాళ్లైనఁ బరుల కెపుడు
మేలుచేయుచు బ్రతికెదు మెఱుఁగుఁబురుగ ! 13

గీ. ఉసురు లున్నంతవఱకె యే యోగ్యుఁడైనఁ
బరులయుపకృతికై పాటుపడును గాని
చెలువు దుపకారమును నీవు చచ్చికూడఁ
బత్తిపురుటాలిగూఁటిదీపంబ వగుచు !

---

30. భాగవతములోని పద్యములు.

స్యమంతకమణి—సత్యభామ.

వ. శుకుం డిట్లనియె. 1

క. సత్రాజిత్తు నిశాచర
శత్రునకుం గీడు సేసి సద్వినయముతోఁ
బుత్రి స్యమంతకమణియును
మైత్రిం గొని తెచ్చి యిచ్చె మనుజాధీశా ! 2

వ. అనిన విని రాజి ట్లనియె. 3

ఆ. శౌరి కేమి తప్పు సత్రాజితుఁడు సేసె
గాఁతు మణిని నేల కోరియిచ్చె
నతని కెటులు గలిగె నాస్యమంతకమణి
విప్రముఖ్య ! నాకు విస్తరింపు. 4

వ. అనిన విని శుకయోగివర్యుం డి ట్లనియె, సత్రాజిత్తనువాఁడు
సూర్యునకు భక్తుండై చెలిమిసేయ నతనివలన సంతసించి,
సూర్యుండు స్యమంతకమణి నిచ్చె, నామణి కంఠంబున
ధరియించి, సత్రాజిత్తు భాస్కరునిభంగి [1]భాసమానుండై
ద్వారకానగరంబునకు వచ్చిన, దూరంబున నతనిం జూచి
జనులు[2]మణిప్రభాపటల తేజోహృతదృష్టులయి, సూర్యుం
డని శంకించివచ్చి హరి కి ట్లనిరి. 5

క. నారాయణ ! దామోదర !
నీరజదళనేత్ర ! చక్రి ! నిఖిలేశ ! గదా
ధారణ ! గోవింద ! నమ
స్కారము యదుపుత్ర ! నిత్య కల్యాణనిధీ. 6

మ. దివిజాధీశ్వరులిచ్చగింతురు గదా దేవేశ ! నిన్ జూడ యా
దవవంశంబున గూఢమూర్తి విజగత్త్రాణుండ వై యుండఁగా

---

1. భాసమానుఁడు=ప్రకాశించుచున్నవాఁడు. 2. మణిప్రభాపట
ల తేజోహృతదృష్టులు=మణియొక్క కాంతిపుంజపు, తీక్ష్ణతచేత హరింప
బడినచూపులు గలవారు (స్యమంతకమణిదీప్తిచే) కన్నులు మిఱుమిట్లు
గొన్నవారు-కన్ను చెదరినవారు 3. గదాధారణ = గదనుధరించువాఁడా
హరీ !

భవదీయాకృతిఁ జూడనేఁడిదె! [4]రుచిప్రచ్ఛన్నదిగ్భాగుఁడై
రవియో నీరజగర్భుఁడో యొకఁడు సేరం జొచ్చె మార్గంబునన్.

వ. అని యిట్లు బలికిన మూఢజనులం జూచి, గోవిందుండు నగి మణిసమేతుండైన సత్రాజితుండుగాని సూర్యుండుగాఁడని పలికె, నంత సత్రాజితుండు శ్రీయుతంబయి మంగళాచారసంచారంబైన తనగృహంబునకుం జని, మహీసురులచేత, నిజదేవతామందిరంబున, నమ్మణిశ్రేష్ఠంబు ప్రవేశంబు సేయించె, నదియును ప్రతిదినంబు నెనిమిది బారువల సువర్ణంబు గలిగించుచుండు. 8

క. ఏరాజేలెడు వసుమతి
నారత్నము [5]పూజ్యమాన మగు నక్కడ రో
గారిష్టసర్వమాయిక
మారీదుర్భిక్షభయము మాను నరేంద్రా! 9

క. అమ్మణి యాదవవిభునకు
నిమ్మని హరి యడుగ నాతఁ [7]డీక ధనేచ్ఛం
బొమ్మని పలికెను; జక్రికి
నిమ్మణి యీకున్న మీఁద నే మానుచున్. 10

వ. అంత. 11

---

4. రుచిప్రచ్ఛన్నదిగ్భాగుఁడు = కాంతిచేఁ గప్పబడిన దిక్ప్రదేశములుగలవాఁడు (కాంతి నాలుగువైపులను వ్యాపించినవాఁడు) 5. పూజ్యమానము=పూజింపఁబడుచున్నది. 6. రోగారిష్ట సర్వమాయికమారీ దుర్భిక్ష భయము=రోగము, కీడు, ఎల్లమోసగాండ్రు, (స్ఫోటకము మున్నగు) అమ్మవారి జబ్బులు, కఱవు—వీనివలనఁ గలిగిన భయము; 7. ఈక = ఈయక.

చ. అడరెదు వేడ్కఁ గంఠమున
 నమ్మణిఁ దాల్చి ప్రసేనుఁ డొక్కనాఁ
డడవికి ఘోరవన్య [8]మృగ
 యారతి నేగిన వానిఁ జంపి పైఁ
బడి మణిఁ గొంచు నొక్క [9]హరి
 పాఱఁగ దాని వధించి డాసి యే
ర్పడిఁ గని జాంబవంతుడు
 [10]ప్రభాత్తదిగంతము నాస్యమంతమున్. 12

క. కని జాంబవంతుఁ డా మణిఁ
గొనిపోయి సమీపశైలగుహఁ జొచ్చి ముదం
బునఁ దనకూరిమి సుతకును
ఘనకేళీకందుంబుగాఁ జేసె నృపా! 13

వ. అంత సత్రాజితుండు తనసహోదరుండైన ప్రసేనునిం గానక దుఃఖించుచు. 14

మ. మణి కంఠంబునఁ దాల్చి నేఁ డడవిలో
 మా వాఁడు వర్తింపఁగా
మణికై పట్టి వధించినాఁడు హరికిన్
 మర్యాద లే దంచు దూ
షణముం జేయఁగ వానిదూషణముఁ గం
 సధ్వంసి యాలించి యే

8. మృగయారతి=వేఁటయందాసక్తి. 9. హరి=సింహము, 10, ప్రభాత్తదిగంతము=కాంతిచే పొందఁబడిన (కాంతి వ్యాపించిన) దిగంతములు గలది — దిక్కుల చివరవఱకు వ్యాపించినకాంతి గలది.

[11]వ్రణము౯ నాయెడ లేదు నింద గలిగె౯
వారించు టేరీతియో? 15

వ. అని వితర్కించి. 16

మ. తనవా రెల్లఁ బ్రసేనుజాడఁ దెలుపం,
దర్శించుచు౯ వచ్చి త
ద్వనవీథిం గనె నేలఁ గూలినమహా
శ్వంబుం, బ్రసేనుం, బ్రసే
నుని హింసించినసింహము౯, మృగపతి౯
నొప్పించి ఖండించి యే
గినభల్లూకము సొచ్చియున్న గుహయుం,
గృష్ణుండు [12]రోచిష్ణుఁడై. 17

వ. కని తన వెంట వచ్చిన ప్రజలనెల్ల గుహాముఖంబున విడిచి సాహసంబున మహానుభావుండైన హరి, నిరంతరనిబిడాంధకారబంధురంబయి, భయంకరంబై, విశాలంబయినగుహాంతరాళంబు సొచ్చి చేని, యక్కడ నొకబాలిక కెదుర [13]దర్శనీయకేళికందుకంబుగా, వ్రేలం గట్టఁబడిన యమ్మణిశ్రేష్ఠంబుఁ గనిహరింప నిశ్చయించి. 18

క. మెల్లనె పదము లిడుచు యదు
వల్లభుఁ డాశిశువుకడకు వచ్చిన గుండెల్
జెల్లనఁగఁ జూచి కంపము
[14]మొల్లంబుగ దానిదాది మొఱవెట్టె నృపా! 19

---

11. వ్రణము=పుండు(దోషము) 12. రోచిష్ణుఁడు=ప్రకాశించువాఁడు. 13. దర్శనీయకేళికందుకంబు=చూడఁ దగినఆటబంతి (శిశువులుచూచి ఆడుకొనుటకై పైని వ్రేలాడఁగట్టిన బంతి) 14. మొల్లంబుగ౯ = అధికముగాఁ

వ. అంత నాధ్వని విని బలవంతుం డైన జాంబవంతుండు వచ్చి తనస్వామి యని కృష్ణు నెఱుంగక ప్రాకృతపురుషుం డని తలంచి కృష్ణునితో రణంబు చేసెనందు. 20

క. [15]పలలమునకుఁ బోరెడు డే
గల క్రియ శస్త్రములఁ దరులఁ గరముల విజయే
చ్ఛల నిరువదియెనిమిదిదిన
ములు పోరిరి నగచరేంద్ర ముఖ్యుఁడు హరియున్. 21

క. అడిదములుఁ దరులు విఱిగిన
బెడిదములగు మగతనములఁ [16]బిఱుతివక వడిం
బిడుగులవడువునఁ బడియెడి
పిడికిటిపోటులను గలన [17]బెరసి రిరువురున్. 22

శా. స్పష్టాహంకృతు లుల్లసిల్ల హరియున్
భల్లూకలోకేశుఁడున్
ముష్టీముష్టి నహర్నిశంబు జయస
మ్మోహంబునం బోరుచోఁ
బుష్టిం బాసి ముకుందముష్టిహతులం
బూర్ణశ్రమోపేతుఁడై
పిష్టాంగోరుశరీరుఁడై యతఁడు తా
భీతాత్ముఁడై యిట్లనెన్. 23

---

15. పలలము=మాంసము. 16. పిఱుతివక = వెనుదీయక, వెనుకకుఁబోక 17. బెరసిరి=వ్యాపించిరి. (వర్తించిరి తిరిగిరి.) 18. ముష్టీ ముష్టిన్ = ఒకరి నొకరు పిడికిటిగ్రుద్దులు గ్రుద్దుకొనుచు. 19. పిష్టాంగోరు శరీరుఁడు = నలఁగ గొట్టఁబడిన అవయవములు గల పెద్ద దేహము గలవాఁడు (యుద్ధములో శరీరమంతయు పిండిపిండి యైనవాఁడు.)

వ. దేవా! నిన్నుఁ బురాణపురుషు, నధీశ్వరు,విష్ణుం, [20] ప్రభ
విష్ణు, నెఱుంగుదు. సర్వభూతంబులకుం బ్రాణప్రతాపధై
ర్యబలంబులు నీవ, విశ్వంబునకు [21] సర్గస్థితిలయంబు లెవ్వ
రాచరింతురు వారికి సర్గస్థితిలయంబులఁ జేయు నీశ్వరుండవు
నీవ, యాత్మకుం బరమాత్మవు నీవ యని నుతియును. 24

సీ. బాణాగ్ని నెవ్వఁడు పఱపి పయోరాశి
నింకించి బంధించి యేపుమాపెఁ
బరఁగ నెవ్వఁడు ప్రతాపప్రభారాశిచే
దానవగర్వాంధ తమస మడఁచెఁ
గంజాతములు ద్రెచ్చె కరిభంగి నెవ్వఁడు
దశకంఠుకంఠబృందములు ద్రుంచె
నాచంద్రసూర్యమై యమరులంకారాజ్య
మునకు నెవ్వఁడు విభీషణుని నిలిపె
తే. నన్ను నేలినలోకాధినాథుఁ డెవ్వఁ
డంచితోదారకరుణార సాబ్ధి యెవ్వఁ
డాతఁడవు నీవ కావె మహాత్మ నేఁడు
[22] మాఱుపడి యెగ్గుజేసితి మఱవ వలయు. 25

వ. అని యిట్లు పరమభక్తుండైన జాంబవంతుండు వినుతించిన
నతనిశరీర [23] నిగ్రహనివారణంబుగా భక్తవత్సలుండైన
హరి దనకరంబున నతనిమేను నిమిరి మేఘగంభీర భాష
ణంబుల నిట్లనియె. 26

---

20. ప్రభవిష్ణువు=సమర్థుఁడు, బలశాలి, 21. సర్గస్థితిలయంబులు=పుట్టించుట, పోషించుట. నాశముచేయుట. 22. మాఱుపడి=భేదపడి, విరోధపడి. 23 శరీర నిగ్రహ నివారణంబుగాన్=ఒడలిబాధ పోవునట్లుగా.

క. ఈమణి మాచేఁ బడె నని
తామసు లొనరించునింద దప్పెదురో ఱక్కై
నీమందిర మగుబిలమున
కే మరుదెంచితిమి భల్లుకేశ్వర ! వింటే. 27

వ. అనిన విని సంతసించి జాంబవంతుఁడు మణియునుం దన కూఁతు జాంబవతి యను కన్యకామణియునుం దెచ్చి హరికిఁ గానికఁగా సమర్పించె. నటమున్న హరివెంటవచ్చినవారలు బిలంబువాకిటం బండ్రెండు దినంబులు హరిరాక కెదురు చూచి వేసరి వగచి పురంబునకుం జేని రంత దేవకీ వసుదేవులును రుక్మిణియును మిత్రబంధు జ్ఞాతి జనులును గుహ సొచ్చి కృష్ణుఁడు రాక చిక్కె నని శోకించి. 28

క. దుర్గమ మగు బిలమున హరి
నిర్గతుఁడై చేరవలయు నేఁ డని పౌరుల్
వర్గములై సేవించిరి
దుర్గం, గృతకుశలమార్గఁ దోషితభర్గన్. 29

క. డోలాయితమానసులై
జాలిం బడి జనులు గొలువఁ [24] జండిక పలికెన్
బాలామణితో మణితో
[25] హేలాగతి వచ్చు నంబుజేక్షణుఁ డనుచున్.

క. యత్నము సఫలంబయిన [26] స
పత్నసమూహములు బెగడఁ బద్మాక్షుండా
రత్నముతోఁ గన్యాజన
రత్నముతోఁ బురికి వచ్చె రయమున నంతన్. 31

24. చండిక=పార్వతి, 25. హేలాగతిన్=విలాసముతో, 26. సపత్న సమూహములు=శత్రుబృందములు.

క. మృతుఁడై నవాఁడు పునరా
గతుడై సత్రాజితుం దలంచి కన్యామణిసం
యుతుఁడై వచ్చిన హరిఁ గని
వితతోత్సవకౌతుకముల వెలసిరి పౌరుల్. 32

వ. ఇట్లు హరి దనపరాక్రమంబున జాంబవతీదేవిం బరిగ్ర
హించి రాజసభకు సత్రాజిత్తుం బిలిపించి తద్వృత్తాంతం
బంతయు నెఱింగించి సత్రాజిత్తునకు మణి నిచ్చె. అతండును
సిగ్గుపడి మణిం బుచ్చుకొని పశ్చాత్తాపంబునొందుచు బల
వద్విరోధంబునకు వెఱచుచు నింటికిం జని. 33

క. పాపాత్ముల పాపములం
బాపంగా నోపునట్టి-పద్మాక్షునిపైఁ
బాపము గల దని నుడివిన
పాపాత్మునిపాపమునకుఁ బారము గలదే. 34

మ. మితభాషిత్వము మాని యేల హరిపై
మిథ్యాభియోగంబు సే
సితిఁ? బాపాత్ముఁడ, నర్థలోభుఁ డను, దు
శ్చిత్తుండ, మత్తుండ, దు
ర్మతి, నీదేహముఁ గాల్పనే దురిత మే
మార్గంబునం బాయు? నే
గతి గంసారి ప్రసన్నుఁడై మనుచు నేఁ
గారుణ్య భావంబునన్? 35

ఆ. మణిని గూఁతు నిచ్చి మాధవుపదములు
పట్టుకొంటినేని బ్రదుకు గలదు

---

27. మిథ్యాభియోగంబు=అపనింద, లేని తప్పుమోపుట.

సంతసించు నతఁడు, సదుపాయమగు నిది
సత్య మితరవృత్తిఁ జేకఁబడదు. 36

మ. అని యిబ్భంగి బహుప్రకారముల నే
కాంతస్థుఁడై యింటిలోఁ,
దనబుద్ధిం బరికించి, నీఁతి గని, స
త్రాజిత్తు సంప్రాప్తశో
భనుఁడై యిచ్చె [28] విపత్పయోధితరికిన్
భామామనోహారికిన్
దనుజాధీశవిదారికిన్, హరికిఁ, గాం
తారత్నమున్ రత్నమున్. 37

ఉ. తామరసాక్షుఁ డచ్యుతుఁ డు
దారయశోనిధి పెండ్లియాడె నా
నామనుజేంద్రవందితగు
ణస్థితిలక్షణ [29] సత్యభామ, ను
ద్దామపతివ్రతాత్వనయ
ధర్మవిచక్షణతాదయాయశ
స్కామను, సత్యభామను, ము
ఖద్యుతినిర్జితసోమ, నయ్యెడన్. 38

క. మణి యిచ్చినాఁడు [30] వాసర
మణి, నీకును మాకుఁ గలవు మణులు, కుమారీ
మణిచాలు నంచుఁ గృష్ణుఁడు
మణి సత్రాజిత్తునకును మరలఁగ నిచ్చెన్. 39

---

28. విపత్పయోధితరి = ఆపత్సముద్రమును దాఁటించే నావ. 29. సత్యభామ=సత్యముచేఁ బ్రకాశించునది. 30. వాసరమణి=దినమణి, సూర్యుఁడు.

రెండవ భాగము.

వ్యాకరణ విషయములు.

I. పూర్వవాచక పుస్తకములలోని వ్యాకరణాంశములను గూర్చి బాలురతో విపులముగాఁ జర్చింపవలెను.

II. (a) కొన్ని నామవాచకములు, చేత, కొఱకు మొదలగు సామాన్య విభక్తిప్రత్యయములు గాక ద్వితీయాది విభక్తులలోను, నొకప్పుడు సమాసములలోను, మఱి కొన్ని ప్రత్యయములను దీసికొను.

ఇ, టి, ంటి, తి ప మొదలగునవి యట్టియుపవిభక్తి ప్రత్యయములు. ఇవి గలపదము లౌపవిభక్తికములు, ఉ. క్రిందికి ఏటియందు, వింటికై, నేతిలోపల, కూటికుండ, కంటిసొంపు, వేఁపచెట్టు, అంబటినీళ్లు,

(b) ఉపవిభక్తి ప్రత్యయములు ప్రథమైక వచనమందును. దఱచుగా బహువచనములందును గాన్పింపవు. ద్వితీయాద్యేకవచనములందునఁ జొప్పట్టును ; ఉ. నీరు, నీళ్లు, నీటిని, నీళ్ళను, నీటియందు, నీళ్లయందు.

(c) ఔపవిభక్తికములయొక్క ద్వితీయాసప్తముల యేక వచనరూపములు దెలిసిన, సాధారణముగాఁ గడమరూపములు స్పష్టమగును. ద్వితీయ, కాయా ప్రత్యయములు చేర్చినఁ, దక్కినవేర్పడును. ఉ. త్రాటిన్, త్రాటన్ - త్రాటియందు; (త్రాటికొఱకు; త్రాటికి, త్రాటికంటె మొదలగునవి.)

(d) ఈక్రింది జాబితాలో ముఖ్యమైన యాపవిభక్తికము లున్నవి. అందులోఁ బెక్కులు వాచకపుస్తకములో వచ్చి యుండవచ్చును. వాని వివిధవిభక్తివచనరూపములకుఁ బిల్లల నలవాటుపఱుపవలెను. అనేక రూపములున్నచోట్ల నీతరగతిలో సామాన్యముగా వాడుకలో నుండునవి తెలిసికొనినఁ జాలును:—ఆలు (చెల్లెలు. కోడలు; మఱఁదలు, కొమారులు, ముద్దరాలు. త్రాడు, కన్ను (మిన్ను) విల్లు (పల్లు, ముల్లు) చేయి (గోయి, నేయి, వాయి), కొడవలి, వేయి (రేయి), తాయి, చేను మేను, కొలను (కలను; కెలను, మ్రాను; అట్టు (కొట్టు మిట్టు) ఏఁడు, ఊరు, నోరు (గోరు), పేరు, ఏఱు, క్రిందు (మీఁదు) చోటు పగలు (మొదలు)

పైవాని ప్రథమాబహువచనములును, ద్వితీయా సప్తమ్యేకవచనములును తెలిసికొనినయెడల, మిగిలినవి సులభములగును.

II. (a) ను(ని)న్;—వీనికి ద్రుతము లని పేరు. ఇవి చివరనున్న మాటలు ద్రుతప్రకృతికములు. ఉ:—చేతన్.కంటెన్. పెక్కువిభక్తిప్రత్యయములు) పోవుదును, పోయితిని. (ఉత్తమపురుషైకవచనములు) పోయెను. పోవును. (కొన్ని ప్రథమపురుషైకవచనములు) వాఁడును, వీఁడును, (సముచ్చయములు) కనుకన్, కావునన్ మొదలగు కొన్ని మాటలు.

(b) మూలపదములయందున్న ని, ను, లు ద్రుతములు గావు:—హాని, మేను.

(c) తాను, నేను, మాత్రము సంధివిషయములలో ద్రుతాంతములుగా నెన్నఁబడుచున్నవి.

(d) ద్రుతాంతపదములు గానివి కళలు:—

1. రాముఁడు, రాముఁడా! బాలకులు, బాలకులారా! (ప్రథమా సంబోధన ప్రథమైకబహువచన రూపములు).

2. కూర్చి, కై, పట్టి, యొక్క, నుండి [ఉండి]:—వీనితోఁ గూడిన పదములు.

3. కొన్ని క్రియారూపములు:—చేసి, చేయక (క్త్వార్థక వ్యతిరేక క్త్వార్థకములు) చేయుచున్న, చేసిన, చేయగల (క్రియావిశేషణములు) చేయుచున్నారు, చేసితిమి, చేసితిరి (అన్ని బహువచనక్రియలు) చేయుచున్నావు, చేసితివి (మధ్యమపురుషక్రియలు) చేయుచున్నాఁడు (కొన్ని ప్రథమపురుషైకవచన రూపములు).

4. ఆశ్చర్యము, దుఃఖము, మొదలగు మనోవికారములను, దెలుపుమాటలు:—కటకటా! ఆహా! ఔరా! కదా!

5. ఇతరములైన కొన్ని మాటలు:—ఊరక, మిన్నక, అప్పుడు, ఇప్పుడు, ఏమి, మఱి, సదా, కొంచెము, ఇంచుక, అ, ఎ, ఏ (చూడకయ, చూడకయె, చూడకే, ఒక్కఁడే) మొదలగునవి.

(e) కళలసంఖ్యకంటె ద్రుతప్రకృతికములసంఖ్య యెక్కువగానఁ గళాపదముల జ్ఞప్తినుంచుకొని తక్కినవన్నియు ద్రుతప్రకృతికము లనుకొనవచ్చును.

III.(a) క, చ, ౘ, ట, త, ప:—ఈ హల్లు లుచ్చరించుటకుఁ గష్టము, వినుటకును గష్టము. కనుక,వానికిఁ బరుషము లని పేరుపెట్టినారు. ఇంగ్లీషులో వానిని (Hard consonants) అందురు. రెండింటికి నొకటే యర్థము. ఆయక్షరములలోని హల్భాగములు మాత్ర ముచ్చరింప ప్రయత్నించినయెడల నోరు తలుపువేసినట్లయి శబ్దమేమియుఁ బైకిరాదు. కనుక నింగ్లీషులో వానికి (Voiceless consonants) నిర్ణాదములైన హల్లులు) అని కూడఁ బేరు. నోటిపట్టు సడలించిన, బిరడ యూడఁదీసిన సీసాచప్పుడువంటిచప్పు డగును.

(b) గ, జ, డ, ద, బ:—ఇవి యుచ్చరించుటసులభము. చెవికి మృదువుగానుండును. కనుక వానిని సరళము లందురు. ఇంగ్లీషులో వానికి (Soft consonants) అని పేరు. 'Soft' అనినను 'సరళ' మనినను దదిదాపుగా, నొకటే యర్థము.

హల్భాగము లుచ్చరించునపు డొకతరహా యంతశ్శబ్దము వినఁబడును. కనుక వానికి (Voiced consonants) సనాదము లైన హల్లులు) అని పేరు.

IV. (a) ద్రుతముమీఁది పరుషముల కాయాజాతి సరళములు వచ్చును:—అన్నిటిని గనెను. శత్రువులను జెంపెను. మొదలగునవి.

(b) అట్టిచోట్లద్రుతమునకుమాఱు, ఁ, ం వచ్చును. ద్రుతమైన నిలుచును:—కొడుకుఁ గనెను, కొడుకుంగనెను, కొడుకున్గనెను, కొడుకును గనెను.

16-వ పాఠముయొక్క యనుబంధము.

రాశి పేరు.	ఆకారము.	అందలి నక్షత్రము.
1. మేషము.	పొట్టేలు.	అశ్విని, భరణి, కృత్తికలో మొదటిపాదము.
2. వృషభము.	ఎద్దు.	కృత్తికలో మిగిలిన మూఁడు పాదములు, రోహిణి, మృగశిరలో రెండుపాదములు.
3 మిథునము.	దంపతులు	మృగశిరలో మిగిలిన రెండు పాదములు, ఆర్ద్ర, పునర్వసులో మూఁడు పాదములు.
4. కర్కాటకము.	ఎండ్రఁడి.	పునర్వసులో మిగిలిన పాదము, పుష్యమి; ఆశ్లేష.
5. సింహము.	సింహము.	మఖ, పుబ్బ, ఉత్తరలో మొదటిపాదము.
6. కన్య.	కన్య.	ఉత్తరలో మిగిలిన మూఁడు పాదములు, హస్త, చిత్తలో రెండు పాదములు.
7 తుల.	త్రాసు.	చిత్తలో మిగిలిన రెండు పాదములు, స్వాతి, విశాఖలో మూఁడు పాదములు.
8. వృశ్చికము.	తేలు.	విశాఖలో మిగిలిన పాదము, అనూరాధ, జ్యేష్ఠ.
9. ధనుస్సు.	విల్లు.	మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢలో నొక పాదము.
10. మకరము.	మొసలి.	ఉత్తరాషాఢలో మిగిలిన మూఁడు పాదములు, శ్రవణము, ధనిష్ఠలో రెండు పాదములు.
11. కుంభము.	కడవ.	ధనిష్ఠలో మిగిలిన రెండుపాదములు, శతభిషము, పూర్వాభాద్రపదలో మూఁడు పాదములు.
12. మీనము.	చేఁప.	పూర్వాభాద్రపదలో మిగిలిన పాదము, ఉత్తరభాద్రపద, రేవతి.